www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 38 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు ఆషాఢ బహుళ చవితి

వెల : ₹20/-

14-20 జులై 2025

దేవభూమిలో దేశమాత

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

ఘనా స్వాగతం

ఐదు దేశాల పర్యటనలో భాగంగా జులై 2న ఘనా దేశానికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. అక్కడి కళాకారుల సంప్రదాయ నృత్యం, బాలబాలికల 'హరేరామ హరేకృష్ణ' సంకీర్తన మోదీని మైమరపించింది.

మానవసేవయే మాధవసేవ

పరమ పవిత్రమైన పూరీ జగన్నాథ యాత్రకు విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు 15 వందల మందికి పైగా స్వయంసేవకులు వివిధ రూపాలలో సేవలందించారు.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

మతానికి, ఆధ్యాత్మికతకు, యోగ సాధనకు ఆమడదూరంలో ఉండే చైనా సర్కారు టిబెటన్ల ఆధ్యాత్మిక నేత, బౌద్ధమత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో మాత్రం ఎక్కడలేని ఉత్సాహాన్ని చూపిస్తున్నది. తగుదునమ్మా అంటూ సున్నితమైన విషయాన్ని వివాదంగా మార్చి, మరేంపనిలేనట్టుగా మనదేశాన్ని కూడా ఇందులోకి లాగుతోంది. మతం మత్తు మందు అని సూత్రీకరించే కమ్యూనిస్టు పార్టీ, చైనా సర్కారులు అసలు ఏ ముఖం పెట్టుకొని వారసుడిని ఎంపిక చేస్తామంటున్నాయి? పైగా దలైలామాకు ఆయన వారసుడిని ఎంపిక చేసుకునే అధికారం లేదు గాక లేదు అని పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాయి.

శాంతిదూతగా, ఆధ్యాత్మికవేత్తగా యావత్ ప్రపంచం కొనియాడే ఆ మహనీయుడు కొద్దిరోజుల క్రితమే 90వ ఏట అడుగుపెట్టారు. ఈ జులై 6వ తేదీన వారు కొలువైన ధర్మశాలలో పండుగ వాతావరణం నెలకొంది. దైవం మానుష రూపేణా అన్నట్టు కంటి ముందు కనిపిస్తున్న దలైలామా జన్మదిన వేడుకల్లో పాల్గొనడానికి ప్రపంచం నలుమూలల నుంచి వేలాదిగా బౌద్ధులు, మతాలకు అతీతంగా వారి భక్తులు, అనుయాయులు ధర్మశాలకు వచ్చారు. వారి ఆయుష్షు కోసమని ప్రార్థనలు చేశారు. భజనలు చేశారు. ఇదే సమయంలో యావత్ ప్రపంచం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఒక కీలకమైన ప్రకటనను వారు ఇచ్చారు. ముందునుంచీ చెబుతున్నట్టే తన వారసుడి ఎంపిక ప్రణాళిక గురించి మాట్లాడారు. దలైలామాకు చెందిన వ్యవస్థ కొనసాగుతుందని స్పష్టం చేశారు. దలైలామా కార్యాలయం 2015లో ఏర్పాటు చేసిన గాదెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ అనే లాభాపేక్ష లేని సంస్థ వారసుడి ఎంపిక ప్రక్రియను చేపడుతుందని వెల్లడించారు. ఏ ఒక్కరికీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునే అధికారం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడం కోసమని మరో 40 ఏళ్లు జీవించాలని ఉందని అన్నారు. కాలం చేసిన తర్వాత మళ్లీ జన్మిస్తాననీ భక్తజనానికి ఊరట కలిగించారు. వారి మాటలకు వేడుకల్లో పాల్గొన్నవారందరూ హర్షధ్వానాలు చేశారు. అక్కడే ఉన్న మన కేంద్ర మంత్రులు కిరెన్ రిజిజు, రాజీవ్‌రంజన్ సింగ్ దలైలామాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు ఆషాఢ బహళ చవితి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

దేవభూమిలో దేశమాత

ఆధ్యాత్మికం

మానస యాత్ర - మనోల్లాసం

18లో

ప్రత్యేక వ్యాసం

నిన్నటి వైద్యుడు నేటి ఉత్తరాధికారి

26లో

జాగృతి

సంపాదకీయం

తెలిపారు. వారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా దలైలామా సంపూర్ణమైన ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు.

ఇదంతా చైనాకు కన్నెర్ర అయింది. దలైలామా చేసిన ప్రకటనను తప్పుపట్టింది. ఈ సందర్భంగా ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావోనింగ్ మాట్లాడిన మాటలు మరీ విచిత్రంగా ఉన్నాయి. దలైలామా వారసుడిని లాటరీ ద్వారా ఎంచుకోవాలట. అదెలాగంటే ఒక బంగారు పాత్రలో

చైనాకు ఏం పని?

చీటీలు వేసి వాటిలో ఒక చీటీని తీసి ఎంపిక చేయాలట. అలా చేసిన ఎంపికకు చైనా ప్రభుత్వం ఆమోదముద్ర తప్పనిసరిగా ఉండాలట. టిబెటన్ బుద్ధిజమ్ చైనాలో పుట్టిందట, ఆ మతానికి చైనా స్వాభావిక లక్షణాలు ఉన్నాయిట. ఇలా నోటికి ఏది వస్తే అది అన్నట్టుగా ఆమె మాట్లాడుకుంటూ పోయింది. చివరకు దలైలామాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు చెప్పడాన్ని కూడా తప్పుపట్టింది. ప్రతిసారీ అయినదానికి కానిదానికి అన్నట్టుగానే ఈసారి కూడా ఇది మా అంతర్గత వ్యవహారమని, మీ జోక్యం వద్దంటూ భారత్‌కు సుద్దులు చెప్పే ప్రయత్నం చేసింది. అసలు ఒక మతాధిపతికి వారసుడి కోసం ఈ చీటీల గొడవేమిటి అని చైనా మీద చిరాకుపడినవాళ్లు ప్రపంచంలో చాలా మందే ఉన్నారు. చైనా వాచాలత్వం మీద కిరెన్ రిజిజు వెంటనే స్పందించారు. ప్రస్తుత దలైలామా వారు ఏర్పాటు చేసిన విధివిధానాలకు లోబడి వారికి వారసుడిని నిర్ణయిస్తారని చెబుతూ పరోక్షంగా చైనాకు చురకలు వేశారు. మతపరమైన విషయాల్లో నీ జోక్యం ఏమిటని నిలదీశారు. ఒకప్పుడు చైనాలో కమ్యూనిస్టు నేతలు బుద్ధిజాన్ని తోసిపుచ్చారు. హుషి, చెన్ దుక్సియి లాంటి కొత్త సాంస్కృతిక ఉద్యమానికి చెందిన పలువురు నేతలు బౌద్ధమతాన్ని, ఆ మతం సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించారు. బౌద్ధం మూలాలు భారత్‌లో వేళ్లూనుకొని ఉండటం పట్ల తెగ బాధ పడిపోయారు. ఇలా జరగడం చైనా దురదృష్టమని వాపోయారు. అది చైనా భావజాలం, సమాజం పురోగతికి అతి పెద్ద అడ్డంకి అని శోకించారు. కానీ ఇవాళ అదే కమ్యూనిస్టు పార్టీ టిబెటన్ బుద్ధిజానికి, దలైలామా పరంపరకు స్వయంప్రకటిత ధర్మకర్తగా చెప్పుకుంటోంది.

ఇక టిబెట్ అభివృద్ధికి సంబంధించి చైనా ధోరణి ఇదే రీతిలో ఉంది. టిబెట్ అభివృద్ధి గురించి అనేక దశాబ్దాలుగా తనకు అనుకూలంగా ప్రచారం చేయడంలో తన అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలుగానూ వాడుకుంటోంది. దక్షిణాసియాలో అభివృద్ధికి కేంద్రంగా టిబెట్ ఉందని గొప్పలు చెప్పుకుంటోంది. కానీ వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. టిబెట్ చైనాలో మునిసిపాలిటీలు, తదితర ప్రాంతాలతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ వెనుకపడి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో దలైలామా 90వ జన్మదినోత్సవం చాలాకాలానికి అందివచ్చిన ఒక అవకాశంగా చైనా భావిస్తోంది. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. దలైలామా వారసుడి పాచికను బైటకు తీసింది. కానీ ఆ పాచిక పారేది కాదని చైనా ఎంత త్వరగా తెలుసుకుంటే అంత మంచిది. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు చెప్పినట్టుగా ఆ వ్యవహారం పూర్తిగా దలైలామా చేతుల్లో ఉంది. ఎందుకంటే వారిని దశాబ్దాలుగా అనుసరిస్తున్న ప్రపంచంలోని బౌద్ధ మతస్తులు, అభిమానులు, అనుచరులు, భక్తులు దలైలామా నిర్ణయాధికారమే సరైందని భావిస్తున్నారు కాబట్టి. అసలు బౌద్ధంతో ఏమాత్రం సంబంధం లేని చైనాకు వారసుడి వ్యవహారంతో మాత్రం ఏం పని? ★

40లో

కథ

వసంతం

- బి. నర్సన్



షాడో క్యాబినెట్ లేక రాహుల్ వెలవెల! (చర్చ)	-	12
'దళ'పతి నియామకంలో అధిష్టానం ముద్ర (తెలంగాణ)	-	14
కీలక దశలో నిధులకు ఇక్కట్లు (ఆంధ్రప్రదేశ్)	-	16
శంకర నుంచి శారద వరకు... (పుణ్యభూమి)	-	20
విమాన పోరాట యోధ ఆస్థా (మహిళ)	-	22
బంగారం విషయంలో భారత్... (జాతీయం)	-	24
ఆగ్నేయ ఆసియా దేశాల్లో రామాయణం (గళంవిప్పిన గతం)	-	30
స్వదేశీ అంటే - ఆత్మనిర్భరత.. (అంతరార్థం)	-	32
విశ్వ చదరంగ 'రారాజు' భారత్! (క్రీడ)	-	43
చుక్కలు చూపించే తమ్ముడు (సినిమా)	-	50

దేవభూమిలో

మాతృభూమి భారతదేశాన్ని ద్వేషిస్తున్నామో, రాజకీయ ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీతో విభేదిస్తున్నామో తెలియనంత మౌఢ్యంలో కూరుకుపోయి ఉన్నాయి ప్రతిపక్షాలు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మొదలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జేడీ, డీఎంకే, ఏఐడీఎంకే, బీఆర్ఎస్ ప్రతి రాజకీయ పక్షం ఇదే జాడ్యంతో బాధపడుతున్నాయి. ఈ పార్టీలన్నింటికీ మించినవి కమ్యూనిస్టు పార్టీలు. దేశం, దేశీయమైన చింతన అంటే మొదటి నుంచి వీటికి ద్వేషమే. ప్రపంచ కార్మికుల ఐక్యత పేరుతో ఇవి భారతీయత స్పర్శ ఉన్న ఏ సిద్ధాంతాన్నయినా ఈసడిస్తాయి. ప్రస్తుతం కేరళను కుదుపుతున్న భారతమాత పటం వివాదం కమ్యూనిస్టుల నీచ సంస్కృతికి నిదర్శనం. దేవభూమిని దెయ్యాల భూమిగా మార్చిన సీపీఎం వచ్చే ఎన్నికలలో ఓడిపోవడం ఖాయమని తేలిన తరువాత ముస్లింలను బుజ్జగించడానికి భారతమాత పటం వివాదం రగిలిస్తున్నది. అదే పనిగా భారతమాత పటం మీద దండయాత్ర చేస్తున్నది. ఓడిపోతామని తెలిసిన సీపీఎం (ఎల్‌డీఎఫ్), గెలుపు మీద నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ (యూడీఎఫ్) రెండూ కూడా భారతమాత చిత్రపటాన్ని గవర్నర్ కార్యాలయంలో పెట్టినందుకు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నాయి. సంస్కృతిని కలుషితం చేసే ఈ వికృత రాజకీయ క్రీడను పర్యావరణ దినోత్సవం వేళ కేరళ కమ్యూనిస్టులు ఆరంభించారు.

కేరళ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని తమ దేశ వ్యతిరేకతను ప్రదర్శించడానికి కమ్యూనిస్టులు ఎంచుకున్నారు. భారతమాత పటం ఏర్పాటు చేసినందుకు నిరసనగా వ్యవసాయ శాఖ మంత్రి పి. ప్రసాద్ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఈయన లెఫ్ట్ డెమాక్రటిక్ ఫ్రంట్‌లో సీపీఐ సభ్యుడు. భారతమాత పటం తొలగించమని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తాము కోరామని, అందుకు ఆయన నిరాకరించడం వల్లనే కార్యక్రమాన్ని బహిష్కరించామని ప్రసాద్ తరువాత తన ఘన కార్యం గురించి తెలియచేశారు. ప్రసాద్‌తో పాటు మరొక మంత్రి కూడా తన కమ్యూనిస్టు వ్రతాన్ని చక్కగా ఆచరించి, భరతమాత పటం ఉన్నందుకు గవర్నర్ కార్యక్రమాన్ని బహిష్కరించారు. "భారతాంబ"ను వారిద్దరూ బహిష్కరించడానికి కారణం ఏమిటో తెలిస్తే విస్తుపోవాల్సిందే. రాజ్‌భవన్‌లో పెట్టిన భారతమాత ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలలో మాత్రమే పెడతారట. అందుకే వారు బహిష్కరించారట.

ఆర్ఎస్ఎస్ సృష్టి కాదు

ఇప్పుడు దేశంలో చాలాచోట్ల కనిపించే భారత మాత చిత్రపటాన్ని ఆర్ఎస్ఎస్ రూపొందించిందా? కాదు. భారతీయ, హిందూ వారసత్వాన్ని ఆర్ఎస్ఎస్ తన మనుగడకు పునాదిగా స్వీకరిస్తుంది. అందుకు తగ్గట్టే మౌలిక విలువలకు భంగం రాకుండా ఆధునీకరించుకుంది. భారతమాత చిత్రపటం కూడా అంతే. ఆ చిత్రపటం ఆర్ఎస్ఎస్ సృష్టి కాదు. అనేకమంది కళాకారులు గడచిన 120 ఏళ్లుగా భారతి చిత్రపటాన్ని రచిస్తూనే ఉన్నారు.

రవివర్మ

1895

1935

ఆయా కాలాల జాడ, నీడ ఆ చిత్రపటాలలో కనిపిస్తాయి కూడా. మొదట చిత్రించినట్టు చెప్పే భారతమాత పటం 1905 నాటిది. అందుకు సంబంధించిన భావన శతాబ్దాల నాటిది. ఆ తరువాత రెండు దశాబ్దాలకు ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఇప్పుడు కేరళ కేంద్రంగా సాగుతున్న భారతమాత పటం రగడ కేవలం ముస్లింలను బుజ్జగించేందుకు కమ్యూనిస్టులు చేస్తున్న

నీతిమాలిన యుద్ధం. భారత విచ్ఛిత్తికి కమ్యూనిస్టులు చేస్తున్న, అందుకు వీలు కల్పిస్తున్న ముస్లిం ఉగ్రవాద సంస్థల వికృత క్రీడ మాత్రమే దీని వెనుక ఉన్నాయి. జూన్ 5న మొదలైన ఈ వివాదం ఆ నెల 25కు తారస్థాయికి చేరుకుంది. జూన్ 25న (ఎమర్జెన్సీ 50 ఏళ్ల స్మరణ) కేరళ విశ్వవిద్యాలయంలో జరగవలసిన కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ అర్ధంతరంగా రద్దు చేశారు. ఇది గవర్నర్ పాల్గొనవలసిన కార్యక్రమం. పర్యావరణ దినోత్సవం లోను, ఈ కార్యక్రమంలోను ఈ అల్లరికి కారణం భారతమాత చిత్రపటాన్ని చూపిస్తున్నారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు, మతోన్మాద ఉగ్రవాద ముస్లిం సంస్థల విద్యార్థి సంఘాలు, కాంగ్రెస్ విద్యార్థి సంఘం భారతమాత చిత్రపటం విశ్వవిద్యాల యంలో, రాజ్‌భవన్‌లో పెట్టడం ఘోరమంటూ రోడ్డెక్కాయి. కాబోలునని గవర్నర్ వ్యాఖ్యానించారు.

మే నెలలోనే మరొక సంఘటన కూడా జరిగింది. మే 21వ తేదీన రాజ్‌భవన్‌లో ఆపరేషన్ సిందూర్ పరిణామాల గురించి ప్రసంగించడానికి ప్రముఖ జర్నలిస్ట్, జాతీయవాది ఎన్. గురుమూర్తిని ఆహ్వానించారు. గురుమూర్తిని ఆహ్వానించడం పట్ల కాస్త ఆలస్యంగానే అయినా ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసమ్మతి వ్యక్తం చేశారు. ఏమైందో మరి, గురుమూర్తి ప్రసంగించి వెళ్లిన వారానికి పినరయి నిరసన ప్రకటన చేశారు. భారతమాత పటం గురించి గవర్నర్‌తో సీపీఎం ప్రభుత్వం పెద్ద యుద్ధానికే సిద్ధమైంది. జూన్ 10వ తేదీ గోవా విమోచన దినం సందర్భంగా కూడా ఇదే రకమైన వివాదం చెలరేగింది.

అవనీంద్ర



1905

దేశమాత

కాంగ్రెస్ పక్ష నేత సతీశన్ అయితే రాజ్‌భవన్‌లో అలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, మత చిహ్నాలు ప్రదర్శించరాదని వక్కాణించారు.

విచ్ఛిన్నకరవాదుల వికృత క్రీడ

తాజా వివాదంలో కేరళ మంత్రులు అధికారిక పర్యావరణ దినోత్సవం పేరుతో సచివాలయంలో మరొక ఉత్సవం అదరాబాదరా నిర్వహించారు. వేదిక మీద నుంచి భారతమాత చిత్రపటం తొలగించ వలసిందిగా మంత్రులు తనను అడిగినట్టు గవర్నర్ తన ప్రారంభోపన్యాసంలో వెల్లడించారు కూడా.ఆ ముందురోజే మంత్రి కార్యాలయం నుంచి కూడా అనూహ్యంగా గవర్నర్‌కి తాఖీదు వెళ్లింది. ఆర్ఎస్ఎస్ ఉత్సవాలలో కనపించే ఆ భారతమాత ఫోటో ఉండరాదని దాని సారాంశం. ఆ పటంలోని భారత మాత కుడి చేతిలో కాషాయ పతాకం ఉండడమే వారి అసలు అభ్యంతరం. ఇది మనం తల్లిగా భావించే దేశమాతకు ప్రతీక అయిన చిత్రపటం. దీనిని తొలగించడం తప్ప మరేదైనా చెప్పండి అని మంత్రులకు గవర్నర్ స్పష్టం చేశారు. కానీ భారతమాత చిత్రపటం కూడా సీపీఐ ప్రసాద్‌కు మత చిహ్నం లాగే కనిపించింది. అలాంటి చిత్రం రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి అధికార నివాసంలో ఉండరాదని ప్రసాద్ తీర్పు చెప్పేశాడు. రాజ్‌భవన్ కార్యక్రమానికి హాజరు కావలసిన మరొక మంత్రి వి. శివన్‌కుట్టి గైర్హాజరయ్యారు. భారతమాత చిత్రపటం పెట్టడం ఆయనకు కూడా అభ్యంతరం

భారతమాత కల్పనకు మూలాలు

ఐదారు వారాల వ్యవధిలోనే మూడుసార్లు భారతమాత పటం మీద కమ్యూనిస్టులు దండెత్తడం కేవలం రాజకీయం. నీచతినీచ వ్యూహం. కేవలం బుజ్జగింపు రాజకీయం. కేవలం భారత, భారతీయత లపై గుడ్డి వ్యతిరేకత. భారతమాత అనే భావన ఆర్ష వాఙ్మయంలోనే దర్శనమిస్తుంది. అక్కడ నుంచి సప్తవర్ణ చిత్రంగా కాగితం మీద ఆవిష్కృతమైనది 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభంలోనే. ఆ పటం భారతీయులలో మానసిక ఏకాత్మతకు అంకురార్పణ చేసింది. బహుశా ఇదే కమ్యూనిస్టులకు కంటగింపయి ఉండవచ్చు. ఈ దేశాన్ని ఉద్యమ పరంగా ఏకత్రాటి మీదకు తీసుకువచ్చిన బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమంలోనే భారతమాత చిత్రపటం జన్మించింది. నిజానికి అంతకు దశాబ్దం క్రితమే మరొక భారతమాత చిత్రపటం ఆవిర్భవించినట్టు కూడా చెబుతారు. అది కూడా కేరళలోనే. అంటే గుడ్డిగా, మూర్ఖంగా భారతమాత పటాన్ని బహిష్కరించే పార్టీ పాలిస్తున్న కేరళలోనే. అ(వ)బనీంద్రనాథ్ టాగూర్ మొదలు, రాజా రవివర్మ వంటి ఎనిమిది మంది చిత్రకారులు భారతమాత చిత్రపటాన్ని చిత్రించారు (చరిత్ర కోసం మరొకరి పేరు పేర్కొనాలి. తన సహజ పైత్యంతో ఎంఎఫ్ హుసేన్ కూడా 2005 ప్రాంతంలో భారతమాత చిత్రం వేశాడు). ముద్రణ లేదా అచ్చు పనిలో వచ్చిన శాస్త్ర సాంకేతిక పురోగతి, ఆ కళ పట్ల ప్రజలకు ఏర్పడిన గాఢమైన అభిరుచి, కేలండర్‌ల మీద దేవీదేవతల చిత్రాల పట్ల పెరిగిన పూజ్యభావం, ఆకర్షణ అంతిమంగా ఇవాళ కనిపిస్తున్న భారతమాత చిత్రం ఆవిర్భావానికి వెనుక ఉన్నాయి. ఇందులో ఎక్కడా ఆర్ఎస్ఎస్, భారతీయ జనసంఘ్ లేదా బీజేపీల ప్రమేయం లేనేలేదు. ఏ కోణం నుంచి వాటి ప్రభావం లేదు. ఆర్యసమాజ్, హిందూమహాసభ, రామకృష్ణ మిషన్ వంటి 'కాషాయ' సంబంధిత సంస్థల ఉద్దేశాలు, లక్ష్యాలు కానరావు. నేడు కేరళలో కమ్యూనిస్టులు ఆరోపిస్తున్న 'ఆర్ఎస్ఎస్

అమృత

1935

వారి భారతమాత' మొదటి చిత్రపటం ఆర్ఎస్ఎస్ ఆవిర్భావానికి చాలాముందే భారతీయుల హృదయ పీఠాల మీద ప్రతిష్ఠితమైంది. మొదటి భారతమాత పటంలోని భావాలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రకటిస్తాయి. ప్రతీకలు మనదైన మనదైన వాఙ్మయం నుంచి జనించినవే. రంగులు మన చరిత్రలోని చీకటివెలుగులను ప్రతిబింబిస్తాయి. గతంలో భారతదేశం ఏమిటి? చిత్రపటం రంగులద్దుకుంటున్న కాలం ఎలాంటిది? భవిష్యత్తును కుంచెకారులు ఏ విధంగా స్వప్నించారు? ఇవికూడా ఆ పటాలలో దర్శించవచ్చు. కానీ అవనీంద్రనాథ్ మొదలు, రవివర్మ నుంచి బహుశా చిట్టచివరి ఎంఎఫ్ హుసేన్ వరకు భారతి అంటే హిమాలయాలకీ, దక్షిణాదిన సాగరానికీ నడుమ ఉన్నదనే భౌతిక వరమైన భావనను మాత్రం విస్మరించలేదు. అసలు భారత్ అన్న మాటను పరిహరించడానికి ఏ కాలం లోను, ఏ నాయకుడు, ఏ ఉద్యమం ప్రయత్నించలేదు. భారతరాజ్యాంగం కూడా ఇండియా దటీజ్ భారత్ అనే సంబోధించింది. అసలు భారత రాజ్యాంగం ఆవిర్భవించడానికి శతాబ్దాల నాడే భారత్ అనే మాట ఉంది. భారతవర్ష (విష్ణుపురాణం) అని గౌరవించు కున్నారు ఇక్కడి వారు. విష్ణుపురాణం భారతభూమిని ఇలా నిర్వచించింది.

ఉత్తరం యత్ సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణమ్।
వర్షం తద్భారతం నామ భారతీ యత్ర సంతతిః॥

భారత్ లేదా భారతవర్షం (వర్షం అంటే దేశం/భూభాగం) అన్న భావన అంత పురాతనమైనది. భారతమాత అన్న భావన, కల్పన మాత్రం దేశం బానిసత్వం నుంచి విముక్తం కావాలన్న ఉగ్ర కామన భారతీయుల గుండెలను ఒక తుపానులా తాకిన తరువాత అంకురించింది. ఇందుకు మొదటి కారణం జాతీయవాదం, స్వదేశీ భావన. ఇలాంటివి మొదట కవులు, కళాకారులు, మేధావుల దృష్టిలో రూపుదిద్దుకుంటాయి. భారతమాత ఆకృతి కూడా అలా ఏర్పడినదే. ఈ ఆధునిక దృష్టి జనితమైన భావనలోను కళాకారులు సర్వ సమానత్వాన్నే ఆకాంక్షించారు. భేదభావాలు లేకుండా బిడ్డలందరికీ విద్యను అందించే, అందరికీ కడుపు నింపే ఒక తల్లినే భారతమాతలో ఆవాహన చేశారు వారు. ఆమెను జననిగానే భావించారు. కొందరు భారతాంబ అన్నారు. అంబ అంటే అమ్మ అనే. ఒక జాతిని ఐక్యం చేయడానికి వీలైన, ఐక్యం కావలసిన సందర్భానికి, చారిత్రక అవసరానికి బలం చేకూర్చే ఒక మూర్తిని ప్రజానీకం ముందు వారు ప్రతిష్ఠించారు. మరొక అంశం కూడా ఉంది. బానిసత్వంలో ఉన్న కాలం నాటి కళాకారుల ఊహలోని భారతమాత వేరు. ఆమెలో భవిష్యత్తు గురించిన కలత కనిపిస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చిత్రించిన భారతమాతలో ధీరత్వం, ఆత్మస్థయిర్యం పొటమరిస్తూ ఉంటాయి. ఏ కాలంలో అయినా స్థానీయత విలువ తెలిసిన కళాకారులు ఆమెను కాషాయ వస్త్రాలతోనే చిత్రించారు. సింహ వాహనంతోనే ఊహించారు. అంటే సాంస్కృతిక, ఆధ్యాత్మిక, రాజకీయ ఐక్యతకు, భారత ప్రజానీకానికి ప్రతినిధిగానే ఆవిష్కరించారు. పాదాల వద్ద సాగరం, మకుటం వెనుక హిమాలయ శ్రేణులు చిత్రించి ఏకత్వాన్ని అద్దారు. భారతమాతను చిత్రించడం వెనుక ఇంతటి తాత్త్విక భూమిక ఉంది. ఇంతటి సమున్నత భావన కలిగిన చిత్రపటం మీద ఆర్ఎస్ఎస్ పేరుతో మతం రంగు చిమ్మడం ద్రోహం కాదా! జాతి వ్యతిరేక భావాలతో ముస్లిం ఉగ్రవాద మూకలు స్వైర విహారం చేస్తున్న నేల మీద, వాళ్ల ఓట్లు తప్ప జాతీయ సమైక్యత అవసరం లేని కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పాలిస్తున్న నేల మీద ఇంతకు మించి ఆశించలేం. కానీ నిరసించగలం. గర్హించగలం కదా! ఇన్నివేల మంది సానుకూల మనోభావాలను గాయపరుస్తున్న ఆ పైశాచిక దృక్పథాన్ని మట్టికరిపించగలం!

కుంచెలు తెచ్చిన సృజనాత్మక పరిణామం

భారతమాత తొలి చిత్రపటాన్ని జాతికి అందించిన ఘనత బెంగాల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్ స్థాపకుడు, ప్రఖ్యాత చిత్రకారుడు అవనీంద్రనాథ్ టాగూర్‌కు (1871–1951) దక్కుతుంది. ఇందుకు బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమమే (1905) కాన్వాస్‌ను సమకూర్చింది. ఆయన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ సోదరుని కుమారుడు. అటు సౌందర్య దృష్టి, సామాజిక, ఆధ్యాత్మిక తాత్త్వికతల శోభితమైన ఆ చిత్రం ఆయన వేసిన పెయింటింగ్‌ల లోనే ఎంతో పేరు తెచ్చుకుంది. బెంగాల్‌లో ఆనాటి సాధ్వి రూపం ఈ చిత్రంలో చూడవచ్చు. భారతి అంటే చదువులతల్లికి మరొక పేరు. అందుకే సరస్వతి అమ్మవారి వలెన భారతమాతకు నాలుగు చేతులను చిత్రించారు. స్వదేశీ భావనను రగిలించిన ఉద్యమం నేపథ్యంలో వెలువడిన ఈ చిత్రం నాలుగు చేతులలో ఏం ఉన్నాయి? ఒక చేతిలో కంకులు ఉన్నాయి. ఇది అన్న ప్రసాదానికి ప్రతీక. ఒక చేతిలో చిన్న శ్వేతవస్త్ర ఖండం ఉంటుంది. తిండి తరువాత గుడ్డను ఇది సంకేతిస్తున్నది. ఒక చేతిలో వేదం ఉంది. అంటే జ్ఞానం పంచడం. మరొక చేతిలో రుద్రాక్షమాల. అంటే దీక్షకు ప్రతీక. వాటర్ కలర్స్‌తో చిత్రించిన ఈ పటం విక్టోరియా మెమోరియల్ హాల్‌లో (కోల్‌కతా)లో ఉన్నది.

ఈ చిత్రం భారతమాతగా అవతరించడం వెనుక మరొక చారిత్రక వాస్తవం ఉంది. సిస్టర్ నివేదిత ఈ చిత్రం చూశారు. అందులోని భావ గాంభీర్యాన్ని దర్శించారు. భారతమాత చిత్రమన్నారు. ఈ చిత్రం తొలిసారి మాతృమూర్తి పేరుతో 'పర్బసి' అనే సాహిత్య

పత్రికలో అచ్చయింది. అవనీంద్రనాథ్ దానిని వంగమాతగానే చిత్రించారు. ఆమె మాటలకు తగ్గట్టుగానే బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం భారతదేశమంతటా ప్రతిధ్వనించింది. 'పర్బసి' పత్రికలో నివేదిత ఆ చిత్రపటాన్ని పరిచయం చేస్తూ ఇదొక కొత్త యుగానికి నాందీవాచకమని అన్నారు. ఇది పూర్తిగా భారతీయ భావనతో, వ్యక్తీకరణతో, స్థానీయత కలిగిన కళాత్మకతతో వెలువడిందని ఆమె చెప్పారు. భారతమాత పాదాల వద్ద కమలాలను ఆమె ఎంతో ప్రశంసించారు. పద్మాల రేఖా విన్యాసాన్ని వేనోళ్ల ప్రశంసించారు. చిత్రపటంలోని నాలుగు చేతులు ఆసియా ప్రాంత చిత్రకళా ముద్రకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. భారతీయ ఆత్మతో విలసిల్లిన తొలి మాస్టర్ పీస్ అని కూడా ఆమె చెప్పారు. ఎందుకంటే మాతృభూమి అనే భావన ఈ చిత్రంలో ఉన్నీలనమైందని ఆమె నమ్మారు. మాతృభూమి భావన, జాతీయవాదం ఆధునిక యుగపు లక్షణాలని ఆమె స్పష్టం చేశారు కూడా. విభజించినది వంగదేశం. మనకేమిటి సంబంధం అని నాటి భారతావని అనుకోలేదు. అందుకే దేశమంతటా బెంగాల్

విభజనను నిరసించింది. ఆ మహత్తర జాతీయావేశమే భారతమాత చిత్రపటంగా అవతరించింది. అందుకు టాగూర్‌కు రేఖలను అందించినది మాత్రం బంకించంద్ర చటర్జీ 'ఆనందమఠం'లోని 'వందేమాతరం' గేయం.

సోదరి నివేదిత వర్ణనకు కూడా ఉద్విగ్న నేపథ్యమే ఉంది. అవనీంద్ర జోరాసంకోలో పుట్టారు. సౌదామిని దేవి, గుణేంద్రనాథ్ టాగూర్ తల్లిదండ్రులు. అవనీంద్ర తన చిత్రకళ ప్రస్థానాన్ని తన ట్యూటర్ సిగ్నోర్ గిల్హార్డి దగ్గర ఆరంభించారు. వాటర్ కలర్స్ పెయింటింగ్స్ వేయడం ఆయన దగ్గరే నేర్చుకున్నారు. తరువాత ఆయిల్ పెయింటింగ్స్‌లో శిక్షణ కోసం చాల్స్ పామర్ అనే బ్రిటిష్ జాతీయుడి దగ్గర చేరారు. అందుకే ఆయన మరొక ప్రఖ్యాత పెయింటింగ్ కృష్ణలీలలో ఐరోపా-భారత సమ్మేళనం కనిపి స్తుందంటారు విమర్శకులు. అయినా భారతమాత చిత్రం విషయంలో ఆయన పూర్తి భారతీయ శైలిని ఆశ్రయించారు.

ఆధునిక భారతీయ చిత్రకళను విశేషంగా ప్రభావితం చేసిన మరొక గొప్ప చిత్రకారుడు రాజా రవివర్మ. భారతీయ దేవీదేవతలను ఆయన ఒకింత ఐరోపా శైలితో చిత్రించారని అంటారు. రవివర్మ 1898లో దేశాన్ని ఒక దేవతామూర్తిగా కల్పన చేశారు. అలాగే చిత్రించారు. ఆయన భావన ప్రకారం భారతమాత శాంతి సమరాల సమ్మేళనం. ఆయన కూడా నాలుగు బాహువులను చిత్రించారు. ఒక చేతిలో బాణం ఉంచారు. మరొక చేతిలో పుష్పగుచ్ఛం చిత్రించారు. ఇది కాన్వాస్ మీద వేసిన ఆయిల్ పెయింటింగ్. రవివర్మ ఆయన సోదరుడు రాజా వర్మ కలసి దేశానికి ఆధునిక ముద్రణా వ్యవస్థను అందించారు. ఆ ముద్రణశాల నుంచే 1935లో మరొక భారతమాత చిత్రాన్ని వెలువరించారు. దుర్గామాతను మరిపిస్తూ ఆమెకు నాలుగు చేతులు చిత్రించారు. ఎరుపు రంగు చీరలో ఆమె కనిపిస్తుంది. నాలుగు చేతులు కూడా అప్పటికి ఉగ్రరూపం దాల్చిన స్వరాజ్య సమరం స్వరూపానికి ప్రతీకగా ఉన్నాయి. ఇందులో మాత పాదాల దగ్గర రెండు ఆఫ్రికన్ సింహాలు కనిపిస్తాయి. ఇది ఓలియోగ్రాఫిక్ పెయింటింగ్. వర్మ చిత్రాలలో ఒకింత ఐరోపా శైలికి చొరబడి ఉండవచ్చు. కానీ ఆయన హిందూ దేవతల చిత్రాలకు విశేషమైన ఆదరణ తెచ్చారు. దైవారాధనను సులభతరం చేసిన కళాకారుడు ఆయన. ఆయన కుంచె నుంచి రామాయణం, భారతం, ఇతర పురాణాల నుంచి ఎన్నో చిత్రాలు వెలువడినాయి. ద్రౌపది, దమయంతి, శకుంతల ఊహాచిత్రాలను జాతి ముందుకు తెచ్చి నిలిపారాయన. అయితే ఒకటి. అంతకు ముందు తరం చిత్రకారులు పర్షియన్, మొగల్ చిత్రకళా శైలులను ఆశ్రయించేవారు. రవివర్మ దానికి అడ్డుకట్ట వేశారు. 1935లోనే అమృతా షేర్గిల్ వేసిన భారతమాత చిత్రం కూడా వెలువడింది. ఒక బాలుడు, ఒక బాలికతో పేదరాలైన దీన భారతమాత మాత్రమే అందులో కనిపిస్తుంది. అమృత ఉద్దేశం ప్రకారం ఆమె గ్రామీణ భారతానికి ప్రతీక. అక్కడి కర్షక కుటుంబానికి చెందినట్టు కనిపిస్తుంది. బ్రిటిష్ పాలనతో భారత్‌కు దాపురించిన దారిద్ర్యాన్ని చూసి కలత చెందిన కళాకారిణి ఆమెలో చూడవచ్చు. ఇది ఆయిల్ పెయింటింగ్. ఒకటి వాస్తవం ఆధునిక శిల్ప శైలులతో ప్రభావితమైన అమృత తన తెలిసిన రీతిలో భారతాంబను చిత్రించారు. ఆధునిక చిత్రకళా రీతులు ఆమెను ప్రభావితం చేసినా ఆమె ఒక మాట అన్నారు. 'కళ తను పుట్టిన మట్టిన ప్రతిబింబించాలి' ఫలితమే దీన భారతమాత. భారతీయ మూలాల ఉన్న హంగేరియన్ కుటుంబంలో అమృత పుట్టారు. పెరిగినది మాత్రం బుడాపెస్ట్, భారత్‌లలో. ఆ ప్రభావం వల్లనే ఆమె చాలా చిత్రాలు వివాదాలు రేపాయి. అది వేరే విషయం.

రూప్ కిశోర్‌కపూర్ చిత్రించిన భారతమాత పెయింటింగ్ కంటికి నిండుగా ఉంటుంది. కపూర్ (1893-1978) జాతీయవాద భావనతో అనేక సంచలనాత్మక చిత్రాలు వేశారు. అవన్నీ వలస పాలకులను నిలదీశాయి. భయపెట్టాయి. 1920-1930 ప్రాంతంలో ఆయన భారతమాత చిత్రరచన చేశారు. కాన్పూర్‌కు బాబూలాల్ భార్గవ గ్లాస్ అండ్ పిక్చర్ మర్చెంట్ 1931లో ప్రచురించారు. తన తీవ్ర జాతీయవాద భావాలను ప్రతిబింబిస్తూ భారతమాత చేతిలో త్రిశూలాన్ని చిత్రించారు కపూర్. నిజానికి భారతమాతకు నేపథ్యం అఖండ భారత్‌ను చిత్రించారాయన. ఆధ్యాత్మికంగా, పారిశ్రామికంగా డ్యామ్‌లతో, ప్రాజెక్టులతో, ఓడలతో ఒక ధనిక దేశంగా ఆయన భారతావనిని కల్పన చేశారు. బర్మా ఆ పటంలో ఉంటుంది. కపూర్ భారతమాత పటం సార్వభౌమాధికారం అనుభవిస్తున్న, ఆత్మగౌరవం కలిగిన ఒక దేశానికి ప్రతీక కావాలన్న ఆకాంక్షను ప్రతిబింబిస్తుందని అంటారు. ఈయన చిత్రించిన మరొక పెయింటింగ్ ఏ కారణాల వల్లనో కనుమరుగైంది. అందులో భగత్‌సింగ్ తన శిరస్సును ఖండించి భారతమాత పాదాల ముందు పెడుతూ ఉంటాడు. వందేమాతరం అన్న వ్యాఖ్య రాశారు దాని మీద. దీనితో కపూర్‌ను

జైలుకు పంపారు. కపూర్ కొద్దికాలం భారత జాతీయ కాంగ్రెస్‌లోను, తరువాత తీవ్ర జాతీయవాదులతోను కలసి పనిచేశారు. కాన్పూర్ పట్టణ చారిత్రక ప్రాముఖ్యం మీద పరిశోధన చేసిన క్రిస్టోఫర్ పిన్నె ఈ విషయాలు వెల్లడించారు. బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించిన కపూర్ చిత్రాలు ఇండియా ఆఫీస్ (ఇంగ్లండ్)లో ఉన్నాయి.

స్వాతంత్ర్యం తెచ్చుకున్న భారతజాతిలో 1947 నాటి ఆనందోత్సాహాలను భవిష్యత్తు మీద పెట్టుకున్న ఆశలను తన భారతమాత చిత్రంలో రూపుదిద్దారు ఎంఎల్ శర్మ. 1947లో శర్మ (1930–1970) భారతమాతను చిత్రించారు. అప్పటికి ఆయన వయసు 17 ఏళ్లు. స్వతంత్ర భారతదేశంలో ప్రఖ్యాతమైన తొలి భారతమాత పెయింటింగ్ ఇదేనని చరిత్రకారులు చెబుతారు. నవ యౌవనవతిగా ఇందులో మాత దర్శనమిస్తుంది. పురాణ స్త్రీలకు వర్ణించే సంపద్వంతమైన చక్కని వలువలతో కనిపిస్తుంది. వెనుక త్రివర్ణ పతాకం, భీకరంగా కనిపించే రెండు సింహాలు పూన్చిన రథాన్ని నడుపుకుంటూ వస్తున్నట్టు చిత్రించారాయన. నీలిరంగులో చిత్రించిన భూగోళం నుంచి, వెనుక సంజకెంజాయిలో వేగంగా అవతరిస్తున్న భారతీదేవి ఇందులో కనిపిస్తుంది. భూగోళం మీది భారత పటం


ఎం.ఎల్.శర్మ

రేఖలో దేవనాగరి లిపిలో వందేమాతరం అన్న అక్షరాలు చిత్రించారు. ఇది కాన్వాస్ ఆధారంగా చిత్రించిన ఆయిల్ పెయింటింగ్.

చిరకాల బానిసత్వం వదిలిపోయి, ఒక గణతంత్ర రాజ్యంగా భారతమాత అవతరించినట్టుగా ఉంటుంది సర్దార్ శోభాసింగ్ వర్ణచిత్రం. బహుశా ఇది 1950లో చిత్రించి ఉంటారని విమర్శకుల అభిప్రాయం. మూడు రంగుల చీరను రోమన్‌ల తరహాలో ఆమె ధరించి ఉంటుంది. ఉగ్రత్వంతో ఉన్న సింహాన్ని ఆమె ఒక చేత్తో దువ్వుతున్నట్టు ఉంటుంది. ఆ మృగరాజం బ్రిటిష్ మకుటాన్ని

శోభాసింగ్



జేబీ దీక్షిత్

కాలితో తన్నుతున్నట్టు ఉంటుంది. అంటే వలసపాలన అంతమైందని చిత్రకారుడు వ్యక్తీకరిం చాడు. వెనుక అశోక స్తంభం చిత్రించాడు. అదే కొత్త గణతంత్ర రాజ్య చిహ్నమన్న సంగతి తెలిసిందే. కిరీటం పతనం కావడం, అశోక చిహ్నం ఎత్తుగా కనిపించడం చిత్రకారుడి సమున్నత దృష్టిని జాతీయవాద దృక్పథాన్ని ఆవిష్కరిస్తున్నాయి. సిక్కు మతగురువులు, ఎందరో దేశభక్తుల, స్వరాజ్య సమరయోధుల చిత్రాలను కూడా ఆయన చిత్రించారు.

చతుర్భుజి అయిన ఒక దేవతామూర్తిని భారతమాతగా చిత్రించారు జేబీ దీక్షిత్. జాతీయ వాదం, ఆధ్యాత్మిక దృష్టి ఇందులో కనిపిస్తాయి. 1975లో చిత్రించిన ఈ పెయింటింగ్ ఆ సంవత్స రమే వెలువడింది. వెనుక భారతదేశ భౌగోళిక పటం చిత్రించి అందులో కశ్మీర్ భాగంలో మాత మకుటం వచ్చేలా రచించారాయన. ఒక చేతిలో కనిపించే దండం శక్తికి ప్రతీక. మరొక చేతిలో శంఖం ఉంటుంది. ఒక చేయి అభయముద్రలో ఉంటుంది. ఒక చేతిలో కలశం ఉంటుంది. ఇది సంపదకి, విజ్ఞతకి ప్రతీక. ఆమెకు ఎడమ పక్కన సింహం ఉంటుంది. ఈ చిత్రం పుణేలోని రాజా దినకర్ కేల్కర్ మ్యూజియంలో ఉంది. ఇది తైల వర్ణచిత్రం. జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చదివిన దీక్షిత్ చిత్రించిన ధ్యానేశ్వర్, వివేకానందల చిత్రపటాలకు ఎంతో ఖ్యాతి ఉంది.

2005లో ఎంఎఫ్ హుసేన్ ఒక భారతమాతను చిత్రించాడు.

మన పూర్వ కవులు, రుషుల మాదిరిగానే ఉత్తర భారతం, దక్షిణ భారతం అంటూ దేశ భౌగోళిక ఆకృతిని ఏ చిత్రకారుడు విభజించలేదు. హిమాల యాల నుంచి దక్షిణాన సాగరం వరకు అమ్మను చిత్రించారు. ఆమె విశ్వరూపం అద్భుతంగా చిత్రించారు. అంతా మాతృమూర్తి తల వెనుక వెలుగుల వలయాన్ని చిత్రించి, దేవతగా రూపుకట్టిం చారు. అలాగే చిత్రించిన కాలం నాటి సామాజిక రాజకీయ పరిస్థితులు అందులో ప్రతిబింబించినట్టే, ఆయా ప్రాంతాల వైవిధ్యభరితమైన వస్త్రధారణ, అలంకరణ కూడా ఆ పెయింటింగ్‌లలో ప్రతిఫలిం చాయి. ఇది ఒక విధంగా గర్వకారణం. స్వాతంత్ర్యా నికి ముందు, తరువాత ఎన్ని వందల మంది భారతమాత చిత్రపటం రచించారో తెలియదు. ఎందరు బాలలు పాఠశాలల్లో ఈ బొమ్మ వేసి ఆనందించారో చెప్పడం కష్టం. ఇప్పుడు పేర్కొన్నవి కేవలం విఖ్యాత చిత్రకారులు కళాఖండాలు మాత్రమే.

కమ్యూనిస్టులు ఈ వాస్తవాలను గమనించాలి. భారతమాత, ఆ చిత్రణకు ప్రేరణనిచ్చిన వందేమాతరం ఒక వర్గానికి మతం కారణంగా వ్యతిరేకం. అది వేరే చర్చ. అది సహేతుకం కాదు. సాంస్కృతిక ఏకత్వం నుంచి రాజకీయ ఏకత్వం సాధించడానికి భారతమాత భావన తన వంతు సాయం చేసింది. వందేమాతరం గేయం కూడా అదే చేసింది. ఇప్పుడు వాటి స్ఫూర్తిని దెబ్బ తీసి దేశ ఐక్యతకు భంగం వాటిల్ల చేస్తున్నవారిలో కమ్యూ నిస్టులు కూడా ఉన్నారు. ఒక మత రాజ్యం కోసం ఆలోచిస్తున్న వారికి ప్రత్యక్షంగానే దోహద పడుతున్నారు.

– జాగృతి డెస్క్

కేంద్ర ప్రభుత్వంలో పాలక పక్షానికి ఒక మంత్రి మండలి ఉన్నట్టే ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీకి కూడా ఒక మంత్రి మండలి ఉండాల్సిన అవసరం అనిపిస్తోంది. అటు రాజకీయ పరిజ్ఞానంలోనూ, ఇటు విషయ పరిజ్ఞానంలోనూ అంతర్జాతీయ నాయకులకు ఏమాత్రం తీసిపోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని పార్లమెంటులోనూ, పార్లమెంటు బయటా ఎదుర్కోవడానికి ప్రస్తుతం రాహుల్ గాంధీకి ఉన్న శక్తి సామర్థ్యాలు నరిపోవడం లేదు. దేశానికి శక్తిమంతమైన పాలక పక్షం ఉన్నట్టే, అత్యంత శక్తివంతమైన ప్రతిపక్షం కూడా అవసరం. అటువంటి స్థితికి చేరుకోవాలన్న పక్షంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సరైన సలహాదార్లు అవసరం. సరైన ప్రసంగాలు, ప్రకటనలు తయారు చేయగల వ్యక్తులు కూడా అవసరం.

షాడో క్యాబినెట్ లేక రాహుల్ వెలవెల!

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడుగా ఎదగాలన్నా, తన సమర్థతను నిరూపించుకోవాలన్నా, పాలనా వ్యవహారాల్లో పరిణతి సాధించాలన్నా, చివరికి దేశ ప్రజల మనసులను చూరగొనాలన్నా రాహుల్ గాంధీకి తనకంటూ ప్రత్యేక సలహాదార్లు, నిపుణులు, అనుభవజ్ఞుల బృందం అవసరమని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి సూచనలు, సిఫారసులు అందాయి. ఏ అంశం మీదా సరైన అవగాహన లేకుండా, ఏ అంశాన్నీ లోతుగా అధ్యయనం చేయకుండా, ఏది మాట్లాడాలో ఏది మాట్లాడకూడదో తెలియకుండా లోక్‌సభలో నెగ్గుకు రావడం చాలా కష్టం. ఇటువంటి పరిస్థితి అంతిమంగా వైఫల్యాలకు, అప్రతిష్టకు దారి తీసే ప్రమాదం ఉంది. నిజానికి, రాహుల్ గాంధీ విషయంలో ప్రస్తుతం ఇదే జరుగుతోంది.

కాంగ్రెస్ పార్టీలో రాహుల్‌గాంధీకి సరైన సలహాలు ఇచ్చే నాయకులు, సరైన విషయ పరిజ్ఞానాన్ని అందించే నాయకులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారన్నది వాస్తవం. ఆయన పెత్తందారీ విధానాలు, వ్యవహార శైలివల్ల సీనియర్ నాయకులు పలువురు తెరవెనుకే ఉండిపోతున్నారు. రక్షణ, ఆర్థిక వ్యవహారాలు, దౌత్య, విదేశీ వ్యవహారాలు, సామాజిక విషయాలు, సంస్కృతి, నాగరికత, ఉద్యోగాల కల్పన వంటి విషయాల్లో ఆయనకు మార్గదర్శకత్వం వహించగల సమర్థులు, అనుభవజ్ఞులు పార్టీలో తగ్గిపోతున్నట్టు కనిపిస్తోంది. ఇటువంటి విషయాల్లో తనకు సలహాలు, సూచనలు ఇవ్వగలిగిన, మార్గదర్శకత్వం నెరపగలిగిన నాయకులను తన చుట్టూ ఉంచుకునే బదులుగా ఆయన భజనపరులను, విధేయులను, వందిమాగధులను తన చుట్టూ ఉంచుకోవడం వల్ల పార్లమెంటులో ఏ అంశంపైనా సమగ్ర అవగాహనతో మాట్లాడగల సామర్థ్యాన్ని కోల్పోతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడకపోతే ఆయన రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండదు. ఆయన రాజకీయంగా ఎదగడం మీద ఆయన పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

సుమారు 20 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ ఒక ప్రతిపక్ష నాయకుడుగా కూడా నిలదొక్కుకోలేకపోతున్నారు. అందువల్ల ఆయన వివిధ అంశాల్లో నిపుణులు, అనుభవజ్ఞులు, పరిశోధకులతో తనకంటూ ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పరాజయం పాలయిన తర్వాత జరిగిన కాంగ్రెస్ అంతర్మథన సమావేశంలో ఒకరిద్దరు సభ్యుల నుంచి ఇటువంటి సూచనలు వ్యక్తమయ్యాయి కానీ, వాటిని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీకి ముఖ్య సలహాదారైన శామ్ పిట్రోడా కూడా అనేక పర్యాయాలు ఇటువంటి సలహాలు ఇచ్చారు. వాస్తవానికి ఐరోపా దేశాల్లో ఈ విధంగా సలహాదార్ల బృందాలను ఏర్పాటు చేసుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఇటువంటి బృందాన్ని అక్కడ 'షాడో క్యాబినెట్'గా వ్యవహరించడం జరుగుతోంది. బ్రిటన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్స్ తదితర దేశాల్లో ఈ పద్ధతి విజయవంతంగా కొనసాగుతోంది. పాలక పక్షం తమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్న సమయంలోనే ప్రతిపక్ష నాయకుడు కూడా తన షాడో క్యాబినెట్‌ను, అంటే పోటీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.

సుమారు 20 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ ఒక ప్రతిపక్ష నాయకుడుగా కూడా నిలదొక్కుకోలేకపోతున్నారు. అందువల్ల ఆయన వివిధ అంశాల్లో నిపుణులు, అనుభవజ్ఞులు, పరిశోధకులతో తనకంటూ ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్య మని మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పరాజయం పాలయిన తర్వాత జరిగిన కాంగ్రెస్ అంతర్మథన సమావేశంలో ఈ మేరకు ఒకరిద్దరు సభ్యుల నుంచి ఇటువంటి సూచనలు వ్యక్తమయ్యాయి కానీ, వాటిని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీకి ముఖ్య సలహాదారైన శామ్ పిట్రోడా కూడా అనేక పర్యాయాలు ఇటువంటి సలహాలు ఇవ్వడం జరిగింది. వాస్తవానికి ఐరోపా దేశాల్లో ఈ విధంగా సలహాదార్ల బృందాలను ఏర్పాటు చేసు కోవడం సంప్రదాయంగా వస్తోంది. ఇటువంటి బృందాన్ని అక్కడ 'షాడో క్యాబినెట్'గా వ్యవహరించడం జరుగుతోంది.

వ్యూహాత్మక మార్పులు

వాస్తవానికి రాహుల్ గాంధీకి సలహాదార్లు లేకపోలేదు. తల్లి సోనియాగాంధీ, సోదరి ప్రియాంక గాంధీతో పాటు పలువురు నాయకులు ఆయనకు సలహాలనిస్తుంటారు. ప్రతిపక్ష నాయకుడుగా లోక్‌సభలో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఆయన అఖిలేశ్ యాదవ్, సుప్రియా సూలే, టి.ఆర్. బాలు వంటి సభ్యులను ఆయన తరచూ సంప్రదిస్తున్నారు. స్పీకర్‌ను ఎన్నుకునే విషయంలో ఆయన పశ్చిమ బెంగాల్

ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీని సంప్రదించారు. ఆయనకు అవసర సమయాల్లో ఆ విధంగా రాజకీయ శిక్షణ లభిస్తూనే ఉంది. ప్రతిపక్ష నాయకుడుగా ఆయన కొంతమంది సన్నిహితుల నుంచి రాజకీయ అవగాహన పెంచుకుంటూనే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన మల్లికార్జున్ ఖర్గే తర్వాత ఎక్కువగా సంప్రదించింది మమతా బెనర్జీనే. మమతా బెనర్జీతో పాటు ఆయన తరచూ పి. చిదంబరాన్ని కూడా ఎక్కువగా సంప్రదిస్తుంటారు.

అయితే, ఇటువంటి అరకొర సలహాలు, సంప్రదింపుల వల్ల ఆయనకు రాజకీయంగా పెద్దగా ఉపయోగం ఉండటం లేదు. ఆయన తన బలాన్ని పెంచుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు నరేంద్ర మోదీ బలాన్ని కూడా అంచనా వేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. రాజకీయాల్లో శత్రువు బలం మీదా, బలహీనతల మీదా దృష్టి పెట్టడం తప్పనిసరి అవుతుంది. సలహాలు, సంప్రదింపులు వ్యవస్థీకృతంగా జరగడం వల్ల ఆయనకు రాజకీయంగా ప్రయోజనం ఉంటుంది. అందుకు షాడో క్యాబినెట్ తప్పనిసరిగా అవసరమవుతుంది. ఇటువంటి షాడో క్యాబినెట్‌లో అఖిలేశ్ యాదవ్, సుప్రియా సూలే, అభిషేక్ బెనర్జీ, బాలు వంటి నాయకులతో పాటు, తమ పార్టీకే చెందిన మనీశ్ తివారి, తారిక్ అన్వర్, కె. సురేశ్, గౌరవ్ గొగోయ్, వేణుగోపాల్, కుమారి షెల్జా, శశికాంత్ సెంథిల్ వంటి నాయకులకు స్థానం కల్పించడం వల్ల, ఆయా రంగాలకు చెందిన నిపుణులను కూడా అందులో చేర్చడం వల్ల ఆయనకు వివిధ అంశాలలో సరైన సలహాలు, సూచనలు లభించే అవకాశం ఉంటుంది. ఇటువంటి పోటీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం వల్ల రాహుల్ గాంధీ సమర్థత, శక్తి సామర్థ్యాలు మరింతగా పెరగడంతో పాటు, ప్రజల దృష్టి కూడా ఆయన మీద పడే అవకాశం ఉంది. ఇండీ కూటమి సహకరించినా సహకరించక పోయినా ఆయనకు 2029 ఎన్నికలు కొద్దిగానైనా అనుకూలంగా మారే అవకాశం ఉంటుంది.

పార్టీకి పూర్వ వైభవం

ప్రతిపక్ష నాయకుడి స్థాయికి ఎదిగిన రాహుల్ గాంధీ తాను స్వయంగా మరింత ఎదగాలన్నా, పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకు రావాలన్నా పార్టీ పగ్గాలను కూడా పూర్తి స్థాయిలో స్వీకరించడం మంచిది. నిజానికి, పార్టీకి, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి అహ్మద్ పటేల్ లేని లోటు తీర్చలేనిది. సోనియా గాంధీకి రాజకీయ కార్యదర్శిగా, ముఖ్య సలహాదారుగా అహ్మద్ పటేల్ వ్యవహరించినంత కాలం పార్టీ ఉచ్ఛ దశలోనే ఉంది. ప్రస్తుతం పార్టీ నాయకత్వానికి ఇది కీలక దశ. రాహుల్ గాంధీకి తప్పనిసరిగా ఒక రాజకీయ కార్యదర్శి అవసరం ఉంది. కేరళకు చెందిన కె.ఆర్. వేణుగోపాల్ అనుభవం ఆయనకు బాగా ఉపయోగపడుతుంది. వేణుగోపాల్‌ను రాజకీయ కార్యదర్శిగా నియమించుకోవడం వల్ల రాజకీయ వ్యూహ ప్రతి వ్యూహాల్లో రాహుల్ గాంధీ ఆరితేరే అవకాశం ఉంటుంది. శశికాంత్ సెంథిల్, ప్రణితి షిండేల వల్ల అనేక అంశాల్లో రాహుల్ గాంధీ సిద్ధహస్తుడయ్యే అవకాశం కలుగుతుంది.

ఇక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరపడానికి, ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ నాయకుల మధ్య అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికి ప్రియాంక గాంధీకి ఉన్నంత అర్హత మరెవరికీ లేదనడంలో సందేహం లేదు. ఇదివరకు ఈ పాత్రను కూడా అహ్మద్ పటేల్ సమర్థవంతంగా పోషించేవారు. వేణుగోపాల్‌ని రాహుల్ గాంధీ తన వ్యక్తిగత రాజకీయ కార్యదర్శిగా చేసుకున్న తర్వాత ప్రియాంక గాంధీని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించి, ఆమెకు రాష్ట్రాల బాధ్యతలను అప్పగించడం వల్ల పార్టీకి ప్రయోజనం ఉంటుంది. రాహుల్ గాంధీ 2029 ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి తప్పకుండా ఇప్పటి నుంచే వ్యూహ రచన చేయాల్సి ఉంటుంది. 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలకు ముందుగా రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో విజయాలు సాధించేవరకూ ఆయనను విజేతగా గుర్తించడం కష్టమని పార్టీ నాయకులే అభిప్రాయపడుతున్నారు. భారత్ జోడో యాత్రల ద్వారా కొంత రాజకీయ, సామాజిక అనుభవాలను పండించుకున్న రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగడం వల్ల పార్టీకే కాక, దేశ ప్రజాస్వామ్యానికి కూడా ఉపయోగమేమీ లేదు. ఒక షాడో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకుని వ్యూహాత్మకంగా వ్యవహరించడం ద్వారా ఆయన పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రతిపక్షాల ఐక్యతకు కూడా దిక్సూచిగా మారడం జరుగుతుంది. ప్రతిపక్షాలను ఒక తాటిమీద నడిపించడంతో పాటు, పార్టీని సంఘటితంగా ముందుకు తీసుకు వెళ్లడానికి కూడా ఆయనకు షాడో క్యాబినెట్ తప్పకుండా దోహదం చేస్తుంది.

జి.రాజశేఖర్
సీనియర్ జర్నలిస్ట్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవిపై దాదాపు ఏడాదిన్నరగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. వచ్చే ఎన్నికలకు సమాయత్తమయ్యే దిశగా బృహత్తర బాధ్యతలు నెరవేర్చాల్సిన ఈ పదవి కోసం గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈసారి భారీగా పోటీ నెలకొంది. పార్టీ సారథ్యపగ్గాల కోసం పలువురు నేతలు ప్రయత్నించారు. ఈ నియామకంలో పార్టీ అధిష్టానం తన మార్క్ చూపించింది. రాష్ట్రస్థాయిలో, క్షేత్రస్థాయిలో పరిస్థితులను బేరీజు వేసుకొని.. రాష్ట్రంలో ప్రస్తుత పరిణామాలను విశ్లేషించుకుంది. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు పదవులా? అన్న ప్రశ్నల మధ్య ఆర్ఎస్ఎస్ బీజాలున్న నారపరాజు రామచందర్‌రావును అధిష్టానం పార్టీ అధ్యక్ష పీఠం కూర్చోబెట్టింది.

బీజేపీ రాష్ట్ర శాఖ కొత్త అధ్యక్షుడిగా రామచందర్‌రావు ప్రమాణ స్వీకారం

'దళ'పతి నియామకంలో అధిష్టాన

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవి కొన్నాళ్లుగా హాట్ టాపిక్ అయ్యింది. గతంలో ఏనాడూ లేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉండటం.. ఒక రకంగా అధికార పక్షం పార్టీ కాంగ్రెస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయమని ప్రచారమవుతున్న దశలో రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించే విషయంలో అధిష్టానం ఆచి తూచి వ్యవహరించాల్సి వచ్చింది. అధ్యక్షుని నియామకం విషయంలో పదులసార్లు రాష్ట్రస్థాయి, క్షేత్రస్థాయి నాయకులతో పాటు.. పార్టీ ముఖ్యులు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులతో ఢిల్లీ పెద్దలు చర్చలు జరిపారు. అయితే, ఎప్పటికప్పుడు పదవి ప్రకటన వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పుడు ఎట్టకేలకు రామచందర్ రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంతో పార్టీలో కొత్త జోష్ నెలకొంది.

ఈ అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్ (మల్కాజ్‌గిరి)ధర్మపురి అర్వింద్(నిజామాబాద్), డీకే అరుణ(మహబూబ్‌నగర్), రఘునందన్‌రావు (మెదక్), రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు పోటీ పడ్డారు. అధిష్టానానికి తమ విన్నపాలు సమర్పించారు. తమకు మద్దతుగా పలువురితో పార్టీ పెద్దలకు సిఫార్సులు కూడా చేయించుకున్నారు. అంతటితో ఆగకుండా.. అవకాశం చిక్కినప్పుడల్లా తమకు అవకాశం కల్పించే అంశంపై అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ, చివరకు అధిష్టానం తమ ముద్రను ప్రదర్శించింది. పార్టీ రాష్ట్రం పగ్గాలను ఎవరికి అప్పగించాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేసింది. అన్ని సమీకరణాలను బేరీజు వేసుకున్న రామచందర్‌రావు వైపే మొగ్గు చూపింది. ఆయన అభ్యర్థిత్వానికి పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు బలంగా మద్దతు తెలిపినట్లు సమాచారం.

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావును ఖరారు చేసినట్లు జూన్ 30వ తేదీన అధిష్టానం నుంచి సంకేతాలు వచ్చాయి. ఆయన వెంటనే నామినేషన్ దాఖలు చేయాలంటూ పార్టీ పెద్దల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. అదే రోజు మధ్యాహ్నం ఆయన నామినేషన్ దాఖలు చేశారు.

పార్టీ రాష్ట్రశాఖ ప్రస్తుత అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్, సీనియర్ నాయకులు గరికపాటి మోహన్‌రావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే, మరికొందరు పార్టీ నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేసేందుకు ప్రయత్నించి, తర్వాత వెనక్కి తగ్గారు. రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చినప్పటికీ.. సాంకేతిక కారణాలతో నామినేషన్ సమర్పించలేకపోయారు. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి శోభా కరంద్లాజే అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి కీలక సవాళ్లను దృష్టిలో ఉంచుకునే కొత్త అధ్యక్షుడి ఎంపిక జరిగినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈసారి అధికారం మాదే..!

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ వంద సీట్లతో అధికారంలోకి వస్తుందని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశమిస్తే.. ఆ రెండు పార్టీలూ పాలనలో విఫలమయ్యాయని, ఇప్పుడు బీజేపీకి అధికారం ఇవ్వాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. కార్యకర్తలు, నాయకులందరి సహకారంతో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తానని రామచందర్ రావు చెప్పారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జడ్పీటీసీ వరకు అన్ని సీట్లలో పోటీ చేస్తామని, అత్యధిక స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని , ఈ తర్వాత వాటిని అమలు చేయలేక 'డబ్బుల్లేవ్... ప్రభుత్వం భిక్షాటన స్థితిలో ఉంది' అని గగ్గోలు పెడుతోందని అన్నారు. రాష్ట్రంలో యూరియా లేదంటూ కాంగ్రెస్ తప్పుడు

ం ముద్ర

ప్రచారం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు అవసరమైన 12 లక్షల టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని, దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 63 అనుబంధ హామీలను అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

మరోవైపు.. ఫాతిమా ఒవైసీ కాలేజీ వ్యవహారం పైనా రామచందర్ రావు స్పందిస్తూ, అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమణల తొలగింపుపై హైడ్రా వైఖరిని ఖండించారు. 'అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం... అట్టడుగు పేదలకు ఇంకో న్యాయమా?' ప్రశ్నించారు. 'మీకు అక్బరుద్దీన్ కాలేజీల్లో చదివే వాళ్ల జీవితాలు మీకు ముఖ్యమా.. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మంది పేదల జీవితాలు మీకు పట్టవా?' అని నిలదీశారు. అక్రమంగా నిర్మితమైన అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని కూల్చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చేయకుంటే.. ప్రజల పక్షాన ఆ పని తామే చేస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులు దుర్మార్గమని.. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మీడియా సంస్థలపై చేయి వేస్తే.. టీ న్యూస్ ఛానల్ అంతు చూస్తామని హెచ్చరించారు రామచందర్ రావు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

శుభవార్త

ఆన్‌లైన్‌లోకి అరుదైన జ్ఞాన భారతమ్

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జ్ఞానభారతమ్ మిషన్ కింద రూ.50 కోట్లతో అరుదైన భారతీయ చేతిరాత ప్రతులను పరిరక్షించేందుకు అతిపెద్ద డిజిటలీకరణ ప్రాజెక్టును ప్రారంభించింది. భారతీయ పురాతన జ్ఞానభాండాగారాన్ని పరిరక్షించడమే కాకుండా దానిని ప్రపంచంతో పంచుకోవడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. తాళపత్రాలు, రావి ఆకులు, కాగితం, వస్త్రంపైన ఉన్న ఈ చేతిరాతప్రతులు ఘనమైన సాంస్కృతిక వారసత్వానికి అద్దం పడుతున్నాయి. అవి భారతదేశంలో భాషా వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నట్టుగా సంస్కృతం, తమిళం, బెంగాలీ, మలయాళం, అరబిక్, పర్షియన్, తదితర భాషాల్లో లిఖితమై ఉన్నాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ మహాక్రతువును నిర్విఘ్నంగా పూర్తి చేయడానికి అన్ని అర్హతలు ఉన్న ఏజెన్సీని నియమించడానికని ఇప్పటికే టెండర్లను పిలిచే ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ ప్రతిష్టాత్మకమైన డిజిటలీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి ఎంత లేదన్నా కనీసం మూడు సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. ఒకసారి పూర్తయిన తర్వాత డిజిటలీకరణ పొందిన చేతిరాత ప్రతులను ఒక ఆన్‌లైన్ పోర్టల్‌లో

అప్‌లోడ్ చేస్తారు. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన పనిలేకుండా మొత్తం రాతప్రతులను అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంచుతారు. తద్వారా శతాబ్దాల నాటి భారతీయ జ్ఞాన సంపద పండితులకు, విద్యార్థులకు, సామాన్య ప్రజలకు చేరువ అవుతుంది. అయితే రాతప్రతుల్లో అనేకం అత్యంత పురాతనమైనవి కావడంతో పెలుసుగా మారిపోయాయి. డిజిటలీకరణ చేసే సమయంలో వాటితో ఎంతో సున్నితంగా, అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. వాటిలో కొన్నింటిపై దేశపటాలు, పట్టికలు, బొమ్మలు ఉన్నాయి. ఈ ప్రతులను డిజిటలీకరణ ప్రక్రియలో భాగంగా సంస్కరిస్తారు. అప్పుడే అవి స్పష్టంగా అగుపిస్తాయి. ఈ మొత్తం ప్రక్రియలో ప్రతులపై సిరామరకలు, పురుగులు తిన్న భాగాలు, ఇతర మరకలు సవాల్‌గా నిలుస్తాయి. జ్ఞానభారత్ మిషన్ భారతీయ పురాతన జ్ఞాన వ్యవస్థలను, సాంస్కృతిక వారసత్వాన్ని సేకరించి, వాటిని భవిష్యత్ తరాలకు, యావత్ ప్రపంచానికి భద్రంగా అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నది. అధికారులు చెప్పినదాన్నిబట్టి డిజిటలీకరణ దీర్ఘకాలిక పరిరక్షణకు(రాతప్రతుల) తోడ్పడడమే కాకుండా భారత్‌కు చెందిన విస్తారమైన, వైవిధ్యమైన రాతప్రతుల భాండాగారాన్ని దేశంలో ఎక్కడి నుంచైనా ఎవరికైనా అందుబాటులో ఉంచుతుంది. ఇంతటి మహత్తరమైన కార్యక్రమంకోసమని కేంద్రం రూ.482.85 కోట్లను కేటాయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 3.5 కోట్లకుపైగా పుటలను కలిగిఉన్న దాదాపు 3.5 లక్షల లిఖిత ప్రతుల డిజిటలీకరణ పూర్తయ్యింది. వీటిలో దాదాపు 1.35 లక్షల ప్రతులను ఆన్‌లైన్‌లో అప్‌లైడ్‌లో చేశారు. వాటిలో దాదాపు 76 వేల రాతప్రతులు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ★

కీలక దశలో నిధులకు

ఉత్తరాంధ్రలోని నీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో సాగు, తాగునీటి కొరత తీవ్రమైంది. భూసేకరణ సమస్యలు, నిధుల విడుదలలో ఆలస్యం, పరిపాలనా పరంగా జాప్యం, పొరుగు రాష్ట్రం ఒడిశాతో వివాదాలు పనులకు ఆటంకంగా మారాయి. దీంతో వ్యవసాయ ఉత్పాదకత తగ్గి, రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యతో కూడా పలు గ్రామాలు అల్లాడుతున్నాయి.

ఉత్తరాంధ్రలో కీలక సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే రూ. 2,678 కోట్లు అవసరమని తాజా అంచనా. ఇందులో కేవలం రూ. 1,068. 32 కోట్లు ఉంటే 7 సాగు నీటి ప్రాజెక్టులతో పాటు జైకా కింద చేపట్టిన మిగిలిన ప్రాజెక్టులూ పూర్తి చేసే అవకాశం ఉంది. వంశధార ప్రాజెక్ట్ రెండో భాగం రెండో దశ, తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు, వంశధార–నాగావళి అనుసంధానం, హిరమండలం ఎత్తిపోతల పథకం, నాగావళి చంపావతి అనుసంధానం, మడ్డువలస రెండో దశ, జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్టుతో పాటు జైకా (జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ–జైకా) నిధులతో చేపట్టిన ఆండ్ర, రైవాడ, పెద్ద కలం, వట్టిగడ్డ తదితరాల నిర్మాణం పూర్తి చేస్తేగాని సమస్యలు తొలగిపోవు.

వంశధార ప్రాజెక్టు జాప్యం

శ్రీకాకుళం జిల్లాలో వంశధార నిర్మితమైన ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించి సస్యశ్యామలం చేయడం. ఈ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా హీర మండలం సమీపంలోని గొట్టా వద్ద బ్యారేజీని నిర్మించారు. దీని ఎడమ, కుడి ప్రధాన కాలువల ద్వారా సుమారు 1.48 లక్షల ఎకరాలకు నీరు అందించా లన్నది ప్రధాన లక్ష్యం. మొదటి దశ నిర్మాణంతో పాత ఆయకట్టుతో కలిపి 2.92 లక్షల ఎకరాలపైగా స్థిరీకరించారు.

ప్రాజెక్టు రెండవ దశలో మొదటి భాగంగా, వరద నీటిని నిల్వ చేయడానికి హీరమండలం వద్ద జలాశయాన్ని నిర్మించారు. వంశధారకు వరద నీటిలో దాదాపు 19.5 టీఎంసీల నీటిని నిల్వ చేసి, కరవు కాలంలో సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగించడం దీని లక్ష్యం. పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేయడానికి రెండవ దశలోని రెండవ భాగం నిర్మాణం పూర్తికావాలి. ఇది ప్రాజెక్టులో అత్యంత కీలకమైనది. ఒడిశాతో గల అంతర్రాష్ట్ర ఒప్పందాల కారణంగా, నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణంలో జాప్యమైంది. దీనికి ప్రత్యామ్నాయంగా, కట్రగడ్డ వద్ద సైడ్ ఛానల్ వియర్, వరద కాలువ నిర్మాణాన్ని చేపట్టారు. సెకనుకు 8 వేల క్యూసెక్కుల వరద నీటిని హీరమండలం జలాశయానికి మళ్లించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. దీనిని 'వంశధార–నాగావళి అనుసంధానం' లో భాగంగా పరిగణిస్తారు. ఈ పనుల కోసం ప్రభుత్వం సుమారు రూ. 933 కోట్లు కేటాయించింది.

వంశధార రెండో భాగం రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 188. 20 కోట్లు అవసరమవుతాయి. ఇది పూర్తయితే, 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టులో భూసేకరణ కింద రూ. 12. 46 కోట్లు, హిరమండలం జలాశయం ప్యాకేజీలో రూ. 26. 07 కోట్లు, ప్యాకేజీ 88లో రూ. 14. 58 కోట్లు, ప్యాకేజీ 87లో రూ. 1. 71 కోట్ల బిల్లులు పెండింగులో ఉన్నాయి. మూడు ప్యాకేజీల్లోనూ పనులు కొద్దిగా చేయాలి.

తోటపల్లి ప్రాజెక్టుకు సమస్య ఏమిటి?

విజయనగరం జిల్లాలో సాగునీటి కష్టాలు తీర్చేందుకు ఉద్దేశించిన తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు పనులు తుది దశలో అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. ప్రాజెక్టులో మిగిలి ఉన్న పనుల పూర్తికి తక్షణమే రూ. 263. 36 కోట్లు అవసరమని జల వనరుల శాఖ అధికారులు గుర్తించారు. రైతులకు పూర్తి ప్రయోజనాలు రైతులకు అందాలంటే, బ్యారేజీలో 105 మీటర్ల స్థాయి వరకు నీటిని నిల్వ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ స్థాయిలో నీటిని నిల్వ చేస్తే కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఆయా గ్రామాలకు పునరావాసం కల్పించడం అత్యంత కీలకం. అందుకు రూ. 119 కోట్లు అవసరం. మరోవైపు, మొదటి రెండు ప్యాకేజీల పనులు నత్తనడకన సాగాయి. 25% కన్నా తక్కువ పనులు జరిగాయి. ఇంత తక్కువ పురోగతి ఉన్న కాంట్రాక్టులను నిబంధనల మేరకు రద్దు చేయాల్సి ఉంటుంది. అలా జరిగి, మళ్లీ టెండర్లు పిలిస్తే ప్రాజెక్టు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రాజెక్టు మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని కోరుతూ జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందిస్తేనే తోటపల్లి ఆయకట్టు రైతులకు సకాలంలో నీరు అందే అవకాశం ఉంది.

వంశధార-నాగావళి అనుసంధానానికి అడ్డంకులు

శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చగల వంశధార–నాగావళి నదుల అనుసంధానం ప్రాజెక్టు చివరి అంకంలో అనేక ఆర్థిక, పరిపాలనా పరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది.

వంశధార ప్రాజెక్ట్ రెండవ దశ

ఇక్కట్లు

నిధుల కొరత, భూసేకరణ సమస్యలు, కాంట్రాక్టు పరమైన చిక్కులు దాని పురోగతిని మందగింప జేస్తున్నాయి. ప్రాజెక్టులో మిగిలి ఉన్న పనులను పూర్తి చేయడానికి తక్షణమే మరో రూ. 50.23 కోట్లు అవసరమని జలవనరుల శాఖ అధికారులు తేల్చారు. సవరించిన అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి అత్యంత కీలకమైన 7.50 ఎకరాల భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉంది. దానిని జలవనరుల శాఖకు బదిలీ చేసే ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. వీటితో పాటు, మరో 54.5 ఎకరాల ప్రైవేట్ భూమిని కూడా సేకరించాలి. రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి సుమారు రూ. 7.50 కోట్లు అవసరమవుతాయని అంచనా. ప్రస్తుత గుత్తేదారు సంస్థ (కాంట్రాక్టర్), తమ ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వానికి తెలియచేయడం, ప్రాజెక్టు భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. పాత కాంట్రాక్టు రద్దు అయితే, కొత్తగా టెండర్లు పిలిచి, మరో సంస్థకు పనులు అప్పగించే ప్రక్రియకు చాలా సమయం పడుతుందని, ఇది ప్రాజెక్టుకు మరింత ఆలస్యానికి మరో కారణమవుతుందని అంటున్నారు.

హీరమండలం పూర్తి చేయాలి

శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టులో అత్యంత కీలకమైన హిర మండల అనుబంధ పథకం పనులు ఇప్పటి వరకు కేవలం 37 శాతం పనులు పూర్తి కావడం ఆందోళన కలిగించే అంశం. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం వంశధార నదిపై నిర్మించిన హిరమండలం జలాశయంలో నిల్వ చేసిన నీటిని ఎత్తిపోయడం (లిఫ్ట్ చేయడం). ఇలా లిఫ్ట్ చేసిన నీటిని వంశధార పాత ఆయకట్టు అయిన ఎడమ, కుడి ప్రధాన కాలువలకు మళ్లించడం ద్వారా సాగునీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడటం దీని లక్ష్యం. ఈ పథకం పూర్తయితే, ఇప్పటికే ఉన్న 2.55 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. "ఆయకట్టు స్థిరీకరణ" అంటే, వర్షాభావ పరిస్థితుల్లో లేదా నదిలో నీటి ప్రవాహం తగ్గినప్పుడు కూడా పంటలకు కచ్చితమైన భరోసాతో నీరు అందించడం. దీనివల్ల రైతులు ముఖ్యంగా రెండో పంటకు నీటి కొరత లేకుండా ధైర్యంగా సాగు చేసుకోవచ్చు. మిగిలిన 63 శాతం పనులు పూర్తి కావడానికి తక్షణమే రూ. 175.35 కోట్ల నిధులు అవసరమని అధికారులు అంచనా వేశారు.

మడ్డువలసకు నిధులు అవసరం

మడ్డువలస రెండో దశ పనులకు రూ. 30.04 కోట్ల నిధులు అవసరమని అంచనా. ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 25% లోపు పనుల పురోగతిలో ఉంది. అంటే ఇంకా గణనీయమైన పనులు పూర్తి కావాల్సి ఉంది. అదేవిధంగా, నాగావళి–చంపావతి అనుసంధానం ప్రాజెక్టుకు మరో రూ. 21.53 కోట్ల నిధులు అవసరం. ఈ ప్రాజెక్టు కూడా 25% లోపు పనుల జాబితాలో ఉంది. ఈ రెండు ప్రాజెక్టులు కొనసాగించాలని, వాటి పూర్తికి అవసరమైన నిధులు, సమయం, వనరుల కేటాయింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. నిధుల కేటాయింపు, పనుల వేగవంతం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, ఈ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడతాయి.

జంఝావతి ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టును విజయనగరం జిల్లా కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం వద్ద నాగావళి నదిపై నిర్మించారు. జిల్లాలోని కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, గరుగుబిల్లి, మక్కువ మండలాల్లో 24,640 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది దీని ప్రధాన ఉద్దేశం. 4 టి.ఎం.సి. నీటి నిల్వ దీని సామర్థ్యం. ప్రాజెక్టు పనులు 1976లో రూ. 13.50 కోట్ల అంచనాతో మొదలైనా పూర్తి కాలేదు. దీని నిర్మాణం వల్ల ఒడిశాలో 1,175 ఎకరాల భూమి ముంపునకు గురవుతుంది. సుమారు 250 కుటుంబాలు నిర్వాసితులవుతారు. ఒడిశా ప్రభుత్వం భూమి ఇవ్వడానికి నిరాకరించడంతో సమస్యలు తలెత్తాయి. కాలువ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించకపోవడం వల్ల 2017లో తులసిరామినాయుడువలస, గొల్లవానివలస గ్రామాల రైతులు నిరసనలు చేపట్టి పనులను అడ్డుకున్నారు.

జైకా నిధులతో చేపట్టిన ప్రాజెక్టులు

జైకా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులలో ఆంద్ర, రైవాడ, పెద్ద కలం, వట్టిగడ్డ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ పథకంలో భాగంగా ఉన్నాయి.

ఆంద్ర ప్రాజెక్టును విశాఖపట్నం జిల్లాకు నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడానికి చేపట్టారు. జైకా నిధులతో నిర్మిస్తున్న మధ్యస్థాయి ఈ ప్రాజెక్టుకు రైతుల నుండి భూమి సేకరణ, పరిహార చెల్లింపులో జాప్యం, కాలువల నిర్మాణం, డ్యామ్ ఆధునీకరణలో సాంకేతిక అడ్డంకులు, జైకా నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనపు నిధుల కేటాయింపు ఆలస్యంతో పనుల్లో మందగొడితనం చోటు చేసుకుంది.

రైవాడ ప్రాజెక్టు

రైవాడ రిజర్వాయర్ విశాఖపట్నం జిల్లాలో గోస్తని నదిపై నిర్మితమైంది. 3,960 హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందించడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. పర్యావరణ, అటవీ శాఖల నుండి అనుమతులు పొందడంలో ఆలస్యం, భూసేకరణ, పరిహార సమస్యలపై స్థానిక రైతుల నిరసనలు, కాలువల విస్తరణ, డ్యామ్ రిపేర్లలో సాంకేతిక సమస్యలు ఈ ప్రాజెక్టు పూర్తికాకపోవడానికి ఏర్పడ్డ సమస్యలు.

పెద్ద కలం ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో జైకా నిధులతో చేపట్టారు. సుమారు 2,500 హెక్టార్ల ఆయకట్టుకు నీరందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. జైకా నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనపు నిధుల విడుదలలో ఆలస్యం, స్థానిక రైతుల నుండి భూమి సేకరణలో సమస్యలు, పరిహారం చెల్లింపులో జాప్యం, ప్రాజెక్టు ఆమోదం, టెండర్ ప్రక్రియలలో ఆలస్యం ఈ ప్రాజెక్టు జాప్యానికి కారణాలు.

వట్టిగడ్డ ప్రాజెక్టు వంశధార నదిపై గల ఈ ప్రాజెక్టు ద్వారా 4,000 హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గ్రామీణ ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జైకా సహాయంతో కాలువల నిర్మాణం, డ్యామ్ ఆధునీకరణ జరుగుతున్నాయి. డ్యామ్ ఆధునీకరణ, కాలువల విస్తరణలో సాంకేతిక అడ్డంకులు పర్యావరణ అనుమతులు, భూసేకరణ, జైకా నిధుల విడుదల ఆలస్యం వంటివి దీని జాప్యానికి కారణాలు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

ఆధ్యాత్మికం

పంచ సరోవారాల్లో హిమాలయ పర్వతశ్రేణిలోని మానస సరోవరం ఒకటి. టిబెట్ ప్రాంతంలోని కైలాస పర్వతం దగ్గరలో సముద్రానికి సుమారు 4,590 మీటర్ల ఎత్తులో గల ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తునగల తీయని నీటి సరస్సులలో ఒకటిగా చెబుతారు. దీని పరిధి దాదాపు 90 కిలోమీటర్లు. స్కంద పురాణం, రామాయణ, మహాభారతంలో దీని ప్రస్తావన ఉంది.

మానస యాత్ర-మనోల్లాసం

మానససరోవరాన్ని బ్రహ్మ సరోవరమనీ అంటారు. ఆయన మనసులో నుంచి పుట్టినది కనుక ఆ పేరు వచ్చిందని చెబుతారు. బ్రహ్మదేవుడు ఆది దంపతుల అవసరార్థం దీనిని సృష్టించాడని, భగీరథుడు గంగావరణత కోసం దీని ఒడ్డునే ఘోర తపస్సు చేశాడని ఐతిహ్యం. ఇది హిందూ, బౌద్ధ, జైన మతస్థులకు పవిత్ర తీర్థ స్థలం. బౌద్ధులు దీనిని 'అనోత్తర సరస్సు/అనవతప్త' అని పిలుస్తారు. ఈ సరోవరం ఒడ్డున 'చూ గంప బౌద్ధ రామం' ఉంది. బుద్ధుడి ఉద్భవానికి బీజం ఈ సరోవరం ఒడ్డునే పడిందని బౌద్ధుల నమ్మకం. జైనమత తొలి తీర్థం కరుడు ఆదినాథుడు ఇక్కడే మోక్షం పొందాడని విశ్వాసం. కైలాస పర్వతాన్ని టిబెటన్ భాషలో 'రిన్‌పోచి' అని పిలుస్తారు. ఆ దేశస్థులు ఈ గిరిని అతి పవిత్రంగా పరిగణిస్తూ, ఈ పర్వతంపై పాదం మోపడాన్ని పాపంగా భావిస్తారు. అందుకే వారు మోకాళ్లపై పర్వతాన్ని ఎక్కుతారు. అత్యధిక హిందువులు ఆ పర్వతం చుట్టూ (52 కిలోమీటర్లు) ప్రదక్షిణ చేస్తారు తప్ప పర్వతాన్ని అధిరోహించరు.

కైలాస-మానస సరోవర యాత్ర శారీరకంగా క్లిష్టమైనదైనా ఆధ్యాత్మికంగా అంత్యత విశిష్టమైనదిగా, పవిత్రంగా భావిస్తారు. జీవితంలో ఒకసారైనా మానస సరోవరంలో స్నానం చేయాలని, కైలాసగిరిని దగ్గరగా చూసి ప్రదక్షిణం చేయాలని ప్రజలు, ముఖ్యంగా... హిందూ భక్తులు ఆశిస్తూ ఉంటారు. ఆసియాలోని నాలుగు గొప్ప నదులు - బ్రహ్మపుత్ర, సింధు,కర్నలి, సట్లెజ్‌లకు ఈ సరోవరం జలమే ఆధారం. అంతకుమించి వేదమాత విహరించే స్థలం కనుక, ఈ సరస్సులోని నీరు సేవించిన వారికి నేరుగా కైలాస ప్రాప్తి కలుగుతుందని, ఇక్కడి స్నానం వల్ల నూరు జన్మాల పాపాలు పరిహారమవుతాయని విశ్వాసం. వేదాధ్యయనం చేయ(లే)కపోయినా, శాస్త్రాలను ఆచరించలేక పోయినా ఇక్కడ స్నానమాడి, జలాన్ని తీర్థంలా సేవిస్తేనే జన్మ ధన్యమన్నది నమ్మకం. అందానికి ప్రతిరూపాలు హంసలు ఈ సరోవరంలో విహరించేవని హిందువుల నమ్మకం. ఈ ప్రాంతంలో తెల్లవారు జాము రెండున్నర నుంచి రెండు గంటలపాటు ఆకాశంలో విచిత్రమైన కాంతి కనిపిస్తుంది. దీనిని చూచేందుకు యాత్రికులు ఆసక్తి కనబరుస్తుంటారు. ఆ సమయంలో దేవతలు స్నానం చేయటానికి అక్కడికి రావడమే ఆ కాంతికి కారణమని భక్తుల నమ్మకం.

కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏటా జూన్-సెప్టెంబర్ మధ్య కాలంలో 23 నుంచి 25 రోజుల పాటు కైలాస్ మానస సరోవర యాత్ర నిర్వహిస్తుంది. కోవిడ్, ఇతర రాజకీయ కారణంగా ఆరేళ్లుగా యాత్ర నిలిచిపోయింది. 1950 దశకం వరకు భారతీయుల కైలాస సందర్శనం సాఫీగానే సాగింది. 1950లో చైనా టిబెట్‌ని ఆక్రమించుకోవడం, భారత్, చైనాల మధ్య కొన్ని వివాదాలతో పర్యటన కష్టతరమైంది. చైనా ప్రభుత్వం 1954లో కైలాస పర్వత సందర్శనాన్ని భారతీయ యాత్రికులకు అనుమతిని నిరాకరించింది. అయినా, కొందరు ఔత్సాహికులు నేపాల్ చేరుకొని అక్కడి నుంచి రహస్యంగా కైలాసగిరి సందర్శనకు వెళ్లేవారు. ముఖ్యంగా 1959-1978 మధ్యకాలంలో ఆ గిరి సందర్శనకు ఎవరికీ అనుమతి లేదు. ఆ తరువాత నుంచే భారత ప్రభుత్వం ద్వారా వెళ్లేవారిని పరిమిత సంఖ్యలో అనుమతించేవారు. అతి తక్కువ మందిని అనుమతించటం కూడా ఈ యాత్రకు అదనపు ఆకర్షణగా మారింది. 1990 తర్వాత టిబెట్ పట్ల చైనా కఠినవైఖరి అవలంబించినా, మరోవంక యాత్రికులను అనుమతించటం వల్ల కలిగే ప్రయోజనాలను చైనా గుర్తించింది. 1995 తర్వాత ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు పథకాలు సిద్ధం చేయటం మొదలుపెట్టింది. 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా, ఆ తర్వాత లద్దాకు తూర్పునగల గాల్వాన్ లోయలోని వాస్తవాధీన రేఖ వెంట భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో యాత్ర పునఃప్రారంభం కాలేదు. ఇటీవల రక్షణ మంత్రి చొరవతో యాత్రకు మార్గం సుగమమైంది.

ప్రపంచంలో అత్యంత కఠినమైన యాత్రలలో కైలాస యాత్ర ఒకటి. ప్రకృతి రమణీయతతో పాటు ప్రమాదాలు పొంచి ఉన్నందున అప్రమత్తత అవసరం. వేల అడుగుల ఎత్తు నుంచి జారిపడే జలపాతాలు, చుట్టూ పెట్టని కోటల్లా కనిపించే పర్వతాలు, అడుగు జారితే... ఊహించేందుకే భీతి గొలిపే లోయలు. మార్గ మధ్యంలో అత్యంత సవాల్‌తో కూడిన సుమారు 45 కిలోమీటర్ల దూరాన్ని ట్రెక్కింగ్ చేస్తూ అధిగమించవలసి ఉంటుంది. అయినప్పటికీ కష్ట నష్టాలకు ఓర్చి మన దేశస్థులు తరతరాలుగా ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారనేందుకు ఆధారాలు ఉన్నాయి. అప్పట్లో ఈ యాత్రకు ఒకే మార్గం ఉండేది. అక్కడికి వెళ్లి రావడానికి కనీసం ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పట్టేది. కాలానుగుణంగా, యాత్రికుల అసరాల మేరకు హెలికాప్టర్ సర్వీసు ప్రారంభమయింది. దీనితో కైలాస పర్వతం సందర్శించటానికి రెండు మార్గాలు ఏర్పడినట్లయింది. అయితే ఈ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు అటుఇటుగా ఉంటాయి. ఎండవానలకు నియమిత వేళలంటూ ఉండవు. కొన్నిసార్లు విపరీతమైన మంచు కురుస్తూ, కొన్నాళ్ల పాటు సూర్యకాంతి ఉండదు. అటువంటి పరిస్థితుల్లో హెలికాప్టర్ ప్రయాణం ప్రమాదకరమని అంటారు.

మానస సరోవరం సందర్శన సంకల్పం మంచిదే కానీ, అక్కడి వాతావరణం తట్టుకునేలా శారీరక శక్తి అవసరం. ఈ యాత్ర చేయదలచిన వారు, బయలుదేరడానికి కొంత కాలం ముందు నుంచి రోజుకు రెండు పూటలు నడక, శ్వాసకు సంబంధించిన వ్యాయామం, యోగా అభ్యాసం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience

Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com Ph: +91 94404 45775

40+ Years of Oncology Expertise
Over 7,00,000 Patients Treated
75,000 Successful Surgeries
99% Success Rate

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

SERVICES

SURGICAL SPECIALTIES:
- Anaesthesiology
- Breast Surgery
- Bone & Soft Tissue Tumors
- Gynaecology & Gynaec Oncology
- Head & Neck Oncology
- Minimal Access Surgery
- Neurosurgery
- Plastic & Reconstructive Surgery
- Surgical Oncology
- Thoracic Oncology
- Transplant Surgery
- Urology, Andrology & Endo Urology
- Vascular Surgery

MEDICAL SPECIALTIES:
- Bone Marrow Transplant
- Cardiology
- Chest Medicine
- Endocrinology
- Gastroenterology
- Hematology & Hemato Oncology
- Internal Medicine
- Intensive Care
- Medical Genetics
- Medical Oncology
- Nephrology & Dialysis
- Neurology
- Orthopaedic & Rheumatology

Book Your Consultation Now +91 9440445775 | **We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries**

We Expertise in Treating All Cancers **Expert Treatment At Affordable Prices**

SCAN ME

అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
డా॥ జి. సూర్యనారాయణ రాజు
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్

ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
డా॥ గెంటే. విక్రమ్ కుమార్
MBBS, MD ఇమ్యునో- హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
డా॥ రమణి GSV
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి నెల మొదటి ఆదివారం

ప్రతి నెల రెండవ ఆదివారం

ఈ బిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి కాన్సర్, అండాశయ కాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ కాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసకలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

అభినవ్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ఉదయం
గం॥ 10:30ల నుండి
గం॥ 2:00ల వరకు

లోటస్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు హాస్పిటల్: 9440445775, సీత: 9618161032 అచ్చయ్య: 9398573243

శంకర నుంచి కాలడి నుంచి

కేరళలో చిక్కని ఆకుపచ్చని రంగును పులుముకున్న ఉప్పు కయ్యల నుంచి మంచును ఒంటినిండా కప్పుకొని నిగూఢంగా, నిటారుగా నిలబడి ఉన్న కశ్మీర్ పర్వత శిఖరాల వరకు నేను చేసిన యాత్ర కేవలం నా దేహంతో చేసినదికాదు. అది సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడానికి, ఆది శంకరాచార్యుని అద్వైత వేదాంత తత్వాన్ని యావత్ భారతావనికి తెలియజేయడానికి మేధోపరమైన, ఆధ్యాత్మికమైన ఆలోచనలతో సాగించిన ఓ దిగ్విజయ యాత్ర జతిన్ లాల్ యాత్రానుభవం.

ఆది శంకరాచార్యుడు జన్మించిన పవిత్ర కాలడి పట్టణంపై భానుడు తన తొలి లేలేత కిరణాలతో వెలుగులు వెదజల్లుతున్న సమయాన నా మోటారు సైకిల్ పక్కన నిలబడి ఉన్నాను. మెరిసిపోతున్న ఆకాశాన్ని తాకుతున్నట్టుగా త్రివర్ణపతాకం రెపరెపలాడుతున్నది. విస్తారమైన ఆధ్యాత్మిక మహత్తును సంతరించుకున్న కాలడి నిత్యమూ స్ఫూర్తిని ఇచ్చే ఒక మూలాధారంగా తన సర్వస్వాన్ని ప్రకటించుకుంటున్నది. అయితే ఆ రోజున ఆ పవిత్రమైన పట్టణం భూమిపై తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నది. ఆదిగురువు ఆవిర్భవించిన ఆ నేల భౌగోళిక సరిహద్దులను చెరిపేసి, భావజాలపు అడ్డుగోడలను నేలకూల్చే యాత్రకు నాంది పలికే చిరస్మరణీయమైన విశేష స్థలంగా మారింది. నా పేరు జతిన్ లాల్. యాత్ర కోర్ కమిటీ సభ్యుడ్ని. చలో ఎల్‌వోసీ (నియంత్రణ రేఖ) మూవ్‌మెంట్‌గా పేరొందిన ఒక చరిత్రాత్మకమైన మిషన్‌లో భాగమైనందుకు గర్విస్తున్నాను. ఇది దక్షిణ భారతదేశపు హృదయం నుంచి ఉత్తర భారతదేశపు సమున్నత శిఖరాల దాకా సాగించే ఒక యాత్ర. ఇది దేహంతో ఎంతో దూరం చేసే ప్రయాణం మాత్రమే కాదు. ఇది నాలో నిద్రాణావస్థను మేలుకొలిపే యాత్ర. మేం ఆయుధాలతో గొడవకు దిగడంలేదు. బదులుగా మా హృదయాల్లో రగులుతున్న ఆధ్యాత్మిక జ్వాలతో సరిహద్దులకు పయనమయ్యాం. భారతీయ పురాతన జ్ఞానపీఠమైన శారదా పీఠాన్ని తిరిగి మనది చేసుకోవాలనే ఆశను మా భుజాలపైకి ఎత్తుకున్నాం. ఆ మహోన్నతమైన పీఠం భౌగోళికంగా ఏర్పడిన హద్దులతో దశాబ్దాల క్రితమే భారతీయ గడ్డకు దూరమైపోయింది. మాజీ సైనిక అధికారి, ఆధ్యాత్మిక గురువు, నిజమైన దేశభక్తుడు కెప్టెన్ రామానంద్ చలో ఎల్‌వోసీ బృందం చేపట్టిన ఈ చరిత్రాత్మక ఉద్యమం వెనుక చోదకశక్తిగా నిలిచారు. దేశభక్తి, ఆధ్యాత్మిక స్ఫూర్తి మిళితమైన ఈ యాత్రకు ఒక ఉత్ప్రేరకంగా పనిచేశారు. యావత్ దేశం పెనువిషాదంతో విలవిలాడిపోతున్న వేళ ఆయన సంప్రదాయ ఆందోళన కార్యక్రమాలను, ప్రదర్శనలను చేపట్టలేదు. ధర్మాన్ని మూలాధారంగా చేసుకొని చర్యకు ఉపక్రమించారు. "చలో ఎల్‌వోసీ" అనే భావన ఒక కమిటీ గదిలోనో ఒక ఎయిర్ కండిషన్డ్ కార్యాలయం లోనో పురుడుపోసుకున్నది కాదు. పెహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగిన తర్వాత సగటు భారతీయుడి అంతరాంతరాల నుంచి ఉబికివచ్చిన వ్యధ, బాధ ఫేస్‌బుక్‌లో రాసుకున్న ఒక పోస్టులా మారింది. చలో ఎల్‌వోసీ ఆ పోస్టు నుంచి పుట్టుకొచ్చిందే. కాలడి నుంచి ఎల్‌వోసీ దాకా వేల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించడానికి మోటార్ సైకిళ్ల యాత్ర మొదలైంది. అది శస్త్రాలకు బదులుగా సంకల్పాన్ని భుజానికి ఎత్తుకొని ముందుకు సాగింది.

యాత్రకు అంతరాత్మ పిలుపు

యాత్రలో నేను పాల్గొనడమనేది ముందుగా అనుకున్నది కాదు ఎవరో ఒత్తిడి చేస్తే జరిగింది కాదు. అలా చేయాలని నా అంతరాత్మ నాకు చెప్పింది. ఆదిశంకరాచార్యుల బోధనలు, స్వామి వివేకానంద విప్లవాత్మక దృక్కోణం, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్‌జీ జాతీయవాద స్ఫూర్తి భారత్ పట్ల నన్ను నిత్యం కర్తవ్యోన్ముఖున్ని చేస్తున్నాయి. సాధువులు, యోధులు, తపస్సంపన్నుల గాథలు వింటూ పెరిగిన నేను నాకున్న పరిధిలో వారి అడుగుజాడల్లో నడవాలని తహతహలాడుతుండేవాడిని. చలో ఎల్‌వోసీ ఉద్యమం నా కలను నిజం చేయడంలో ఒక ఉత్ప్రేరకంగా పనిచేసింది.

శారదా పీఠం: సరిహద్దు వెంబడి భారతీయ ఆత్మ

ఈ యాత్ర నిజమైన పరమార్థం తెలుసుకోవాలంటే శారదా పీఠం ప్రాముఖ్యతను అవగతం చేసుకోవడం చాలా ముఖ్యం. శారదా పీఠం ఒకప్పుడు నలంద, తక్షశిలతో పాటుగా భారతీయ పురాతన విద్యకు కీలకమైన విద్యాసంస్థగా ఉండేది. ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్-పీవోకేలో ఉంది. వేద విద్యకు, సంస్కృత సాహిత్యానికి, ఆధ్యాత్మిక సాధనలకు విద్యాలయంగా విలసిల్లింది. సాక్షాత్తూ ఆది శంకరాచార్యుడు తన దిగ్విజయ యాత్రలో భాగంగా ఈ పీఠాన్ని సందర్శించారు. శారదా పీఠం భారతీయ యాత్రికులకు దూరంగా, విదేశీయుల నియంత్రణలో తన ప్రాభావాన్ని కోల్పోతూ మౌన విద్యాలయంగా మిగిలిపోయింది. అయితే మన వరకు వచ్చేసరికి శారదా పీఠం భారతదేశపు ఆధ్యాత్మిక వారసత్వానికి సంకేతంగా ఉంది. కెప్టెన్ రామానంద్‌కు, ఆయనతో చేరిన వారికి శారదా పీఠం భారతీయ మేధస్సుకు ప్రతిరూపంగా కనిపిస్తోంది. శారదా పీఠానికి ఆత్మ కైలాసమైతే కీలకమైన శక్తిగా కాశీ ఉంది. చలో ఎల్‌వోసీ ఉద్యమం ఆదిశంకరాచార్యుడు జన్మించిన కాలడి నుంచి ఆధ్యాత్మిక స్ఫూర్తిని పొందింది.

శారద వరకు: కశ్మీర్ యాత్ర

యాత్రను ఇక్కడ నుంచి మొదలుపెట్టాలని తీసుకున్న నిర్ణయం ఏదో కాకతాళీయంగా జరిగింది కాదు. ఆధ్యాత్మిక సారాన్ని వంచడం కోసమని ఆదిశంకరాచార్య కాలడి నుంచే భారతదేశ యాత్ర చేపట్టారు. చలో ఎల్‌వోసీ యాత్రను అన్ని విధాలుగానూ చూసినప్పుడు అప్పటి సనాతన సంకల్పానికి ఒక కొనసాగింపుగా మారింది.

యాత్ర మొదలుపెట్టడానికి ముందు కాలడిలో మహనీయులైన ఆచార్యుల, వేదపండితుల ఆశీస్సులను తీసుకున్నాము. యాత్రలో మేం కూడా తీసుకొని వెళ్లిన త్రివర్ణపతాకం ఒక పతాకంగా మాత్రమే కాకుండా నిజరూపం దాల్చిన భరతమాతను ప్రతిబింబించింది. నా తలకు కాషాయ వస్త్రాన్ని ధరించాను. త్రివర్ణపతాకానికి శిరసు వంచి నమస్కరించాను. మోటార్ సైకిల్‌ను అధిరోహించాను. ఇంజిన్ ఆన్ చేశాను. నాతో పాటుగా యాత్రలో సాధువులు, విద్యార్థులు, మీడియా నిపుణులు, మోటార్ సైకిల్ ఔత్సాహికులు, వైద్య నిపుణులు, పదవీవిరమణ చేసిన సైనికులు, ఒక్కసారి కూడా సొంత ఊరు దాటని యువతీయువకులు ఉన్నారు.

మోటారుసైకిళ్లు ముందుకు సాగుతుండగా మాలో ఒక సమష్టి స్ఫూర్తి ఊపిరి పోసుకుంది. కాలడిలో ఇరుకైన వీధులు 'భారత్ మాతా కీ జై', 'జై శారదా పీఠ్' నినాదాలతో ప్రతిధ్వనించాయి. వృద్ధులైన మాతృమూర్తులు ఆనందబాష్పాలతో మమ్మల్ని ఆశీర్వదించారు. పిల్లలు మా వాహనాలతో పాటుగా పరుగులు తీశారు. మాకు ముక్కూ ముఖం తెలియనివారు సైతం జాతీయ పతాకాన్ని రెపరెపలాడించడం ద్వారా మా యాత్రకు ఊతమిచ్చారు. మొత్తమ్మీద అది ఒక ఆరంభానికి ఎక్కువగానూ, ఒక పవిత్రమైన ఊరేగింపు నకు తక్కువగాను మారిపోయింది.

దారి పొడుగునా సమస్యలను మరపించిన సౌభ్రాతృత్వం

కాలడి నుంచి కశ్మీర్ దాకా సాగిన యాత్రా మార్గం కఠినమైన సవాళ్లతో నిండినది. ఎనిమిది రాష్ట్రాల గుండా 3,500 కి.మీ.లకు పైగా సాగిన మా యాత్రలో విపత్కరమైన వాతావరణ పరిస్థితులను, మెకానికల్ సమస్యలను, భౌతికంగా నిస్సత్తువ లాంటి వాటిని మేం ఎదుర్కొన్నాం. మా యాత్ర వెనుక ఉద్దేశాన్ని తెలుసుకోవడంలో విఫలమైన వారు మమ్మల్ని నిరసిస్తున్నట్టుగా చూసేవారు. అలాగని మా పట్ల ఆత్మీయానురాగాలను పంచిన వారికి కొదవ లేదు. తమిళనాడులో ఒక కుటుంబం మేం సేదతీరడానికి సాయపడింది. ఆ కుటుంబ సభ్యులు మాకు ప్రసాదాన్ని, టీని ఇచ్చారు. మహారాష్ట్రలో ఒక మెకానిక్ మా మోటార్ సైకిల్‌కు మరమ్మతు చేసినందుకు డబ్బులు తీసుకోవడానికి నిరాకరించాడు. అదేమంటే "భారతమాత కోసం యాత్ర చేపట్టిన మీ నుంచి నేను డబ్బులు తీసుకోను" అని అన్నాడు. మధ్యప్రదేశ్‌లో బడి పిల్లలు మాకు ఆతిథ్యమిచ్చారు. స్వేచ్ఛకు సంబంధించిన గీతాలను ఆలపించారు. ఢిల్లీలో మాజీ సైనికులు, జాతీయవాద నేతలు మమ్మల్ని గౌరవించారు. మరీ ముఖ్యంగా కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ నుంచి మాకు లభించిన మద్దతు మాటలకు అందనిది. మా యాత్ర ఉద్దేశాన్ని గుర్తించారు. మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారు.

మా యాత్ర సాగే మార్గంలోని కీలకమైన ప్రాంతాల్లో సంస్థాగతమైన, భావోద్వేగపూరితమైన మద్దతును మేం పొందడంలో ముఖ్యమైన పాత్రను పోషించారు. ఇక్కడ ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల సేవానిరతిని ప్రధానంగా ప్రస్తావించాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా మా యాత్ర సాగుతున్న మార్గంలో ఆహారం, పెట్రోల్, ప్రథమ చికిత్సకు సంబంధించినవాటితో సిద్ధంగా నిలబడి ఉండేవారు. సేవయే ధర్మం అనే భావనకు నిదర్శనంగా నిలిచారు. కంటికి కనిపించని వారి ఆపన్నహస్తాలు మా ఉద్యమం ఎలాంటి ఆటంకాలు లేకుండా, ఎక్కడా ఆగకుండా సాగిపోవడంలో ఆదుకున్నాయి. మా యాత్రలో ప్రతీ మజిలీలోనూ మేం చిన్నపాటి కార్యక్రమాలను నిర్వహించాం. వాటిలో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, అవగాహన సదస్సులు ఉన్నాయి. చాలా మందికి శారదాపీఠం గురించి తెలియనప్పటికీ భారత్‌లో విస్మరణకు గురైన దేవాలయాలు, జ్ఞాన చౌర్యం, బీటలు పడిపోయిన ఐక్యత గురించి మేం మాట్లాడినప్పుడు వారంతా ఎంతో ఆసక్తిగా విన్నారు. మేం ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా లేకుంటే ఒక సామాజిక వర్గానికి వ్యతిరేకంగా మా యాత్రను చేపట్టలేదు. భారత్ కోసం, భారత్ స్మృతుల కోసం, భారత్ భవిష్యత్తు కోసమే మా ఈ ఉద్యమానికి నాంది పలికాము. త్రివర్ణ పతాకాన్ని చేబూని శ్రీనగర్‌లోకి ప్రవేశించిన మా యాత్రా బృందానికి భద్రతా సిబ్బంది, పౌరులు, విద్యార్థులు స్వాగతం పలికారు. ఇతరులు మావైపు ఆసక్తిగా చూశారు. నియంత్రణ రేఖకు దగ్గర్లోని ఒక సమున్నత స్థానం వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేశాము. అమరులైన జవాన్ల గౌరవార్థం కొద్దిసేపు మౌనం పాటించాం. కంటికి కనిపించని అడ్డంకి ఏదో దూరం చేసినట్టుగా శారదా పీఠాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశాము. మహర్షులు, సాధువులు, వేద పండితులు అడుగిడిన అక్కడి సమున్నత శిఖరాలను చూసి ఆధ్యాత్మిక అనుభూతికి లోనయ్యాను. వారు రచించిన కావ్యాలు, ఇతిహాసాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు శిఖరాల అంచున చేరి ప్రపంచానికి జ్ఞానాన్ని పంచుతున్నట్టుగా నాకు తోచింది. ఐక్యత, విముక్తి కోసమని వారు చేస్తున్న మంత్రోచ్చారణతో పర్వత శ్రేణులు ప్రతిధ్వనించిపోయాయి. అక్కడ వీస్తున్న గాలి భక్తి భావనను మోసుకొచ్చింది. చరిత్ర తాలూకు ప్రతిధ్వనులతో భూమి కంపించింది. సరిగ్గా ఆ క్షణంలో శారదా పీఠం నా ముంగిట సాక్షాత్కారించిన భావనతో నన్ను నేను మరిచిపోయాను. ఒక మోటార్ సైకిల్ రైడర్‌గా యాత్రను ప్రారంభించిన నేను భారత్ ఆధ్యాత్మిక వెన్నెముకను పునరుద్ధరించడానికి, విస్మరించిన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తు చేసేందుకు, సనాతన ధర్మం దిశగా యువతకు స్ఫూర్తిని ఇవ్వడానికి ఉద్దేశించిన ఒక మహత్తరమైన కార్యక్రమానికి ప్రతినిధిగా తిరిగి వచ్చాను. శారదాపీఠం ప్రస్తుతానికి మనం దృష్టికి అందనంత దూరంలో ఉండిపోయినప్పటికీ చదువుల తల్లి శారదామాత ప్రసాదించిన జ్ఞానం, సమైక్యతాశక్తి, భరతమాత స్ఫూర్తి వేలాదిగా హృదయాలను మేల్కొలిపింది.

మనం ఒక పీఠాన్ని మనదిగా చేసుకోకపోయినప్పటికీ ఒక లోతైన సత్యాన్ని పునరుద్ధరించాము.

మనం ఒక పోరాటం చేయడానికి బదులుగా ఉదాసీనతను ప్రతిఘటించాము. చలో ఎల్‌వోసీ ఉద్యమం ఇక్కడితో ముగిసిపోలేదు సరికదా అది ఒక బాధ్యతాయుతమైన నాగరిక ప్రపంచంలో ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. నేను కాలడిలో సారవంతమైన నేల నుంచి కశ్మీర్ పవనాల దాకా భరతమాత సారాన్ని నా హృదయంలో మోసుకొని వెళ్లాను. బదులుగా ఆమె నాకు దారిపొడుగునా అడుగడుగునా మార్గదర్శనం చేసింది.

జై హింద్. జై శారదాపీఠం. భారత్‌మాతా కీ జై.

–'ఆర్గనైజర్' నుంచి

భారత నౌకాదళంలో సీనియర్ అధికారిణులు. శత్రుసేనల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, సముద్ర మార్గంవైపే ఎప్పుడూ చూపు సారించి ఉంచే దళ యుద్ధ విమానాలకు వారే సారథులు! విమానాలతో పాటు హెలికాప్టర్లకూ వారే పైలట్లు! అంటే, మహిళా ఫైటర్లు. భారత నావికా బృందం, అందులో సంగ్రామ విమాన విభాగం. మరెంతో వన్నె తెచ్చేలా-ఆ లోహ విహంగాలను వనితలే నడిపించడం.ఇవన్నీ స్త్రీ శక్తిని వినువీధిన ప్రత్యక్షం చేస్తున్నాయి. ఆ శక్తియుక్తులు కలగలసి తళుక్కున మెరుస్తోంది 'ఆస్థా'. దళంలో చేరినపుడు ఈమె వయసు 23! ఆమెకు విశాఖ, దుండిగల్‌తోపాటు ఉత్తరప్రదేశ్, కేరళలతో ఎంతెంతో అనుబంధం. దేశ రాజధాని నగరాన ఇదే పేరు ధగధగ. ఆస్థా... ది గ్రేటెస్ట్.

విమాన పోరాట

భారత రక్షణ, భద్రతలన్నీ సేనల బాధ్యతలు. ముఖ్యంగా సరిహద్దు ప్రదేశాల్లో. అందులోనూ సముద్రపరంగా అత్యంత కీలక కర్తవ్యం. తీరప్రాంత పరిరక్షణపైనే నేవీ దృష్టి కేంద్రీకృతం. ఇండియన్ నేవీది అపార పరాక్రమం. అరవై లక్షలకు మించిన సిబ్బంది. రాశి, వాసిలో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. ఇండియన్ నేవల్ షిప్స్ (ఐఎస్ఎస్)ది చెదరని ముద్ర. త్రివిధ దళాల్లో తనదైన ప్రత్యేకత నిండిన నావికాదళం పేరు చెప్పగానే 1961,1965, 1971 నాటి సంఘటనలు మన కళ్లముందు మెరుస్తాయి.

ఆపరేషన్ విజయ్. మన సముద్ర ద్వీప ప్రాంతంలోని నౌకల మీద పోర్చుగీస్ సైన్యం దాడిని మెరుపువేగంతో తిప్పికొట్టడం. పాకిస్థాన్ జలాంతర్గామిని ధ్వంసం చేసి, సముద్ర జలాల్లో ముంచేసిన చరిత్రాత్మక ఘట్టం. ది గ్రేట్ ఐఎన్ఎస్ రాజపుత్. అలాగే నిర్ఘాట్, నిపత్ ఐఎన్ఎస్‌లు కూడా. ఇవన్నీ పాక్ సేనను నిలువరించాయి. భారత్-పాక్ సంగ్రామంలో పేరొందిన ఐఎన్ఎస్ విక్రాంత్ ఉండనే ఉంది. ఐఎన్ఎస్ ఢిల్లీ, గోదావరి, తల్వార్, తదితరాలు యుద్ధ నౌకలది శత్రు వ్యూహ విధ్వంసమే లక్ష్యం. నదుల పేర్లతో ఉన్న మరికొన్ని - ఐఎన్ఎస్ గంగ, గోమతి.

సింధుఘోష్ వంటి పేరు పొందిన జలాంతార్గాములు (సబ్‌మెరైన్స్) మనకున్నాయి. బ్రహ్మోస్ తరహా ఆయుధ సంపత్తి సరేసరి. సాగరిక, ఇంకెన్నో అగ్ని క్షిపణులు, పృథ్వీ క్షిపణులూ ఉన్నాయి మనకు. రాకెట్ లాంచర్ల బలం అండదండగా ఉంటోంది. అడ్మిరల్, వైస్, రీర్, కమ్మొడోర్, లెఫ్టినెంట్ కమాండర్ల వ్యవస్థలు. నౌకాదళంలోని యుద్ధ విమానాలకు సంబంధించి - ఫైటర్ పైలట్లది విలక్షణ పాత్ర.

మరి, మన నేవీ ఏవియేషన్‌లో అటువంటి పైలట్ల మహిళల్లో తొలి స్థానం ఎవరిదీ అంటే... ఆస్థాదే! ఆమె ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్ (మీరట్)లో ఇంజినీరింగ్ అభ్యసించారు. షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా నౌకాదళంలో ప్రవేశించించారు. ఆ 'కమిషన్' ఒక నియామక విధానం. దీనితో నియమిత కాలం పనిచేసే అవకాశం ఉంటుంది. శాశ్వత కమిషన్ సైతం ఉంది. ఆ విధంగా సైన్యంలో కొనసాగవచ్చు. దీక్షా దక్షతలు బట్టి పొడిగింపు వర్తిస్తుంటుంది. నాయకత్వ నైపుణ్యమే ఇక్కడ ప్రధానాంశం.

మూడేళ్ల క్రితం మనం 'మిలాన్' నిర్వహించాం. మిత్రదేశాలతో కలిసి శక్తి ప్రదర్శన. సముద్రంలో నౌక వెళ్తుంటే, పై నుంచి హెలికాప్టర్ దిగడం, ఒక నౌక నుంచి మరో చోటకి వయనించడం, జలాంతర్గాములను ఎదిరించి నిలవడం.... ఆకట్టుకొనే విన్యాసాలు!

తాజాగా మరి రెండు నౌకలు నేవీలోకి రంగ ప్రవేశం. అవి నిస్తార్, నిపుణ్. ఇవి జలాంతర్గాములకు సహకారం అందిస్తాయి. సాంకేతికత నానాటికీ విస్తరిస్తూ, సరికొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో నారీమణుల సమధికోత్సాహం ఎన్నెన్నో ఆశలు రేకెత్తిస్తోంది.

గర్జించుగాక! రంగత్తరంగాబ్ధి సంఘటితోద్భటమ్ము నౌకాదళమ్ము
విజృంభించుగాక! దోర్వీర్య విక్రమకనద్ధాకధాత్రీ తలమ్ము సైనిక బలమ్ము
జ్వలియించుగాక! శుంభద్వేగనచలద్ధశ దిశాంచలము ఆయుధ శతము
వ్యాపించుగాక! దివ్యద్వియద్వీథి సంభ్రమణోజ్వలమ్ము విమాన బలము!
ధరణీతలి దద్దరిల్ల భరతభూమి జృంభించును!
యుద్ధ సిద్ధమై శత్రు వ్యూహమ్ములు ఛేదించును!
మహాప్రళయె ఝంఝానిల మథిత వార్ధులుప్పొంగును
శీతనగమ్ముపై త్రివర్ణకేతనము శోభిల్లును!
చతుస్సింహ ముద్రాంకిత జయపతాక రాజిల్లును!

అనేలా అతివ పటిమ విరాజిల్లుతోంది. నౌకాదళ యుద్ధ విమానాల ప్రథమ చోదకురాలిగా ఆస్థా ఒక రికార్డునే సృష్టిస్తోంది.

యోధ ఆస్థా

ఆమెది సాధారణ కుటుంబం. ఆమెలోని పోరాటస్ఫూర్తి అసాధారణం. భారత సైన్యంలో చేరాలన్నది తొలి నుంచీ ప్రగాఢ ఆశయం. నిజానికి ఆమె కుటుంబంలో మరెవ్వరూ సైనిక దళాల్లో లేరు. జాతీయతా దీప్తి తనకు సహజ సిద్ధంగా లభించింది. ఆమె ఆలోచనలన్నీ దేశసేవ చుట్టూ తిరుగుతుండేవి.

ఉత్తరప్రదేశ్‌లో ఇంజినీరింగ్ అయ్యాక, కేరళలోని ఎజిమల ప్రాంతంలోనికి వెళ్లి, ఇండియన్ నావల్ అకాడమీలో చేరారు.అనంతరం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ పొందారు. ఒక తరహా విమానాన్ని సమర్థంగా నడిపి ఉన్నత స్థాయి అధికార బృందాల దృష్టిలో పడింది. ఆమె నిబద్ధత వారి ప్రశంసలందుకున్నారు.

మిలిటరీ ఏవియేటర్లు అంటేనే మెరుపు వేగానికి ఉదాహరణలు. అసలు ఏవియేషన్ అనేది సైనిక విమానాలతో సాగించే పయనం. విమానాల్లో ఎన్నో విధాలు ఉంటాయి. యుద్ధ విమానాలతోపాటు రవాణా వాహకాలు, బాంబర్లు, ఆ కోవలోనే హెలికాప్టర్లతో సాగించే విన్యాస కృత్యాలు. వైమానిక దాడులు చేయాలి. గాలిలో పోరాటాలు జరపాలి. ఇతరత్రా సైనిక కార్యకలాపాలు నిర్వర్తించాలి. ప్రత్యర్థి విమానాల్ని ఎదుర్కోవాలి. భూమిపైన లక్ష్యాలు ఛేదించడానికి బాంబర్లగానూ వ్యవహరించాలి. అవసర సమయాల్లో సైనికుల తరలింపు అంతా ఆ విమానాల్లోనే. ఆయుధాలు, సాధనాలు, పరికరాలను రవాణా చేయడంలో పూర్తి అప్రమత్తత వహించాలి. దాడులు, నిఘాలు, రవాణాలు, అత్యవసర సందర్భాల్లో ప్రయోగాల పరంపరలు! ప్రతి నిమిషం సాహసపూరితం. ఉత్కంఠభరితం. క్షణాల్లో నిర్ణయాలు తీసుకొని, మరుక్షణం అమలు చేయాలి. ఎదురయ్యే అవరోధాలను నిలువరించాలి. ఈ నైపుణ్యాలన్నిటిని అందిపుచ్చుకొన్న ఆస్థా తన కర్తవ్యపాలనలో రాటు తేలారు.

విశాఖ ఉంది ఐఎన్ఎస్ డేగా! ఇది భారత నౌకాదళానికి చెందిన వైమానిక కేంద్రం. తూర్పు తీరంలో ఉక్కు కవచంలా ఉంటోంది. అదీ విమానాశ్రయానికి సమీపంలో. మూడున్నర దశాబ్దాలనాడే ఏర్పాటైంది. మొదట్లో నాలుగు హెలీప్యాడ్‌లు ఉండేవి. ఎయిర్‌ఫీల్డ్‌కు ఆనుకుని సదుపాయాలు విస్తృతమయ్యాయి. ఈ ఎయిర్‌స్టేషన్ పేరు 'డేగ' అయింది. తీక్షణమైన చూపు. రెప్పపాటులోనే ధాటి చూపగల నేర్పు. అంతకు మించిన ఓర్పు. శత్రువుల్ని మట్టి కరిపించగల సత్తా. మిగ్-29 ఫైటర్ జెట్‌లతోపాటు అనేక విమానాల స్థావరం- విశాఖ డేగ. తమిళనాడులో రజాలి, పరందు ఉన్నట్లుగానే, తెలుగునాట. ఈ డేగకన్ను. సాగరనగరం విశాఖలో త్రివిధ దళాల కేంద్ర స్థావరం. ఇక్కడే ఆ మధ్య 'అరిఘాత్' రంగ ప్రవేశం చేసింది. అరి అంటే శత్రువు. వెన్నులో వణుకు పుట్టించేదన్నమాట. అటు తర్వాత స్టార్-ఎస్ 4 అణుజలాంతర్గామి. తయారైంది అంతా స్వదేశీ పరిజ్ఞానంతోనే. ఇదే డిఫెన్స్ కేంద్రంలో 'థియేటర్ లెవల్ కమాండ్' ఏర్పాటు కావాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.

పదాతి, నావికా, వైమానిక దళాలు మూడూ ఒక దగ్గరే ఉండి ఉమ్మడి 'ఆపరేషన్' నిర్వహించాలన్నది ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ఇటువంటి ఆశావహ పరిణామాల నడుమ జెట్ ట్రైనర్‌గా అనుభవం గడించిన ఆస్థా అనతికాలంలోనే నేవల్ ఏవియేటరుగా ప్రత్యేకత సంతరించుకున్నారు. వింగ్స్ ఆఫ్ గోల్డ్ పురస్కారాన్ని ఈ మధ్య అందుకున్నప్పుడు పులకించిందామె. ఉన్నతాధికారులు కితాబు ఇచ్చినట్లు; ఆమె చేరికతో, మహిళా ఫైటర్ పైలట్ కావడంతో మొత్తం భారతీయ నావికాదళంలోనే స్త్రీ మూర్తులపరంగా నూతన శకం మొదలైంది.

ఏ రఫేల్ యుద్ధ విమానాన్నో ఆస్థా నడిపితే? మిగ్-29 కె వంటి విమానానికి సారథ్యం వహిస్తేనో? నారీ నాదం అంతటా మారు మోగు తుంది. మహిళా పైలట్ల గురించిన పుస్తకం పేరు- వింగ్స్ ఆఫ్ గోల్డ్. ఆ పేరుతో గల పురస్కారం ఏవియేటర్‌గా ఆస్థాకు దక్కడం నిశ్చయంగా జయజయరావం!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

బంగారం విషయంలో

ఈ ఏడాది మార్చి 31 నాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఆర్‌బీఐ నిర్వహిస్తున్న మొత్తం బంగారం 879.58 మెట్రిక్ టన్నులు! 2021 సంవత్సరంలో 695.31 మెట్రిక్ టన్నులతో పోలిస్తే మన బంగారం నిల్వలు గణనీయంగా పెరిగినట్టే లెక్క. ఈ విధంగా వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటూ వస్తున్న ఆర్‌బీఐ ఇందులో సింహభాగాన్ని దేశీయంగా నిల్వచేస్తుండగా మిగిలిన దాన్ని విదేశీ నేలమాళిగల్లో భద్రం చేస్తుంటుంది. ముఖ్యంగా మన బంగారం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద భద్రపరచడం జరుగుతోంది. ఇదిలా ఉండగా గత ఏడాది అక్టోబర్ నాటికి భారత్ 102 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి మనదేశానికి తరలించడం గమనార్హం.

ఆర్‌బీఐ నివేదిక ప్రకారం దేశీయంగా బంగారం నిల్వలు గత సెప్టెంబర్ నాటికి 60శాతానికి పెరిగాయి, గత మార్చిలో ఇది 50శాతంగా ఉండింది. దీన్నిబట్టి పరిశీలిస్తే భారత్ విదేశాల్లో ఉండే మన బంగారాన్ని క్రమంగా స్వదేశానికి వ్యూహాత్మకంగా ఒక క్రమ పద్ధతి ప్రకారం తరలిస్తున్నట్టు అర్థమవుతుంది. గత మార్చిలో దేశీయంగా 408 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వ ఉండేది. అయితే 102 మెట్రిక్ టన్నుల బంగారాన్ని తరలించడంతో గత సెప్టెంబర్ నాటికి ఇది 510.46 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. 1991 తర్వాత దేశీయ బంగారం నిల్వలకు అదనంగా చేర్చడం ఇదే ప్రథమం. 324.01 మెట్రిక్ టన్నుల బంగారం ఇంకా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ (బీఐఎస్) వద్దనే ఉన్న విషయం గమనార్హం.

అదేవిధంగా 20.26 మెట్రిక్ టన్నుల బంగారాన్ని డిపాజిట్ల రూపంలో ఉంచారు. యు.ఎస్. డాలర్ల పరంగా విదేశీ మారకద్రవ్యంతో బంగారం నిల్వలను పోలిస్తే, గత మార్చిలో ఇది 8.15% ఉండగా, సెప్టెంబర్ నాటికి 9.25%కు చేరుకుంది. ఇదిలా ఉండగా 2022 నుంచి 2024 వరకు భారత్ మొత్తం 214 టన్నుల బంగారాన్ని స్వదేశానికి చేర్చింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి నిల్వలను తరలించడం వల్ల దానికి చెల్లించాల్సిన నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. అదీకాకుండా కొన్నేళ్లుగా బంగారం కొంటూ రావడంవల్ల విదేశాల్లో నిల్వలు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ మొత్తంలో కొంత భాగాన్ని దేశానికి తరలించాలన్నది కూడా ఆర్‌బీఐ ఉద్దేశం. 16 సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం హయాంలో ఆర్‌బీఐ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుంచి 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆ విధంగా 6.7బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను వివిధ రూపాల్లో పెట్టుబడులుగా పెట్టింది. ఆ తర్వాతనుంచి ఆర్‌బీఐ వరుసగా బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు, విదేశీ కరెన్సీల్లో ఉన్న రిస్క్‌ల బారిన పడకుండా ఉండేందుకు ఈ విధంగా బంగారం కొనుగోళ్లపై ఆర్‌బీఐ దృష్టిపెట్టింది. ఈ ప్రక్రియ 2017 నుంచి వేగంగా కొనసాగుతుండటంతో, క్రమంగా విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో బంగారం శాతం పెరుగుతూ వస్తోంది.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

అధిక కొనుగోళ్లు చేస్తున్న బ్యాంకులు

బంగారాన్ని స్వదేశానికి తరలించడం వల్ల మనదేశ జీడీపీ, పన్ను వసూళ్లు వంటి వాటిపై ఎటువంటి ప్రభావం పడదు. ఆర్‌బీఐ బ్యాలన్స్ షీటుపై కూడా దీని ప్రభావం శూన్యం. కేవలం బంగారం నిల్వ ప్రదేశం మారుతున్న దంతే. అదీకాకుండా ఈ బంగారం మన దేశానికే చెందింది కాబట్టి జీఎస్టీ చెల్లింపులు కూడా అవసరంలేదు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని కొనుగోలు చేసే ఐదు సెంట్రల్ బ్యాంకుల్లో ఆర్‌బీఐ కూడా ఒకటి.

2009లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం నెలకొన్న సమయంలో కూడా భారత్ 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2022లో 65.11 టన్నులు, 2023లో 34.22 టన్నులు, 2024లో 19 టన్నుల బంగారాన్ని ఆర్‌బీఐ కొనుగోలు చేసింది. బంగారం కొనుగోళ్లు దేశ ఆర్థిక పరిపుష్టిని వెల్లడిస్తాయి. అంతేకాదు దేశ ఆర్థికపరమైన ఆస్తుల పరిరక్షణ, దేశ ఆర్థిక సుస్థిరత ఈ బంగారం కొనుగోళ్లతో ప్రపంచానికి సుస్పష్టంగా తెలుస్తుంది. కరెన్సీలను సెంట్రల్ బ్యాంక్‌లు అవసరానికి అనుగుణంగా అచ్చు వేస్తాయి. అదే బంగారం అలా కాదు. పరిమితంగా లభించడం ఈ లోహానికున్న ప్రత్యేకత. చారిత్రక ప్రాధాన్యత నేపథ్యంలో దీని విలువ ఎప్పటికీ పడిపోదు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉన్న సమయంలో బంగారం స్థిరమైన విలువతో కొనసాగింది. దేశంలో వివిధ కరెన్సీ నిల్వలున్నప్పుడు, వాటి విలువల్లో వ్యత్యాసాలు ఇబ్బంది కలిగిస్తాయి. అదే బంగారంతో ఈ సమస్య ఉండదు.

భారత్‌లో బంగారం నిల్వలు

నేషనల్ మినరల్ ఇన్వెంటరీ గణాంకాల ప్రకారం 2015 నాటికి మన దేశంలో మొత్తం బంగారం నిల్వలు 501.83 మిలియన్ టన్నులు. దేశంలో అత్యధికంగా బంగారం నిల్వలు కలిగిన రాష్ట్రం బిహార్ (44%) కాగా తర్వాతి స్థానాన్ని రాజస్థాన్ (25%) ఆక్రమిస్తోంది. కర్ణాటక (21%), పశ్చిమ బెంగాల్ (3%), ఆంధ్రప్రదేశ్ (3%), ఝార్ఖండ్ (2%)తో వరుసగా తర్వాతి స్థానాలను ఆక్రమిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో బంగారం ఉత్పత్తిలో కర్ణాటక 80%తో అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడి కోలార్ గనులు ప్రపంచంలోనే అతి పురాతనమైనవి మాత్రమే కాదు అత్యంత లోతైనవి కూడా.

బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్

వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులకు చెందిన

భారత్ ముందు జాగ్రత్త!

బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో భద్రపరచడం సంప్రదాయంగా వస్తోంది. ఇందుకు మనదేశం కూడా మినహాయింపు కాదు. ఇది స్వాతంత్ర్యానికి పూర్వంనుంచి కొనసాగుతూ వస్తోంది. ఇటీవలి సంవత్సరాల్లో వివిధ దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు క్రమంగా తమ బంగారం నిల్వలను పెంచుకుంటూ వస్తున్నాయి. వీటిల్లో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ టర్కీ. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ 2024, ఏప్రిల్‌లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆ ఏడాది తొలి త్రైమాసికంలో ప్రపంచంలోనే అత్యధికంగా బంగారాన్ని పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా కొనుగోలు చేసింది. ఇక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ టర్కీ ఆ ఏడాది 8 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. 2024, ఏప్రిల్ నాటికి టర్కీవద్ద బంగారం నిల్వలు 578 మెట్రిక్ టన్నులు.

1991 సంక్షోభం

1991లో మనదేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు గణనీయంగా పడిపోవడంతో బ్యాలన్స్ ఆఫ్ పేమెంట్స్ సమస్య ఉత్పన్నమైంది. దీనికితోడు గల్ఫ్ యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చింది. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగిపోయాయి. అప్పట్లో భారత్ వద్ద 1 బిలియన్ కంటే తక్కువ విదేశీ మారకద్రవ్య నిల్వలున్నాయి. ఈ మొత్తం మూడు వారాల పాటు చెల్లింపులకు మాత్రమే సరిపోతాయి. అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఆర్బీఐ గవర్నర్ వెంకటరమణన్ ఇతర ఆర్థిక శాఖ అధికార్లు ప్రయత్నిస్తే ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ నుంచి 755 మిలియన్ డాలర్ల సహాయం అందింది. ఇది ఏ మూలకూ సరిపోదు. ఫలితంగా నాటి ప్రధాని చంద్రశేఖర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు అప్పట్లో 1991, జులై 4-18 తేదీల మధ్యకాలంలో 46.91 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఆఫ్ జపాన్‌లో తాకట్టు పెట్టి 400 మిలియన్ డాలర్లను తీసుకుంది. దేశం ఇటువంటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న తరుణంలో చంద్రశేఖర్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వానికి రాజీవ్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉపసంహరించింది. రాజీవ్ గాంధీపై నిఘా ఉంచారన్నది ప్రధానంగా కాంగ్రెస్ చేసిన ఆరోపణ. హరియాణాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌ను ఇందుకోసం ప్రభుత్వం నియమించిందని ఆ పార్టీ ఆరోపించింది. ఈ దెబ్బతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ రేటింగ్ గణనీయంగా పడిపోయింది. 1991, నవంబర్ నాటికి మనదేశం ఈ రుణాన్ని తీర్చివేసినప్పటికీ, బంగారాన్ని అక్కడే ఉంచింది. ముఖ్యంగా వాణిజ్య లావాదేవీలు సులభంగా నిర్వహించవచ్చునన్న ఉద్దేశమే ఇందుకు కారణం.

అంతర్జాతీయంగా అస్థిర పరిస్థితులు

దేశంలో బంగారం నిల్వ సామర్థ్యం బాగా ఉన్నదని ఆర్బీఐ చెబుతున్నప్పటికీ అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర పరిస్థితులు ఇందుకు ప్రధాన కారణమని కొందరి నిపుణుల అంచనా. ఉదాహరణకు 2022, ఫిబ్రవరి చివరివారంలో రష్యా, ఉక్రెయిన్‌పై దాడికి దిగింది. ఫలితంగా రష్యా బంగారాన్ని, ఇతర ఆస్తులను పశ్చిమ దేశాలు స్తంభింప చేశాయి. అమెరికా అయితే మరింత ముందుకు వెళ్లి రష్యా విదేశీ మారకద్రవ్య నిల్వల గుర్తింపును రద్దుచేస్తున్నట్టు ప్రకటించింది. అదేవిధంగా ఇజ్రాయెల్ గత అక్టోబర్ నుంచి త్రీ ఫ్రంట్ వార్‌ను కొనసాగిస్తోం ది. ఈ నేపథ్యంలో ముందు ముందు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తమ బంగారాన్ని దేశీయం గానే భద్రపరచడం శ్రేయస్కరమని ఇజ్రాయెల్ నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నిర్వహణ, వడ్డీ వంటి ఖర్చుకోసం మిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. దేశీయంగా బంగారాన్ని నిల్వ చేసుకుంటే, ఈ ఖర్చులు మిగులుతాయన్నది అంచనా. అంతేకాకుండా విదేశీ మారకద్రవ్య నిల్వలు, బంగారాలను ఒకేచోట కాకుండా బహుముఖీయంగా నిల్వ చేయడం వల్ల అనుకోని రిస్క్‌లను బాగా తగ్గించవచ్చునన్న అభిప్రాయం కూడా ఉంది. ఇదిలా ఉండగా బ్రిటన్ ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఎంతమాత్రం బాగాలేదు.

దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే పరిస్థితేంటన్నది ఆర్బీఐని తొలుస్తున్న ప్రధాన సమస్య. ముఖ్యంగా ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి పెద్ద మొత్తంలో ఆయుధాల రూపంలో సహాయాన్ని అందిస్తున్న దేశాల్లో బ్రిటన్ కూడా ఒకటి. ఈ యుద్ధం ద్వారా రష్యాను దివాలా తీయించాలని చూసిన నాటో దేశాలే ఇప్పుడు సంక్షోభంలో కూరుకు పోయాయి. ఒకవైపు ఆయుధ నిల్వలు తగ్గి, ఆర్థికంగా కుదేలయ్యే దుస్థితికి చేరుకున్నాయి. వీటికితోడు రష్యానుంచి చమురు, సహజవాయు దిగుమతులు నిలిచిపోవడంతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నాయి. అమెరికాను గుడ్డిగా నమ్మి ఆర్థికంగా ఈ దేశాలు కుదేలవు తున్నాయి. కానీ యు.ఎస్. మాత్రం యుద్ధంలో పాల్గొ నకుండా, సహచర దేశాలను ప్రోత్సహిస్తూ తాను ఒడ్డునే ఉండటంతో యూరప్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోయే పరిస్థితి ఏర్పడింది.

ఇటువంటి పరిణామాల నేపథ్యంలో ఆర్బీఐ ముందుజాగ్రత్త పడుతోందని భావించవచ్చు. అంతేకాదు క్రమంగా మనం బంగారం నిల్వలను పెంచుకుంటూ రావడం వల్ల రూపాయి ఆరోగ్యం బాగుంటుంది. ఇదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని కూడా సమర్థవంతంగా నిరోధించవచ్చు. అంతేకాదు బంగారం ఉండటం వల్ల ఆర్బీఐ మంచి ఆదాయాన్ని పొందగలుగుతుంది. బంగారం నిల్వలు పెంచుకోవ డానికి, స్వదేశానికి రప్పించడానికి మధ్య యిన్ని కారణాలున్నాయి. ★

తమిళనాడు, కేరళ రాష్ట్రాల సరిహద్దులోని కుర్తాళం పరమయోగులు నడయాడిన పవిత్ర ప్రదేశం. వేదమూర్తులైన సాధకుల దిశానిర్దేశంలో వెలుగొందింది. దక్షిణ భారతదేశం సైతం ఎందరో మహాయోగులకు, సాధకులకు ఆలవాలం. అక్కడి చిదంబరం, మధురై, తిరువేంగడం, తిరునల్వేలి, కుర్తాళంను నటరాజ పంచసభలుగా వ్యవహరిస్తారు. వేటికవే ప్రత్యేకమైనవి. కుర్తాళం మరింత ప్రత్యేకమైనది. దక్షిణ కాశి (తేన్ కాశీ)కి మూడు మైళ్ల దూరంలో చిత్రానది తీరాన త్రికూటాచలం తీర్థంగా వెలసి కాలక్రమేణ కుర్తాళంగా మారింది. గొప్ప సౌందర్యానికి ప్రతీకగా నిలిచే కుర్తాళంలో సుమారు 110 ఏళ్ల క్రితం (1916) ఆంధ్ర దేశంలోని చీరాలకు చెందిన మౌనస్వామి ఆధ్వర్యంలో ధ్యాన, యోగ, తపస్సాధనకు సిద్ధేశ్వరీ మఠం (పీఠం) స్థాపితమైంది.

నిన్నటి వైదు

మౌనస్వామిగా ప్రఖ్యాతి పొందిన శివచిదానంద సరస్వతి కన్యాకుమారి నుంచి కశ్మీరు దాక పర్యటించి, ఎందరో సిద్ధపురుషల నుంచి యోగ సాధన మార్గాలు గ్రహించి ఈ పీఠాన్ని స్థాపించారు. రాజరాజేశ్వరీ జగన్మాతని ఆహ్వానించి శ్రీ చక్రస్థాపన చేశారు. అటు తరువాత ఇది శ్రీ సిద్ధేశ్వరీ పీఠంగా ప్రాచుర్యం పొందింది. ఈ పీఠం.. ధర్మతత్వ సాధన ప్రక్రియలను, ఆచార నియమాలను, తాత్విక చింతనను, సాధన కేంద్రాలను, నిష్ఠ అనుష్ఠానాలను, సంగీత, సాంస్కృతిక, సాహిత్య, విద్వత్తును ప్రోత్సహిస్తూ సుస్థిర స్థానం పొందింది. మౌనస్వామి ఆయన వారస పీఠాధిపతులు అంకితభావంతో అనేక సమస్యలు, కష్టాల మధ్య పీఠాన్ని కాపాడుతూ, సుకీర్తిని ఆర్జించారు. భక్తకోటి మదిలో ఆధ్యాత్మిక భావనను పెంపు చేశారు.

పీఠం ఏదైనా, దాని అధిపతి ఎవరైనా హిందూ సనాతన ధర్మ పరిరక్షణే అంతిమ లక్ష్యం. ఆ బాధ్యతను అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. పీఠాధిపత్యం కొందరికి మాత్రమే దక్కే అరుదైన అపూర్వ అవకాశం. ఈ సన్యాస దీక్ష అత్యంత ప్రముఖమైనది. సన్యసించిన వారంతా పీఠాధిపతులు కావాలని లేదు.అందులోనూ ప్రతిష్ఠాత్మక పీఠాల హోదాలను అధిరోహించడమంటే ఎన్నో ప్రత్యేకతలు ఉండాలి.

సంపూర్ణ జ్ఞానమార్గంలో సమాజాన్ని నడిపించడం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత పీఠాధిపతి తమ వారసుడిని ఎంపిక చేస్తారు. పరివ్రాజకత్వానికి అనేక నియమ నిబంధనలు ఉంటాయి. వారిది కఠిన నియమాల మధ్య జీవనం. వారి కుటుంబ నేపథ్యంతో పాటు ప్రస్తుత పీఠాధిపతికి వారసుడి సమర్థతపై గల అభిప్రాయం, ఆయనలోని ఆధ్యాత్మిక అంశాలపై ఎంపిక ప్రక్రియ ఆధారపడి ఉంటుంది ఆ మేరకే శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి తమ వారసుడిని నిర్ణయించారని చెబుతారు.

సిద్ధపురుషులకు ఆలవాలం కుర్తాళం

సిద్ధేశ్వరానంద భారతీ అనుగ్రహ భాషణం

మహాసిద్ధుడు, స్వర్ణసిద్ధుడు మౌనస్వామి వారి కరుణా కటాక్షాలు, సిద్ధగురువుల అనుగ్రహంతో శ్రీ దత్తేశ్వరానందస్వామి వారిని ఈ పీఠం ఉత్తరాధికారిగా పీఠం సంప్రదాయంలోకి ఆహ్వానించుకుంటున్నాం. పీఠం వ్యవస్థాపకులు పూజ్య మౌనస్వామి, దత్తాత్రేయ పరంపరకు చెందినవారు. హిమాలయాలలో తపస్సంపన్నులు సచ్చిదానంద సరస్వతి స్వామి, మౌనస్వామికి సన్యాస దీక్ష ప్రసాదించిన గురువు. దత్తాత్రేయ సంప్రదాయానికి చెందిన ఈ పీఠాన్ని 'దత్తాత్రేయ పీఠం'గా పిలిచేవారు. మౌనస్వామి దీనిని సిద్ధేశ్వరి పీఠంగా నిర్ణయించారు. వారు ప్రసిద్ధులైన తరువాత వారి పేరిట 'మౌనస్వామి పీఠం'గా వ్యవహారంలోకి వచ్చింది. ఈ పీఠాధిపత్యాన్ని చేపట్టిన వారంతా దత్తాత్రేయస్వామి భక్తులే. మౌనస్వామి కూడా దత్త మంత్రంతోనే అనేక సిద్ధులను సాధించారు.

మౌనస్వామి తమ ఆధ్యాత్మిక కేంద్రంగా కుర్తాళంనే ఎందుకు ఎంచుకున్నారు? అంటే...వారణాసి, బృందావనం, శ్రీశైలం, తిరుపతి వంటి వాటి మాదిరిగా ఇది దివ్య క్షేత్రం. తపస్సుకు ఎంతో అనువైన ప్రదేశం. జపతపాలు ఇళ్లలో కంటే సిద్ధపురుషులు తిరుగాడిన ప్రదేశాలలో చేయడం వల్ల కలిగే ఫలితం అధికంగా ఉంటుంది. కొన్నివేల సంవత్సరాల నుంచి సిద్ధ పురుషులు ఇక్కడ నడయాడరు. సిద్ధులున్న చోట ఆచరించే తపస్సు ద్వారా సత్వర దేవతానుగ్రహం కలుగుతుందని పూర్వాచార్యుల వాక్కు. నాగరాజు అనే బాలుడు ఇక్కడ తపమాచరించి అగస్త్యమహర్షి దర్శనంతో జగత్ ప్రసిద్ధుడయ్యాడని ప్రతీతి. అగస్త్య మహర్షి ఇప్పటికీ ఉన్నారని, వచ్చే మన్వంతరం వరకు ఇక్కడే ఉండి, ఆ తర్వాత కాశీ వెళ్లి వ్యాస అంశ పొందుతారని పెద్దల మాట.

కుర్తాళ పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతిస్వామి, ఉత్తరాధికారి దత్తేశ్వరానంద

...డు నేటి ఉత్తరాధికారి

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, జూన్ 6,2025 ఉదయం 7 గంటల 45 నిమిషాలు చిత్తా నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశంలో శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి కుర్తాళం పీఠం ఉత్తరాధికారిగా నియమితులయ్యారు. రుత్విక్కుల వేదమంత్రాలు, పురుషసూక్త సహిత మంగళా శాసనాల నడుమ పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి ఈ క్రతువును నిర్వహించారు. దేశంలోని పుణ్యనదీ జలాలు, పంచపల్లవాలతో కలశపూజ చేశారు. వేదపండితులు ఈ కలశాల జలాలతో ఆయనకు అపభృత స్నానం చేయించారు. శ్రీ శక్తిపీఠం నుంచి మంగళ వస్త్రాలు అందజేశారు. మాతాజీ – శ్రీ రమ్యానందభారతీ స్వామిని, ఉత్తర పీఠాధిపతివారిని సన్మానించి, కుర్తాళ గురుపరంపర చిత్రపటాన్ని బహూకరించారు. శ్రీ పాద వల్లభుల జన్మనక్షత్రం కూడా ఆ రోజే కావడం విశేషం. కుర్తాళనాథ, లోపాముద్ర, అగస్త్య మహర్షి మౌనస్వామి కొలువుదీరిన పీఠం ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలు అద్వైత ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లాయి. కుర్తాళ సంబంధిత పీఠాధిపతులు, యతీశ్వరులు, దేశ, విదేశాలలోని భక్తులు, పీఠ శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, ప్రజానాయకులు, అధికారులు, భక్తకోటి ఈ వేడుకకు హాజరయ్యారు.

సిద్ధేశ్వరానందభారతి స్వామి రచించిన 'రసగంగ' ఖండకావ్యం, 'సిద్ధుల కథలు' పుస్తకాలు ఈ సందర్భంగా ఆవిష్కృతమయ్యాయి. పరబ్రహ్మమైన పదార్థాన్ని, పరబ్రహ్మ మహాత్మ్యం గురించి ఆది శంకరులు వివరించారు. బ్రహ్మానుభవం కలగాలని ప్రబోధించారు. అయితే ఎంతో జ్ఞానం, వైరాగ్యసిద్ధి లభిస్తే తప్ప బ్రహ్మానందం కలగదు. ఆ బ్రహ్మానుభవం అందరికి సాధ్యం కాదు. అయితే సంగీత సాహిత్యాల ద్వారా రసానుభవం పొందవచ్చు. ఈ రసానందాన్ని బ్రహ్మానంద సహోదరం అన్నారు. దానిని తపస్సు ద్వారా సాధించవచ్చు. లేదా ఇలాంటి గ్రంథాల పఠనంతో రసానుభూతి పొందవచ్చు.

జ్ఞాన గురువుతో జన్మ సార్థకం

ఉత్తరాధికారి అభిభాషణ

జన్మను సార్థకం చేసుకోవాలనే నిష్ఠ కలిగిన వానిని భగవంతుడు.... మహా పురుషుడు, యోగ్యుడు, జ్ఞాని అయిన గురువు వద్దకు చేరుస్తాడు. తనను తాను తరింపచేసుకుంటూ, లోకాన్ని తరింపచేసే నిస్వార్థపరుడు గురువు. అజ్ఞానాంధకారాన్ని నివారించే, సంసార సాగరాన్ని దాటించగల వారే గురువు. మిగిలిన వారు ఆయా శాస్త్ర విషయాలను బోధపరిచే అధ్యాపకులు మాత్రమే. మానవుడికి తీవ్రమైన వైరాగ్యం కలిగినపుడు భగవంతుని ఆశీస్సులతో మనకి గురువు అనుగ్రహం లభిస్తుంది.

ప్రపంచంలో, మనుష్యత్వం, ముముక్షత్వం, మహాపురుష సంశ్రేయః అనేవి అతి దుర్లభమైనవని ఆదిశంకరులు 'వివేక చూడామణి'లో పేర్కొన్నారు. మహాపురుషుల సంశ్రయం అంటే వారి సాన్నిధ్యం. అలాంటి మహాపురుషునికే శిష్యుడు కావడం అనేక జన్మల పుణ్యఫలం.

దత్తాత్రేయుని అనుగ్రహం కారణంగా సద్గురువు అనుగ్రహం లభించింది. నన్ను పీఠం ఉత్తరాధికారిగా ప్రతిపాదించినప్పుడు ఇంతటి బాధ్యతను ఎలా నిర్వహించగలను? అనే సందేహం కలిగింది. అదే విషయాన్ని స్వామివారి వద్ద ప్రస్తావించగా, 'ఇది నేను నిర్ణయించినది కాదు, మౌనస్వామి, సిద్ధేశ్వరీ మాతల నిర్ణయం.

నేను నీతో చిరకాలం ఉంటాను' వాత్సల్యపూర్వక ఆశీస్సులు అందచేశారు. ఆ ధైర్యంతోనే ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను. మనందరిపై గురువు మౌనస్వామి, సిద్ధేశ్వరీ అమ్మవార్ల అనుగ్రహం సంపూర్ణంగా ఉండాలని ఆ జగన్మాతను ప్రార్థిస్తున్నాను.

ఉత్తరాధికారి పూర్వాశ్రమం

కుర్తాళం ఆలయం

కుర్తాళం ఉత్తరపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దత్తేశ్వరానంద భారతీస్వామి పూర్వాశ్రమ నామం కాదంబరి అరవింద్.గోదావరి ప్రాంతంలో 1988లో జన్మించిన ఆయన వైద్య విద్య (ఎంబీబీఎస్) అభ్యసించారు. ఎం.డి (ఎనస్తీసియా) పూర్తి చేయాల్సి ఉండగా, భగవత్ నిర్ణయం కుర్తాళం పీఠం వైపు అడుగులు వేయించింది. హిమాలయాల్లోనో, మరెక్కడెక్కడో ప్రశాంత ప్రాంతాలలో ధ్యానం చేసుకుంటూ యోగుల దర్శనంతో యోగమార్గంలో గడపాలన్న ఆకాంక్షతో సద్గురువు కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఆ ప్రయత్నంలో కుర్తాళ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి అనుగ్రహం లభించింది. తనను గత ఏడాది డిసెంబర్‌లో సన్యాసం అనుగ్రహించారు. పీఠానికి ఉత్తరాధికారిగా ఎంపిక చేశారు. ఆ నిర్ణయం డాక్టర్ అరవింద్‌ను అమితంగా ఆశ్చర్య పరిచింది. వైద్య వృత్తితో సమాజ సేవ చేస్తూ, ఒంటరి ప్రయాణం సాగించాలనుకుంటున్న ఆయన పీఠం ఉత్తరాధికారిగా ఎంపికయ్యారు. ఆయనకు చిన్నతనం నుంచే ఆదిశంకరులు. స్వామి వివేకానంద ప్రభావం ఎక్కువగా ఉండేది. నాటి నుంచే వైరాగ్య భావనలు పెరిగి లౌకిక విద్యలతో పాటు యోగమార్గం వైపు అడుగులు వేశారు. ఉపాసన, సాధన పెంచుకుంటూ వచ్చారు.

కుర్తాళం పీఠం గురుపరంపర

1) శ్రీ శివచిదానంద సరస్వతీ మౌనస్వామి (1916-1943)
2) శ్రీ విమలానంద భారతిస్వామి (1943-1950)
3) శ్రీ త్రివిక్రమరామానంద భారతీస్వామి (1950-1991)
4) శ్రీ శివచిదానంద భారతీస్వామి (1991-2002)
5) శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి (2002-)
6) శ్రీ దత్తేశ్వరానంద భారతీస్వామి-ఉత్తరాధికారి (2025-)

పీఠం

వ్యస్థాపకులు మౌనస్వామి సహా వారి వారసులు ఒక్కొక్కరు ఒక్కొక్క ముద్రతో పీఠం ప్రతిష్ఠను పెంచారు. మౌనస్వామి తప్ప మిగతా పీఠాధిపతులు వివిధ శాస్త్రాలలో పారంగతులు. విమలానందభారతి తర్కశాస్త్రంలో, త్రివిక్రమ రామానందభారతి యోగ విద్య, సంగీతం, వీణావాదనంలో, శివచిదానంద భారతి జ్యోతిష్య శాస్త్రంలో అపారశేముషీ వైభవ ప్రాభవ సంపన్నులు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతి పూర్వాశ్రమంలో డాక్టర్ ప్రసాదరాయ కులపతిగా సారస్వతలోకంలో సుప్రసిద్ధులు. అవధానం, ఆశుకవిత్వం, అధ్యాపనం, వ్యాయామం, మల్లయుద్ధం, యోగవిద్య, మంత్ర, తంత్ర శాస్త్రాలలో శిఖర సమానులు. ఉత్తరాధికారి కాదంబరి అరవింద్ వైద్య శాస్త్ర నిపుణులు.

- కుర్తాళం నుంచి భండారు గిరి

INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.

INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.

Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!

Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya | surya_roshni | surya.roshni | surya-roshni

Email: info@surya.in Tel.: +91-11-47108000



శ్రీరాముడు దేవుడే. శ్రీమద్రామాయణం వేదమే. ఆ దేవుడు దశరథుని ఇంట అవతరించాడు. ఆ వేదం వాల్మీకి నోటనవతరించింది. కానీ రాముడు తన నడతతో దైవత్వాన్ని మరుగుపరిచాడు. ఈ గుట్టును బయటపడనీయక భద్రపరిచారు. ఈ గుట్టు రావణ వధ వరకే. రాముడెంత దాచాలని అనుకున్నా అది దాగలేదు. బ్రహ్మరుద్రాదులే దానిని బయటపెట్టారు.

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా, ఏ పీఠ మెక్కిన ఎవ్వరెదురైనా, పొగడరా నీ తల్లి భూమి భారతిని. నిలుపరా నీ జాతి నిండు గౌరవమును', అన్నారు ఆధునిక కవి కూడా. రామాయణం భారతీయ వాఙ్మయంలో ఆదికావ్యంగా, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవి గాను, సుప్రసిద్ధం. ఈ కావ్యం ఎంతో ఆదరణీయం, పూజనీయం. భారతదేశంతో సాంస్కృతిక, మత సంబంధాలు కలిగినవి ఆగ్నేయ ఆసియా దేశాలు. అవి పదకొండు. బ్రూనై, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్(బర్మా) ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, తైమూర్-లెస్టే (తూర్పు తైమూరు), వియత్నాం. ఈ దేశాలలోను రామాయణ గాథ ప్రచారంలో ఉంది. ఇండోనేషియాలోని బాలి దీవిలో రామాయణం నృత్య నాటకంగా ప్రసిద్ధం.

24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశంలో హిందూధర్మం చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకాలు ఆచారాలపై, అనితరమైన ప్రభావం కలిగి ఉంది. రామాయణంలో సీతారాముల పవిత్ర చరిత్రను వర్ణించారు. తండ్రికొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని-సేవకులు, మిత్రులు, రాజు-ప్రజలు, భగవంతుడు-భక్తుడు వీరి మధ్య సంబంధ బాంధవ్యాలు, ప్రవర్తనా విధానాలు రామాయణం విశ్లేషించింది.

అష్టాక్షరీమంత్రం 'ఓం నమో నారాయణాయ' నుండి "రా" బీజాక్షరం, పంచాక్షరీ మంత్రం 'ఓం నమ:శ్శివాయ' నుండి "మ" బీజాక్షరం పొందు పరిచినదే రామ శబ్ద వ్యుత్పత్తిగా చెబుతారు ఆధ్యాత్మిక వేత్తలు. మూడుసార్లు రామనామం స్మరిస్తే విష్ణు సహస్రనామ స్తోత్రం చేసిన ఫలం లభిస్తుందని సహస్ర నామస్తోత్రం ఉత్తర పీఠిక చెబుతుంది.

భారతదేశం తన పురాణాలను ప్రపంచానికి బోధించడానికి వెళ్లి తన పొరుగువారికి సుమారు ఆసియాలోని 3 వంతుల మందికి ఒక దేవుడిని (రాముడును) ఒక మతాన్ని (హిందూ) ఒక సిద్ధాంతాన్ని (ధర్మాన్ని) ఒక కళను (రామాయణాన్ని నృత్యగానం) ఇచ్చింది. అలాంటి ఓ నమూనాలను సుమారు 2500 సంవత్సరాలకు పూర్వమే వాల్మీకి మహర్షి రామాయణం రూపంలో అందించాడు అంటాడు ఫ్రెంచ్ ఇండాలజిస్ట్ సిల్వైన్ లెవి.

ఆగ్నేయ ఆసియా

నైతికవర్తనకు సంబంధించి ప్రపంచానికి పరిచయమైన గ్రంథాలలో 'రామాయణం' అగ్రస్థానంలో ఉంటుంది. ఇది ఆగ్నేయ ఆసియా దేశాల సంస్కృతి సంప్రదాయాలలో ప్రత్యేక పాత్రను కలిగి ఉంది. వారి నాటకాలు, సంగీతం, నృత్య రూపకాలు, చిత్ర లేఖనం, శిల్పకళ, రాజప్రదర్శనలలో మాత్రమే కాకుండా పరిపాలనా సిద్ధాంతాలలో కూడా సుమారు 15 వందల సంవత్సరాల నుండి ప్రభావితం చేస్తూ వస్తున్నది. బౌద్ధులు, ముస్లిమ్‌లు అధికంగా ఉన్న దేశాలలో కూడా రామాయణ కథతో వచ్చిన రంగస్థల కళారూపాలకు విశేష ప్రజాదరణ ఉంది. ఇప్పటికీ ఆ ప్రదర్శనలు కొనసాగుతున్నాయి.

ఆగ్నేయాసియా పాలకులనేకులు భగవాన్ రామ్ పేరును తమ పేరుగా స్వీకరించారు. విష్ణువుకు సంబంధించిన ప్రతిమలు, ప్రతీకలు వారి రాజ ముద్రికలను అలంకరించాయి. ఆగ్నేయ ఆసియా నగరాలకు, మహానగరాలకు వాల్మీకి మహర్షి ఇతిహాసంలోని పూజనీయ స్థలాల పేర్లు పెట్టారు. అందులో ముఖ్యమైనది అయోధ్య. ఆగ్నేయ ఆసియా సంస్కృతులలో అప్రతిహతంగా సాగిన రామాయణ వారసత్వం కారణంగా "ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్" అంతర్జాతీయ రామాయణ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నది. రామాయణం ద్వారా ప్రపంచ అనుసంధానం ఎలా జరుగుతుందో ఈ ఉత్సవాలు గుర్తు చేస్తాయి. తద్వారా రామాయణం ప్రపంచానికి నైతికవర్తన నేర్పే గ్రంథమయింది.

రామాయణాన్ని థాయ్‌లాండ్‌లో 'రామకీన్' అంటారు. ఈ ఇతిహాసం మీద ఆధారపడే "ఖోన్" అనే నృత్యరూపకం అక్కడ తరతరాలుగా ప్రదర్శిస్తున్నారు. ఫిలిపైన్స్‌లో 'మహరద లావన'గా రూపాంతరం చెందింది. అక్కడి సింగ్‌కిల్‌గా రామాయణ నృత్యరూపకం జనరంజకమైంది. జావా ద్వీపంలో 'కాకావిన్' అనుశ్రుతంగా వస్తున్నది. కంబోడియా, మయన్మార్, లావోస్ దేశాలలో వారివారి రామాయణ ఆధారిత నృత్య రూపకాలు న్నాయి. వాటికి స్థానిక సంప్రదాయాలు, గాథలు కలిపి ప్రదర్శిస్తారు. మలేషియా, సింగపూర్, వియత్నాంలకు సొంత శైలి రామాయణాలున్నాయి. థాయ్‌లాండ్, మయన్మార్, కంబోడియా లావోస్ దేశాలవారు "థేరవాద" బౌద్ధాన్ని అనుసరిస్తున్న కారణంగా అక్కడ రామాయణంలో బౌద్ధ సంప్రదాయాలు మిళితమయ్యాయి. మాయన్మార్‌లో రామాయణాన్ని 'యమాయణ' లేదా 'యామా ఔట్ డాగా' గా వ్యవహరిస్తారు. రాముడ్ని యామగా సీతాదేవిని తిడాగా పిలుస్తారు. అక్కడ రామాయణాన్ని థేరవాద బౌద్ధంలో ఒక జాతక కథగా అభివర్ణిస్తారు. నేటికీ అవి కొనసాగుతున్నాయి.

సుమారు 11వ శతాబ్దం నుంచి ఆయా దేశాలలో రామాయణం ప్రస్తావన కనిపిస్తుంది. ఇండోనేషియా, మలేషియా దేశాలలో బౌద్ధేతర ఛాయలు కనిపిస్తాయి. థాయ్‌లాండ్ జాతీయ కావ్యం 'రామకీన్' సుమారు

దేశాల్లో రామాయణం

700 సంవత్సరాలకు పూర్వం చక్రి వంశరాజు 'రామా-1' పరిపాలనా కాలంలో రచించారని చెబుతారు. రామకీన్‌ను ధాయ్‌లాండ్ భూభాగంలో జరిగిన గాథగా తీర్చిదిద్దారు. సంప్రదాయ బర్మీస్ నాట్యశైలుల్లో రామాయణం ప్రధాన ఇతివృత్తమైంది. లావోస్ జాతీయ ఇతిహాసం 'ప్రాలాక్ ప్రారామ్' పేరుతోనే రామాయణం కనిపిస్తుంది. అందులో భారత్‌లోని గంగానది స్థానాన్ని "మీకాంగ్" నది భర్తీ చేసింది. మీకాంగ్ నది ఆగ్నేయ ఆసియాకు జీవనాడి. లావోస్ ప్రజలు రామాయణాన్ని బుద్ధుని జాతక కథగా, రాముడిని గౌతమబుద్ధుని అవతారంగా పరిగణిస్తారు. బుద్ధుడిని మోక్ష మార్గానికి దూరం చేయడానికి ప్రయత్నించిన 'మారా' అనే దుష్టశక్తికి ప్రతీకే రావణుడు అని నమ్ముతారు. చెడుపై మంచి సాధించే విజయంగా రామకథను వారు గౌరవిస్తారు.

ఇండోనేషియాలో ఇప్పటికే రామాయణంతో పాటు భారతీయ పురాణాలు జనాదరణ పొందుతున్నాయి. జావా ద్వీపంలోని యోగ్యకర్త నగరం పేరు రాముడి రాజధాని అయోధ్యకు అపభ్రంశ రూపం. రామాయణంపై ఆధారపడిన నృత్యరీతులు అక్కడ హిందూ ఆలయం ప్రాంబనాన్‌లో ఇప్పటికి ప్రదర్శిస్తున్నారు.

తమిళ వర్తకుల ద్వారా రామాయణం మలేషియాలో ప్రవేశించింది. ఆ కావ్యాన్ని అక్కడ 'హికాయత్ సెరి రామా'గా వ్యవహరిస్తారు. రామాయణం బోధించే విధేయత, ధర్మబద్ధత వలన ఈ కావ్యం ప్రజలలో ఆదరణ పొందుతున్నది.

కంబోడియా జాతీయ ఇతిహాసం రీమ్కర్, రాముడిని ప్రీహీరీమ్ అని, లక్ష్మణుడుని ప్రీహీలీక్ అని సీతాదేవిని నీంగ్ సేడ అని పిలుస్తుంది. వాల్మీకి రామాయణంలో లేని కీలక ఉదంతాన్ని చేర్చడంతో పాటు ప్రీహీరీమ్ కమాండర్ హనుమంతుని, మత్స్యకన్య సోవన్ మచ్చా మధ్య జరిగిన సంభాషణ వంటివి చేర్చారు. రీమ్కార్ చిత్ర లేఖనం ఆధారంగా రూపొందించిన చిత్రాలు రాయల్ పేలస్‌ను ఖైమర్ శైలిలో అంకోర్‌వాట్, బాంటేమ్‌శ్రీ దేవాలయాల గోడలపైన చిత్రించారు. వాల్మీకి రామాయణంలోని ఉత్తరకాండలో మాదిరిగానే, రీమ్కర్ కూడా ప్రియారీమ్‌ను నియాంగ్ సేడా నైపుణ్యాన్ని అగ్ని పరీక్ష ద్వారా పరీక్షించమని అడుగుతుంది. ఆమె దానిని దాటి వెళుతుంది. కాని అతనికి ఆమెపై విశ్వాసం లేకపోవడంతో తీవ్రంగా బాధ పడుతుంది. విచారణ తరువాత ఆమె అతడిని విడిచి పెట్టి వాల్మీకి మహర్షి ఆశ్రమంలో ఆశ్రయం పొందుతుంది. అక్కడ ఆమె మగ కవలలను కంటుంది. తరువాత వారు తమ తండ్రితో కలుస్తారు. నేడు ధాయ్ లాండ్‌లో అటు రంగస్థల కళగా, బోధనాపరంగా ప్రాచుర్యం పొందిన ఈ వెర్షన్ సియామ్ చక్రి రాజవంశానికి చెందిన మొదటి చక్రవర్తి రామ-1 కాలం నాటిది. దశరథ నాటకాన్ని బుద్ధుని జాతక కథగా చూస్తారు. రామ్‌కీన్ రచయిత విష్ణు పురాణం, హనుమాన్ నాటకాల నుండి ప్రేరణ పొందాడు. అందువల్ల రామ్‌కీన్‌లోని ఉదంతాలకి వాల్మీకి ఇతిహాసంతో ఎక్కువ పోలికలు ఉన్నాయి. దీని కథాంశం ఉప కథాంశాలు అయుతమ నైతికతపై వ్యాప్తి చేసినట్లు కనపడతాయి. ఇది ప్రారాం రూపంలో ప్రానరై (విష్ణువు లేక నారాయణ) దైవిక అంశాన్ని సూచిస్తుంది. ధాయ్‌లాండ్‌లోని అన్ని నాంగ్, ఖోన్ అనే ప్రదర్శనలకు రామకియన్ ప్రధాన ఇతివృత్తం.

ఇండోనేషియా, ప్రపంచంలో అతిపెద్ద ముస్లిం దేశం అయినప్పటికి రామాయణ (సాధారణ భారతీయ పురాణాలు) ప్రాధాన్యం నిరంతరం గుర్తిస్తూనే ఉన్నారు. సాధారణంగా "వేయాంగ్ కులిట్" అని పిలిచే తోలుబొమ్మలాట ద్వారా వారు ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ ప్రదర్శన అనేక రాత్రులు జరుగుతుంది. జావానీస్ రామాయణ నృత్య రూపకాలు 'వాయాంగ్ వాంగ్' సంప్రదాయ రీతిలో ఉంటాయి. సాధారణంగా ప్రాంబన్ హిందూ ఆలయం, యోగ్య కర్తపుర విసాత సాంస్కృతిక కేంద్రంలో, అలాగే రీజెన్సీ యోగ్యకర్త హోటల్లో వాటిని ప్రదర్శిస్తూ ఉంటారు. వాల్మీకి రామాయణంలో ప్రధానంగా జావాకు సంబంధించిన కొన్ని చేర్పులు కనిపిస్తాయి. సర్వ శక్తిమంతుడైన దేవత దాయన్, జవానీస్ సంరక్షక దేవుడు.

ఆగ్నేయాసియా సంస్కృతిలో రామాయణం ముద్రలు నేటికి కన్పిస్తున్నాయి. దక్షిణ చైనా సముద్రానికి ఉత్తరాన ఉన్న భూభాగాల్లో వ్యాపారం చేసిన భారతీయులు రాముని వ్యక్తిత్వాన్ని తరతరాలకు మార్గదర్శక ప్రేరణగా చూపగలిగారు. రామావతారం సజీవంగా, విశ్వసనీయంగా మారి సాధారణ ప్రేక్షకులను నైతికపథంలో నడిపింది. వాల్మీకి మహర్షి మనిషిని లేదా సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలన్న తన ఉద్దేశాన్ని నెరవేర్చుకోగలిగారు.

చెడుపై మంచి సాధించే విజయాన్ని కీర్తించే నైతిక గాథ రామాయణం. ఇది భారత్‌లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సాంస్కృతిక సంప్రదాయాలను నైతికతను కీర్తించే వ్యవస్థకు మాతృకగా నిలిచింది. మరీ ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా దేశాల్లో అయితే సంగీత నాటకరీతుల్ని, చిత్ర నాట్యకళలను ఆచార వ్యవహారాలను, పరిపాలనా విధానాన్ని రామాయణం గాఢంగా ప్రభావితం చేసింది. ఆయా దేశాల్లో ఇప్పటికి రామాయణ ఆధారిత రంగస్థల ప్రదర్శనలు ఉంటాయి. వందల ఏళ్లయినా ప్రజాదరణ పొందుతూనే ఉన్నది. కారణం రామకథ సమాజాన్ని పరిశీలించి రాసిన మానవ జీవితం సుఖదుఃఖాల సమ్మేళనం. వాల్మీకి మహర్షి కూడా ఇదే ఆశయంతో రచన సాగించారు.

మూలం:

1) India and Java Part-1, Bijan Raj Chatarjee P-29 to 42

2) Hindusim in Java, Bijan Raj Chatarjee

3) Anup K. Chatterjee - ఆగ్నేయ ఆసియాలో వివిధరకాల రామయణాలు తేది. 16. 07. 2024.

4) Versions of Ramayana, Author not known.

డా. కాశింశెట్టి సీత్యనారాయణ

విశ్రాంత ఆచార్యుడు

స్వదేశీ అంటే - ఆత్మ
ఆర్థిక సార్వభౌమత్వ

'స్వదేశీ' అనేది కేవలం దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడమే మాత్రమే కాదు ఇది నిజమైన ఆత్మనిర్భరత. సాంస్కృతిక సమగ్రత, ఆర్థిక సార్వభౌమత్వాన్ని సాధించడానికి దోహదపడే సమగ్రమైన, లోతైన జాతీయ తత్వం. దత్తోపంత్ ఠేంగడి వివరించినట్లుగా, "స్వదేశీ అనేది దేశభక్తి ప్రామాణిక స్వరూపం." ఇది స్వయం పరిపూర్ణతను సాధించాలన్న జాతీయ సంకల్పాన్ని, సార్వభౌమత్వాన్ని నిలబెట్టడానికి.. సమానత్వం, పరస్పర గౌరవం మీద ఆధారపడిన ప్రపంచ సహకారాన్ని ప్రతిబింబిస్తుంది.

ఆపరేషన్ సిందూర్ భారతదేశపు సైనిక వ్యూహాత్మక బలాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని నిరూపించింది. స్వదేశీగా అభివృద్ధి చేసిన డ్రోన్లు, క్షిపణి నిరోధక వ్యవస్థల సహాయంతో తీవ్రవాద శిబిరాలు, శత్రు మౌలిక సదుపాయాలపై వేగంగా, ఖచ్చితంగా దాడి చేసి, దేశ సార్వభౌమత్వాన్ని రక్షించగల సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. ఈ విజయవంతమైన వ్యూహాత్మక చర్య మన సైనిక దళాల శౌర్యాన్ని మాత్రమే కాదు, మన స్వదేశీ రక్షణ వ్యవస్థలోని శాస్త్రీయ క్షమతను కూడా ప్రదర్శించింది. మన ప్రధానమంత్రి మాటల ప్రకారం, "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు– ఇది సరిహద్దుల వద్దనే కాదు, ఇప్పుడు మన ఇళ్లలో, మార్కెట్లలో మన ఆర్థిక నిర్ణయాల ద్వారా కొనసాగుతోంది."

స్వదేశీ ప్రతి పౌరుని బాధ్యత

ఆపరేషన్ సిందూర్ విజయం ఇప్పుడు ఆర్థిక రంగానికి విస్తరించాలి. సైనికులు సరిహద్దుల వద్ద దేశాన్ని రక్షించే విధంగా, ప్రతి పౌరుడు తన దైనందిన జీవితంలో స్వదేశీని ఆచరించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించే బాధ్యతను కలిగి ఉన్నాడు. నిజమైన ఆత్మనిర్భర భారత్ అంటే స్వంతంగా చేసిన ఉత్పత్తులను వినియోగించి, వాటిలో పెట్టుబడి పెట్టే వ్యవస్థతో కూడిన దేశం. ఇది దేశీయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, దేశంలోనే మూలధనాన్ని తిరిగి పెట్టుబడి పెట్టే విధంగా ఉండాలి.

విదేశీ బహుళజాతి కంపెనీల–ఎమ్ఎన్సీల ఉత్పత్తుల వినియోగం దేశ సంపదను ఇతర దేశాలకు తరలించడమే కాకుండా, విదేశీ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తోంది. ఉదాహరణకు, హిందుస్థాన్ యూనిలీవర్ (యూకే, నెదర్లాండ్స్), నెస్లే ఇండియా (స్విట్జర్లాండ్), కోల్గేట్ పాల్మోలివ్, పెప్సికో, జాన్సన్ & జాన్సన్(అమెరికా) వంటి విదేశీ ఎఫ్ఎంసీజీ దిగ్గజాలు భారతీయ మార్కెట్ నుండి ప్రతి సంవత్సరం లక్ష కోట్ల రూపాయలకు పైగా లాభాలు ఆర్జిస్తున్నాయి. ఈ లాభాల్లో ఎక్కువ శాతం వాటి మూలదేశాలకు తరలుతున్నాయి.

ఈ దేశాల్లో అనేకం భారత్‌కు శత్రుత్వంగా వ్యవహరిస్తున్న పాకిస్తాన్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యూహాత్మక భాగస్వామ్యాలు కలిగి ఉన్నాయి.

కాబట్టి, స్వదేశీ వినియోగం కేవలం ఆర్థిక నిర్ణయం కాదు. ఇది దేశ భద్రతకు సంబంధించిన జాతీయ ఆవశ్యకత.

ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ వంటి కీలక రంగాల్లో విదేశీ పెట్టుబడులు ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది మన దేశంలో ఒక బలహీనతగా మారుతుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డేటా ప్రకారం ఎంచుకున్న విదేశీ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు భారత్ నుండి రూ. 3.29 లక్షల కోట్లకు పైగా ఆదాయం ఆర్జించగా, లాభాలు రూ. 31వేల కోట్లకు మించాయి.

మరో వైపు, ఎంచుకున్న భారతీయ ఎలక్ట్రానిక్స్ సంస్థలు అన్ని కలిపి కేవలం రూ. 1.01 లక్షల కోట్ల ఆదాయం సాధించగా, లాభాలు కేవలం రూ. 2,824 కోట్లు మాత్రమే ఉన్నాయి.

ఉదాహరణకు హెయిర్ (చైనా) వంటి కంపెనీలు 55.2% లాభ మార్జిన్ నమోదు చేయగా, గోద్రేజ్, మైక్రోమాక్స్ వంటి భారతీయ బ్రాండ్లు 1% కన్నా తక్కువ లాభ మార్జిన్లతో పనిచేస్తున్నాయి. ఈ గణాంకాలు స్పష్టంగా సూచిస్తున్నవి ఏమిటంటే భారతీయ మార్కెట్‌లో విదేశీ కంపెనీల ఆధిపత్యం మన దేశ ఆర్థిక స్వావలంబనను బలహీనపరుస్తోంది.

ఎలక్ట్రానిక్స్ రంగంలో విదేశీ ఆధిపత్యం:

ఎంచుకున్న 11 ప్రధాన విదేశీ ఎలక్ట్రానిక్ కంపెనీలు కలిసి భారత మార్కెట్లో రూ. 3.29 లక్షల కోట్ల రూపాయల ఆదాయం, రూ. 31,029 కోట్ల

పట్టిక-1 భారతదేశంలో ఎఫ్ఎంసిజి రంగంలో విదేశీ బహుళజాతి సంస్థల ఆర్థిక పరిమాణం

సంస్థ పేరు	దేశం	భారత మార్కెట్ నుండి ఆర్థిక ఆదాయం (రూ.లో)	లాభాల విదేశీ బదిలీ (అంచనా)
హిందూస్తాన్ లీవర్	యుకె/నెదర్లాండ్స్	60680 కోట్లు	6,000 కోట్లు పైగా
నెస్లే ఇండియా	స్విట్జర్లాండ్	20100 కోట్లు	2500 కోట్లు పైగా
కోల్గెట్ పామోలివ్	యుఎస్ఎ	5757 కోట్లు	800 కోట్లు పైగా
పెప్సీ కో ఇండియా	యుఎస్ఎ	9096 కోట్లు	1000 కోట్లు పైగా
వరుణ్ బేవరేజస్	యుఎస్ఎ	5000 కోట్లు	1000 కోట్లు పైగా
జాన్సన్ & జాన్సన్	యుఎస్ఎ	5,500 కోట్లు	1000 కోట్లు పైగా

...నిర్భరత, ...ం, జాతీయ భద్రత

నికర లాభాలు సంపాదించాయి. దీనికి బదులుగా, 8 ప్రధాన భారతీయ కంపెనీలు కలిపి కేవలం రూ. 1.01 లక్షల కోట్ల ఆదాయం, రూ. 2,824 కోట్ల లాభాలు మాత్రమే సాధించాయి.

దీన్ని బట్టి చూస్తే విదేశీ కంపెనీలకు మొత్తం మార్కెట్ ఆదాయంలో 76.5% వాటా ఉంది, లాభాల్లో అయితే 91.7% వాటా విదేశీ కంపెనీలదే.

ఎలక్ట్రానిక్స్ రంగం కేవలం వ్యాపారం మాత్రమే కాదు జాతీయ భద్రతకు పునాది, డేటా స్వాతంత్ర్యానికి ఆధారం, సాంకేతిక స్వావలంబనకు అవసరమైన రంగం.

విదేశీ కంపెనీల ఆధిపత్యం వల్ల భారత్‌కు కొన్ని తీవ్రమైన ప్రమాదాలు ఉన్నాయి:

– డిజిటల్ నిఘా (మన సమాచారాన్ని గోప్యంగా చూడటం)

– బ్యాక్‌డోర్ యాక్సెస్ (సిస్టమ్స్‌లో దాడులకు అవకాశం)

– అవిశ్వసనీయ సరఫరా గొలుసులు (ఉత్పత్తుల సరఫరాలో భద్రతా లోపాలు)

కాబట్టి, భారత్ సాంకేతికంగా, ఆర్థికంగా నిజంగా స్వావలంబిగా మారాలంటే స్వదేశీ ఎలక్ట్రానిక్ కంపెనీలను బలోపేతం చేయడం అత్యవసరం. ఇది అభివృద్ధి కోసం మాత్రమే కాదు భద్రత కోసం కూడా అవసరం.

ఆధునిక కాలంలో స్వాతంత్ర్యం – సాంకేతికంగా స్వయం ఆధారతే మార్గం.

భారతదేశం దిగుమతి చేసే సెమీకండక్టర్లు, రౌటర్లు, కమ్యూనికేషన్ హార్డువేర్ లపై ఆధారపడటం, సైబర్ యుద్ధాలు మరియు కృత్రిమ మేధస్సు ఆధిపత్యం ఉన్న ఈ కాలంలో, మన దేశ వ్యూహాత్మక సన్నద్ధతను నేరుగా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి మన ముందు ఉంచేది ఒక కొత్త రకం కాలనీయత్వం – ఇది సైనిక ఆక్రమణ కాదు. సాంకేతిక, ఆర్థిక ఆధిపత్యం.

గణాంకాలు చెబుతున్నవి ఏమిటంటే భారత దేశం కేవలం విదేశీ ఉత్పత్తులను కొనడం లేదు– విదేశీ లాభాలను నిధులుగా అందిస్తోంది. విదేశీ వస్తువులపై ఆధారపడే పరిస్థితిని కొనితెచ్చుకుంటోంది. స్వదేశీ సంరక్షణవాదం (protectionism) గురించి కాదు. ఇది భారతదేశ స్వతంత్రతకు సంబంధించింది.

భారతదేశం తన ఎలక్ట్రానిక్ మార్కెట్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది

విదేశీ లాభాల్లో ఆధిపత్యం ఉండడం అంటే భారతీయ వినియోగదారులు నేరుగా విదేశీ సాంకేతిక అభివృద్ధికి నిధులు ఇస్తున్నారు. అమెరికా, చైనా – రెండూ పాకిస్తాన్‌కు సైనిక ఆర్థిక సహాయం అందించిన దేశాలు. అవి భారత మార్కెట్ ద్వారా భారీగా లాభపడుతున్నాయి. ఈ దేశాలకు చెందిన కంపెనీల లాభాలు, తమ రక్షణ సాంకేతికత అభివృద్ధికి తమ వ్యూహాత్మక లక్ష్యాల కోసం, పరోక్షంగా పాకిస్తాన్ సైనిక వ్యవస్థను బలపర్చడానికి వినియోగ పడుతున్నాయి.

స్వదేశీ సిద్ధాంతాల ఆధారంగా జరిగే మార్గదర్శనం కావాలి. ఒంటరిగా ఉండటానికి కాదు, సంస్కృతి ఆధారిత, అసలైన ఆత్మనిర్భరత కోసం.భారతదేశం ఇకపై గ్లోబల్ టెక్నాలజీ వినియోగదారుగా కాకుండా, స్వదేశీ కొత్త ఆవిష్కరణలను సృష్టించి ప్రపంచానికి అందించే దేశంగా మారాల్సిన సమయం ఆసన్నమైంది.

విదేశీ లాభాల్లో ఆధిపత్యం ఉండడం అంటే భారతీయ వినియోగదారులు నేరుగా విదేశీ సాంకేతిక అభివృద్ధికి నిధులు ఇస్తున్నారు. అమెరికా, చైనా – రెండూ పాకిస్తాన్‌కు సైనిక ఆర్థిక సహాయం అందించిన దేశాలు. అవి భారత మార్కెట్ ద్వారా భారీగా లాభపడుతున్నాయి. ఈ దేశాలకు చెందిన కంపెనీల లాభాలు, తమ రక్షణ సాంకేతికత అభివృద్ధికి తమ వ్యూహాత్మక లక్ష్యాల కోసం, పరోక్షంగా పాకిస్తాన్ సైనిక వ్యవస్థను బలపర్చడానికి వినియోగ పడుతున్నాయి.

స్వదేశీ తప్పనిసరి ఆచరణాత్మకం కావాలి

పట్టిక–2 భారతీయ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల మార్కెట్‌లో విదేశీ కంపెనీల ఆర్థిక స్థాయి (2024–25)

క్ర.సం	సంస్థ పేరు	దేశం	భారత్ నుండి వార్షిక ఆదాయం (రూ.లో)	లాభాలు (రూ.లో)	లాభ మార్జిన్ (%)
1	ఫాక్స్‌కాన్	తైవాన్	1.7 లక్షల కోట్లు	10,000 కోట్లు	5.88
2	సామ్‌సంగ్	దక్షిణకొరియా	102.628 కోట్లు	8,188 కోట్లు	7.98
3	ఆపిల్	యునైటెడ్ స్టేట్స్	67,121 కోట్లు	2.746 కోట్లు	4.09
4	డెల్	యునైటెడ్ స్టేట్స్	30,674 కోట్లు	1.740 కోట్లు	5.67
5	జియోమి	చైనా	26,697 కోట్లు	238 కోట్లు	0.89
6	ఎల్‌జి	సౌత్‌ఆఫ్రికా	21,557 కోట్లు	1,511 కోట్లు	7.01
7	బోస్చ్	జర్మనీ	18,087 కోట్లు	554 కోట్లు	3.06
8	హెయిర్	చైనా	11,500 కోట్లు	6350 కోట్లు	55.2
9	పానాసోనిక్	జపాన్	10,000 కోట్లు	11 కోట్లు	3.06
10	సోని	జపాన్	7,663 కోట్లు	167 కోట్లు	2.18
11	ఏబిబి గ్రూప్	స్వీడన్	3,160 కోట్లు	474 కోట్లు	15
12	వన్ ప్లస్	చైనా	150 కోట్లు	2 కోట్లు	1.33

అంతరార్థం

నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం అనేది ప్రజలు జాగృతంగా స్వదేశీ ఆచరణను చేపడితేనే సాధ్యమవు తుంది. అంటే, ఎలక్ట్రానిక్స్, దుస్తులు. ఆహారం, దైనందిన అవసరాల కోసం భారతీయ బ్రాండ్లను ఎంచుకోవడం, భారతీయ పారిశ్రామిక వేత్తలు. స్టార్టప్లు, గ్రామీణ పరిశ్రమలను బలోపేతం చేయడం, ప్రభుత్వ కొనుగోళ్ల విధానాలను దేశీయ సంస్థలకు అనుకూలంగా మార్చడం వంటివి అంతర్భాగం కావాలి.

'స్వదేశీ' అంటే ఒంటరిగా ఉండాలన్న భావన కాదు. ఇది సమతుల్యతను పునఃస్థాపించడమే, అంతర్గత బలాన్ని తిరిగి నిర్మించడమే. మన వినియోగపు అలవాట్లు జాతీయ ప్రయోజనాలకు హానికరం కాకుండా మార్చడమే.

స్వదేశీని అమలు చేస్తే మన దేశీయ పరిశ్రమలు బలపడతాయి, ఎగుమతులు పెరుగుతాయి, యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, రైతులు, మన మాతృమూర్తులు ఆర్థికంగా సాధికారత పొందుతారు.

పట్టిక-3 భారతీయ ఎలక్ట్రానిక్ మార్కెట్లో భారతీయ కంపెనీలు 2024-25

క్ర.సం	సంస్థ పేరు	వార్షిక ఆదాయం (రూ.లో)	లాభం (రూ.లో)	లాభ మార్జిన్ (%)
1	గోద్రెజ్	30,679 కోట్లు	183 కోట్లు	0.6
2	హావెల్స్	22,081 కోట్లు	517 కోట్లు	2.34
3	మైక్రోమాక్స్	15,000 కోట్లు	104 కోట్లు	0.69
4	వోల్టాస్	12,400 కోట్లు	834 కోట్లు	6.72
5	బజాజ్ ఎలక్ట్రికల్స్	4,828 కోట్లు	133 కోట్లు	2.75
6	బ్లూస్టార్	9,685 కోట్లు	194 కోట్లు	2.0
7	టాటాఎలెక్స్	3,729 కోట్లు	784 కోట్లు	21.0
8	ఓరియంట్ ఎలెక్ట్రిక్	3,094 కోట్లు	75 కోట్లు	2.42

స్వదేశీ పిలుపు అనేది కేవలం భావోద్వేగ పిలుపు కాదు. ఇది వ్యూహాత్మక, ఆర్థిక మేల్కొలుపు. ఆపరేషన్ సిందూర్ భారత సైనిక బలాన్ని ఎలా చూపించిందో, ఈ ఆర్థిక యుద్ధం మన పౌరుల చేత గెలవాలి. ఇప్పుడు స్వదేశీ అనేది ఒక సిద్ధాంతం కాదు. అది ఒక ఆవశ్యకత. ఈ సంకల్పయాత్రలో, ప్రతి భారతీయ వినియోగదారుడు ఒక సైనికుడే. భారతీయ ఉత్పత్తు లపై ఖర్చు చేసే ప్రతి రూపాయి భారత సార్వభౌమ త్వానికి, భద్రతకు, భవిష్యత్తుకు బాటలు వేసే ఒక బుల్లెట్ లాంటిదే. ఆయుధాలతో కాకపోయినా, ఆర్థిక వివేకంతో మన దేశాన్ని బలో పేతం చేయడానికి ప్రతిజ్ఞ తీసుకుందాం. మన ఖర్చులు. మన ఎంపికలు, మన దృష్టి స్వదేశీయం చేద్దాం. ఒక శక్తివంతమైన, ఆత్మనిర్భర భారత్ కోసం మనమందరం స్వదేశీతో ముందుకు సాగుదాం.

డా.ఎస్.లింగమూర్తి
అసోసియేట్ ప్రొఫెసర్
కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం

లోగుట్టు

ఉగ్రనీడలో రా

దేశంలో ఏ మూల ముస్లిం మతోన్మాదులు దాడులు చేసి రక్తపాతం సృష్టించినా ఇక తెలంగాణ వైపు, ఆంధ్రప్రదేశ్ వైపు వేలు పెట్టి చూపక తప్పదా? హైదరాబాద్, నిజామాబాద్ తదితర ప్రాంతాలు ముస్లిం మతోన్మాదులకు ఎప్పటి నుంచో అడ్డాలుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో కూడా కొన్ని పట్టణాలు వీళ్లకి ఆలవాలంగా ఉన్నా ఇప్పుడు ఆ వాస్త వాలు వెలుగు చూస్తున్నాయి. అత్యంత దారుణ నేరచరిత్ర కలిగిన ఇద్దరు ఉగ్రవాదులు రెండు దశాబ్దాలుగా ఒకేచోట ఉంటున్నా వారి ఆచూకీ కనుగొనలేకపోవడం నిఘా వర్గాలకు అవమానం కాదా? ఒకవేళ నిఘా వర్గాలకు, పోలీసులకు నిజం తెలిసినా వారిని అదుపు లోకి తీసుకోకుండా ఏ ప్రభుత్వాలు నిరోధించాయి? ఏ శక్తులు అడ్డుపడ్డాయి? పోలీస్ కమిషనరేట్ దగ్గర బాంబులు పేల్చడం, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మాజీ మంత్రి లాల్కృష్ణ అడ్వాణీ హత్యకు కుట్ర వంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారు ఆంధ్రప్రదేశ్లోని అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉంటూ, 30 ఏళ్ల తరువాత పట్టుబడడం దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది.

ఈ ఇద్దరు ఆల్-ఉమ్మ ఉగ్రవాదులు. రాయచోటిలోనే ఉంటూ దేశంలోని మూడు ప్రధాన నగరాలలో విధ్వంసానికి వీళ్లు పన్నాగం పన్నడం మరింత దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. నిఘావర్గాల దాడులలో వీళ్ల దగ్గర ఐఈడీ, పెట్టెల కొద్దీ బాంబులు, పేలుళ్లకు ఉపయోగించే రసాయనాలు పెద్ద ఎత్తున దొరికాయి. ఇదంతా చూస్తుంటే రాయలసీమ ముస్లిం ఉగ్రవాదులకు రక్షణ స్థావరంగా మారినట్టు అనుమానించవలసి వస్తున్నది.

అబూబకర్ సిద్దికి, మహమ్మద్ అలీ అనే ఇద్దరు రాయచోటి పట్టణంలో కిరాణా, వస్త్ర వ్యాపారాలు చేస్తున్నారు. వీళ్లిద్దరూ సోదరులే. ఎక్కడి నుంచో వచ్చి అక్కడి మహిళలను పెళ్లి చేసుకుని, దొంగపేర్లు పెట్టుకుని ఉంటున్నారు. కానీ వీరి నేర చరిత్ర ఘోరమైనది. దేశాన్ని అల్లకల్లోలం చేసిన ఘనత వీళ్లిద్దరిదీ. తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, రాష్ట్ర పోలీసులతో కలసి అరెస్టు చేసే వరకు ఈ కర్కోటకుల గురించి స్థానికులకు తెలియలేదు. కొత్తపల్లి అనే ప్రాంతంలో చీరలు, కిరాణా సరుకులు అమ్ముకుంటూ సాధారణ జీవితం గడుపుతున్నట్టు నటించినప్పటికీ అతి పెద్ద కుట్రకు పథక రచన, మందుగుండు సామగ్రి సిద్ధం చేసుకునే క్రమంలో ఉన్నారు. తమిళనాడు, కర్ణాటకలలో దారుణ నేరాలకు పాల్పడిన ఈ ఇద్దరు, దేశంలో మూడు చోట్ల రక్తపాతం సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు.

1997 నుండి 2011 వరకు ఆల్-ఉమ సంస్థ తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో పలు బాంబు పేలుళ్ల కేసుల్లో ఈ ఇద్దరు నిందితులుగా ఉన్నారని, బీజేపీ నేత అడ్వాణీ రథయాత్ర సందర్భంగా జరిగిన పేలుళ్లు, ఎగ్మోర్ పేలుడులో కూడా ఇద్దరు నిందితులు. 1995 మద్రాసు హిందు మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులో కూడా వీరు నిందితులుగా ఉన్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తురు, కేరళ, తిరుచ్చిలలో బాంబు పేలుళ్లు జరిపారు. 2012 సంవత్సరంలో వేలూరులో డా. అరవిందరెడ్డి హత్య, 2013లో కర్ణాటకలోని మల్లేశ్వర బీజేపీ కార్యాలయంపై బాంబు దాడి ఇలా 10 కేసులలో ప్రధాన నిందితులు. వీరిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రివార్డులు ప్రకటించారు. ఈ అన్నదమ్ములు రాయచోటిలో స్థిరపడిన తరువాతే సౌకర్యంగా కార్యకలాపాలు సాగించారు. దేశంలోను మూడు ప్రధాన నగరాలతో

యలసీమ

పాటు రైల్వేస్టేషన్‌లలో వాటి నెట్‌వర్క్‌కు సంబంధించిన మ్యాపులు దొరికాయి. వీరు సేకరించిన వస్తువులతో 20 నుండి 30 బాంబులు తయారు చేయవచ్చునని పోలీసు ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న విధ్వంసక పదార్థాలను ప్రత్యేక పోలీసులు నిర్వీర్యం చేశారు. అలాంటి కర్కోటకులకు, అసాంఘిక శక్తులకు షెల్టర్ జోన్‌గా రాయలసీమ మారుతోంది. దేశంలో ఎక్కడ, ఏ తీవ్రవాదుల కార్యకలాపాలు జరిగినా మూలాలు ఇక్కడ ఉంటున్నాయని అంటే అతిశయోక్తి కాదు.

కర్నూలు రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కోయ ప్రవీణ్, పోలీస్ సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు ఈ వివరాలు విలేకరులకు వెల్లడించారు. 1995 నాటి పార్సిల్ బాంబు పేలుళ్ల కేసులలో వీరికి సంబంధం ఉంది. 2011లో మదురై బాంబుదాడుల కేసుతో కూడా ఈ ఇద్దరికి సంబంధం ఉంది. ఆ పేలుళ్ల లక్ష్యం బీజేపీ అగ్రనేత అద్వాణీ రథయాత్ర. ఆ దాడుల తరువాత అరెస్టు నుంచి తప్పించుకోవడానికి రాయచోటిలో నివాసముంటున్నారు. దారుణ నేరాలలో సూత్రధారులైన ఈ ఇద్దరిని మద్రాసు ప్రత్యేక పోలీస్ దళం జూలై 2న అరెస్టు చేసింది. మద్రాసు నిఘా పోలీసులు నిందితులు ఇక్కడ ఉన్నారన్న సమాచారంతో స్థానిక ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసులతో 3 నెలలపాటు నిఘావేసి మారువేషాలలో తిరుగుతూ వీరిని అరెస్టు చేశారు.

ఎలా గుర్తించారు?

30 సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు ఉగ్రవాదులపై నాన్ బెయిలబుల్ వారెంట్ ఉంది. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో జరిగిన బాంబు పేలుళ్ల కేసులకు సంబంధించినవే అవి. రాయచోటిలో ఉన్నట్లు అనుమానం రావడంతో తమిళనాడు ఇంటిలిజెన్స్ పోలీసులతో స్థానిక ఎస్పీ ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసారు. కొత్తపల్లెలో ఉంటున్న అమానుల్లాయే అబూబకర్ సిద్దికి అనీ, మన్సూర్‌ను మహమ్మద్ అలీగా గుర్తించారు. ఎస్పీకి సరైన సమాచారం రావడంతో అర్ధరాత్రి స్థానిక పోలీసుల సహాయంతో ఉగ్రవాదులను అదుపులోకి తీసుకొని తమిళనాడు పోలీసులు చెన్నై తరలించారు.

కరుడుగట్టిన ఈ నేరగాళ్ల గతాన్ని బట్టి నిందితుల ఇండ్లను సోదా చేస్తే దిమ్మతిరిగిపోయే రహస్యాలు బయటపడ్డాయి. బాంబుల తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకొన్నారు. కత్తులు, బాకులు, కొడవళ్లు 2 ల్యాప్‌టాప్‌లు, ప్రధాన నగరాల మ్యాపులు, రైల్వే స్టేషన్ల వివరాలు, బైనాక్యులర్లు, సెల్‌ఫోన్‌లు, వాకీటాకీలు స్వాధీనం చేసుకొన్నవాటిలో ఉన్నాయి. ఇంకా, ఫ్యూయల్ ఆయిల్‌తో కలిపిన అమోనియం నైట్రేట్, ఇంప్రొవేజ్ ఎక్స్ ప్లోజివ్ స్లర్రీ ఎక్స్‌ప్లోజివ్ పి.ఇ.టి.ఎన్ తో నిండిన 20 కిలోల సూట్ కేసు, మరొక్క సూట్‌కేసులో ఐ.ఇ.డి., గన్పౌడర్, డాగర్, టైమలర్లు పేలుళ్ల సమయంలో తీవ్ర గాయాలు అయ్యేందుకు ఉపయోగించే బోల్టులు, బాలు, అబూబకర్ తమిళంలో రాసిన డైరీలు, కొన్ని ప్రధాన పత్రాలు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్పీ పాత్రికేయులకు వివరించారు. దేశంలో పలు నగరాలకు సంబంధించిన చాలా వివరాలు వీళ్ల దగ్గర ఉన్నాయి. తరలించేందుకు బాంబులు సిద్ధంగా ఉంచారు. బాంబులు పేల్చి ఉండి ఉంటే చాలా ప్రాణ, ఆస్తినష్టం జరిగి వుండేదని వీరు ఏమైనా బాంబులను తరలించారా, ఎక్కడికి తరలించాలని సిద్ధంగా ఉంచుకొన్నారో విచారణలో తెలుస్తుందని పోలీస్ డైరెక్టర్ జనరల్ పేర్కొన్నారు. సోదాల సమయములో అబూబకర్ సిద్ధికి భార్య సైరాబాను మహమ్మద్ అలి భార్య షేక్ షమీమ్ మహళా పోలీసులను దుర్భాషలాడుతూ, దాడి చేసేందుకు ప్రయత్నించారు. వీరిని అరెస్టు చేసి పోలీసులు కడప జైలుకు తరలించారు.

ఎంతమందిని తయారు చేశారో?

30 సంవత్సరాలుగా ఉంటూ తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న వీరు తీవ్రవాద భావజాలాన్ని ముస్లిం యువతకు నూరిపోసి ఎంతమందిని తీవ్రవాదం వైపునకు మరల్చారో అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎవరి సహకారం లేకుండా ఇక్కడ నివాసం ఏర్పరుచుకోవడం, వివాహం చేసుకోవడం జరగదు. ఇక్కడ వీరి కార్యకలాపాలకు ఎవరు సహకరించారో ఎంతమంది వీరి భావజాలానికి ఆకర్షితులయ్యారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముస్లింలు అధికంగా కలిగిన కడప, మదనపల్లి, మరికొన్ని ప్రాంతాల్లో వీరి అనుచరవర్గం ఉన్నట్లు తెలుస్తోంది. రాయచోటిలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆల్-ఉమ తీవ్రవాద భావజాలంతో జరిగి వుండవచ్చుననే అనుమానాలు తలెత్తుతున్నాయి. పోలీసులు లోతుగా విచారణ చేస్తే మరికొన్ని ప్రాంతాల్లో వీరి అనుచరులు ఉన్నారా? లేరా అన్న నిజానిజాలు తెలుస్తాయి.

వీరి లక్ష్యం ఏమిటి?

దేశంలో పేలుళ్ల ద్వారా మారణహోమం సృష్టించడం, ఆస్తి, ప్రాణనష్టం చేసి అశాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా ఆల్ ఉమ తీవ్రవాద సంస్థ పని చేస్తున్నది. 1995 నుండి 2013 వరకు దక్షిణ భారతదేశంలో చాలా ప్రాంతాలలో ఉగ్రదాడులు జరిపింది. ఎన్నో ఉగ్రవాద సంస్థలతో స్నేహభావం పెట్టుకొని వీరి కార్యకలాపాలను అడ్డూ అదుపూ లేకుండా చేశారు. 1995 నుండి రాయచోటిలో ఉంటు వీరు ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నారు. స్థానికంగా దొరికే వస్తువులతో నట్లు, బోల్డులు, బాల్స్, టైమర్‌లను బాంబుల తయారికి సేకరించి నట్లు పోలీసుల సోదాలలో బయటపడింది.

లోపం శాపంగా మారక ముందే మేల్కొనాలి

దేశంలో ఎన్ని మసీదులు ఉన్నాయి... ఎన్ని మదరసాలు ఉన్నాయి, ఎన్ని చర్చిలు ఉన్నాయి అన్న లెక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర లేదు. నిర్వాహకులు ఎవరు ఆదాయ, వ్యయ లెక్కలు ప్రభుత్వానికి తెలువరు. ఎవరు వస్తున్నారో, పోతున్నారో, మదరసాలో ఏమి బోధిస్తున్నారో బయటికి తెలియదు. హిందు దేవాలయాలు, సంస్థల పైన పెత్తనం చేలాయిస్తున్న ప్రభుత్వాలు, మసీదులు, చర్చిలు, మదరసాల పట్ల ఉదాసీనంగా ప్రవర్తించడం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం లోపంగా మారింది. ఈ లోపమే శాపంగా మారి దేశభద్రత, ప్రజల రక్షణపై ప్రభావం చూపుతుంది. ఉగ్రవాదం పట్ల యువత ఆకర్షితులు కాకముందే పటిష్టమయిన భద్రత ఏర్పాటు చేసి దేశభద్రతలో ఎలాంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవడం అవసరం.

– డి. సురేష్ కుమార్

ప్రజాస్వామ్య వ్యవస్థలకు తల్లి భారత్!

'భా'రతదేశంలో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి' మన ప్రధాని నరేంద్ర మోదీ తన ఘనా పర్యటనలో చెప్పిన మాట ఇది. 'నేను మళ్లీ చెబుతున్నాను, భారత్‌లో 2,500 రాజకీయ పక్షాలు ఉన్నాయి' అన్నారాయన చిరునవ్వుతో. మొదటిసారి ఆ మాట చెప్పగానే ఆయన ప్రసంగిస్తున్న ఆ దేశ పార్లమెంట్ విస్తుపోయింది. గుసగుసలు కూడా మొదలయ్యాయి. ప్రజాస్వామ్యం అన్న అంశం మీద ఆ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. నిజానికి భారత్ ప్రజాస్వామిక వ్యవస్థలకు తల్లి వంటిదని ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, పారదర్శకత ముఖ్యమని అన్నారు. ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, ప్రజలను ఏకం చేస్తుందని పౌరుల గౌరవాన్ని నిలుపుతుందని, హక్కులను కాపాడుతుందని చెప్పారు మోదీ. మా వరకు ప్రజాస్వామ్యం ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అదొక మౌలిక విలువ అని కూడా చెప్పారు. భారత్‌లో ఉన్న అపారమైన వైవిధ్యమే ప్రజాస్వామ్యానికి బలమని, 20 రాజకీయ పక్షాలు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయని 22 భాషలకు అధికార హోదా ఉందని, నిజానికి తమకు వేలాది భాషలు, వందలాది మాండలీకాలు ఉన్నాయని తెలియచేశారు. భారత్‌కు ఎవరు వచ్చినా వారికి సాదర స్వాగతం పలకడానికి కారణమే ఈ వైవిధ్యమని మోదీ తెలియచేశారు. అలాగే భారతీయులు ఎక్కడికి వెళ్లినా అక్కడి వారితో సులభంగా మమేకం కావడానికి కూడా కారణం ఇదేనని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఏం జరుగుతోంది? అక్కడ టీఎంసీ అనే పార్టీ అధికారంలో ఉంది. వాళ్లు బీజేపీ కార్యకర్తలని చంపుతారు. సీపీఎం కార్యకర్తలని కూడా వదలరు. కాంగ్రెస్ వారన్నా సహించరు. వాళ్లకి ఎవరు ఇష్టం లేకపోతే వాళ్లని తరిమి తరిమి కొడతారు. ఆఖరికి వాళ్ల పార్టీలో ఎవరు నచ్చక పోయినా కూడా ఇంతేనని తేలింది. విద్యావ్యాప్తి, గ్రంథాలయ శాఖ మంత్రి సిద్దికి చౌధురికి తన పార్టీ కార్యకర్తల నుంచే ఇలాంటి

యూపీ ధాబాలో తాజుమ్ముల్ కాస్తా గోపాల్ అయ్యాడు

ఉత్తరాదిన అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే కార్యక్రమం కన్వార్‌యాత్ర. అంటే కావడి యాత్ర. ఈ యాత్ర నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో పెద్ద వివాదమే బయటపడింది. తాము ఎంతో పవిత్రంగా ఆచరించే ఈ యాత్రలో పర మతస్థుల ప్రమేయాన్ని హిందువులు అంగీకరించరు. అలాంటిది తాజమ్ముల్ అనే ముస్లిం గోపాల్ పేరుతో ఒక ధాబాలో కొనసాగడమే వివాదానికి దారి తీసింది. జాతీయ రహదారి 58 వద్ద ఉన్న పండిట్‌జీ వైష్ణోదేవి ధాబాలో ఇది జరిగింది. తరువాత వెల్లడైన తీవ్ర ఆగ్రహావేశాల నేపథ్యంలో ఈ ధాబాను మూసివేశారు. తాను యజమాని సూచన మేరకే, హిందూ సంఘాల కన్నుకప్పి గోపాల్ అని పేరుతో చలామణి అయ్యానని తాజుమ్ముల్ జాతీయ మీడియాకు చెప్పాడు. ఎలా తెలిసిందో ఏమో, హిందూ సంఘాల సభ్యులు కొందరు ధాబాలోకి వచ్చి తాజుమ్ముల్ అనే గోపాల్‌ను నిలదీశారు. చివరికి అతడు ఏ మతస్థుడో తేల్చుకోవడానికి అతడి పేంటును కూడా విప్పారు. జూన్ 28న జరిగిన ఈ ఘటన పెద్ద వివాదమే రేపింది. స్వామి యశోవీర్ జీ మహరాజ్ నాయకత్వంలో కొన్ని బృందాలు ఇలాంటి వారి ఆచూకీ కోసం ధాబాలలో గాలిస్తూ ఇతడు పనిచేస్తున్న దానిలోకి కూడా వచ్చారు. కన్వార్ యాత్ర జరిగే మార్గాలలో ఉన్న ధాబాల నిర్వాహకుల పేర్లు ప్రదర్శించాలని గతంలోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దానితోనే ఇప్పుడు ఈ హిందూ బృందాలు హిందువేతరుల వేట మొదలుపెట్టారు. ఈ సంవత్సరం కూడా కన్వార్ యాత్ర నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వాహకుల పేర్లు ప్రదర్శించాలంటూ నిబంధన విధించడంతో ఇది కోర్టుల జోక్యం వరకు వెళుతుందని కొందరు అంటున్నారు. ఇందుకు కారణం, కొన్ని విపక్షాలు. కన్వార్ యాత్ర దారి పొడవునా ధాబాల అధిపతులు, అందులో పనిచేసే వారి పేర్లు వాటి ఎదుట ప్రదర్శించాలని ఆదేశాలు ఉన్నాయి. ముజఫర్‌నగర్ ఎమ్మెల్యే కపిల్ దేవ్ అగర్వాల్ కూడా ధాబాలన్నీ ఆయా వివరాలను ముంగిట

మమత రాజ్యంలో తీవ్ర సెక్యులర్ వ్రతభంగం



అనుభవం ఎదురైంది. జూలై 3న ఈయన ప్రయాణిస్తున్న కారు మీద టీఎంసీ కార్యకర్తలు రాళ్లు విసిరారు. కారుని ధ్వంసం చేశారు. నన్ను చంపేయాలని అనుకున్నారు తెలుసా అంటున్నారాయన. అన్నట్టు పోలీసులు కూడా అంతే. మమ్మల్ని చావగొట్టారు కేసు పెట్టండి అంటే, ఆ బాధ్యత వాళ్లు నిర్వర్తించాలన్న సంగతి పోలీసులు మరచిపోయారు. నేనే వెళ్లి పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని సాక్షాత్తు మంత్రిగారే చెప్పారు పాపం.

'ఇది నన్ను చంపడానికో కుట్ర. నా కారు మీద, నా కాన్వాయ్‌లోని కార్ల మీద రాళ్లు విసిరారు.' అని సిద్దికి చెప్పారు. కానీ ఈ విధ్వంసం గురించి ఆయన నిజం చెప్పేశారు. ముందస్తు తర్ఫీదు లేదో ఏమో, ఇది ఒక అవినీతి పరుడైన పంచాయతీ స్థాయి టీఎంసీ నాయకుడి నిర్వాకమేనని ఆయన చెప్పేశారు. తూర్పు బర్ద్వాన్ జిల్లా, మోంతేశ్వర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించినప్పుడు ఈ ఉదంతం జరిగింది. స్థానిక పోలీసులంతా చోద్యం చూశారే తప్ప, ఎలాంటి చర్య తీసుకోలేదని వాపోయారు మంత్రివర్యులు. అంత రహస్యం ఎందుకోగాని, మంత్రిగారు అలా చెబుతున్నారు గాని, ఈ ఘటన మీద దర్యాప్తు చేస్తున్నాం అని పేరు వెల్లడించడానికి ఇష్టం లేని ఒక ఉన్నతాధికారి చెప్పారు. అన్నట్టు సిద్దికిది ద్వంద్వ సభ్యత్వం. ఆయన జమాత్ ఉలేమా ఇ హింద్ పశ్చిమ బెంగాల్ శాఖ అధ్యక్షుడు. టీఎంసీ తరఫున పోటీ చేస్తూ ఉంటారు. 2021లో మోంతేశ్వర్ నియోజకవర్గంలోనే బీజేపీ అభ్యర్థి మీద 26 వేల ఓట్లతో విజయం సాధించారు. ఇంకొక సంగతి కూడా ఉంది. ఈయన కారు, కాన్వాయ్ సహా వెళుతుండగా నల్ల జెండాలు చూపించారు టీఎంసీ కార్యకర్తలు. "దొంగోడు", "బలవంతపు వసూళ్లు గాడు" అని నినాదాలు కూడా ఇచ్చారట టీఎంసీ కార్యకర్తలే. మరీ మంత్రిగారన్న స్పృహ కూడా లేకుండా కొందరు చెప్పులు కూడా విసిరారట. మోంతేశ్వర్ స్థానికులు మంత్రిగారి పట్ల తమ నిరసన తెలియ చేశారని మోంతేశ్వర్ గ్రామ పంచాయత్ పార్టీ అధినేత రఫీకుల్ ఇస్లామ్ షేక్ ప్రకటించారు. సిద్దికి అవినీతిపరుడు. డబ్బు గుంజే పనిలో నిష్ణాతుడు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మళ్లీ ఇక్కడికి రాలేదు. ఇన్నాళ్లకి రావడంతో హఠాత్తుగా ప్రజలలో ఉద్రేకం ఎగిసిపడిందంతే, కుట్రా గట్రా ఏం లేదు అంటున్నాడు గ్రామ పంచాయతీ నేత. అసలు డబ్బు గుంజే పని చేసేది అతడే అని మంత్రిగారు వెంటనే సమాధానం ఇచ్చారు. దీని మీద టీఎంసీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందని సిద్దికి ప్రకటించినప్పటికి ఆ పార్టీ నేతలు పట్టించుకునే వాతావరణం ఏదీ కానరావడం లేదు. ఇప్పుడే ఏమైంది? టీఎంసీ మంత్రుల, పార్టీ అవినీతి మీద ప్రజలు మంచి వేడి మీద ఉన్నారు. ఇలాంటివి ముందు ముందు ఇంకా చూస్తారు అని అని వ్యాఖ్యానించారు కోల్‌కతా బీజేపీ నేత సజల్ ఘోష్. అయినా ఒక టీఎంసీ ముస్లిం ఎమ్మెల్యే మీద టీఎంసీ కార్యకర్తలే దాడి చేయడం నాయకత్వం సెక్యులర్ వ్రత భంగంగా భావిస్తుందేమో చూడాలి.

ప్రదర్శించవలసిందేనని ఆదేశించారు. ఈ అంశం గతంలోనే సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. సుప్రీంకోర్టు ప్రభుత్వ నిర్ణయం మీద స్టే కూడా ఇచ్చింది. ధాబా ఎవరు నిర్వహిస్తున్నారన్న విషయం గురించి మేం అడగడం లేదు. యజమాని, సిబ్బంది పేర్లు మాత్రం తెలియచేయాలని చెబుతున్నాం అంటున్నాయి అధికార వర్గాలు. అందుకే కన్వార్ యాత్ర జరిగే 540 కిలోమీటర్ల మేర ఉన్న ధాబాల ఎదుట ఆ పేర్లతో ఉన్న బోర్డులు కనిపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అయినప్పటికి కొందరు మోసం చేస్తున్నారని అర్థమవుతున్నది. దీనితో భక్తులంతా క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లించాలని, దీనితో ఎవరైనా వాస్తవాలు మరుగుపరిస్తే బయటపడి పోతుందని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి సంజయ్ చౌధురి సూచించారు.

వీహెచ్‌పీ కార్యకర్తలు కూడా ప్రతి ధాబాను తనిఖీ చేస్తూ లోపల హిందూ దేవీదేవతల బొమ్మలు, డబ్బు ఉంచే పెట్టె దగ్గర వరాహ అవతారం బొమ్మ ఉన్నాయో లేదో కూడా తనిఖీ చేస్తున్నారు. కన్వార్ యాత్రికుల సౌకర్యం కోసం ఉల్లిపాయ, వెల్లుల్లి కూడా ఉపయోగించవద్దని ధాబా యజమానులకు వారు సూచిస్తున్నారు. ఇవన్నీ కొన్ని ప్రత్యేక ఆరాధనలలో హిందువులకు నిషేధం. కానీ హిందువుల మనోభావాలకు పెద్దగా విలువ ఇవ్వని సెక్యులరిస్టులు, ముస్లిం మతోన్మాద ఎమ్మెల్యేలు గోల ప్రారంభించారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భారత్‌లో ఉన్న ఉమ్మడి సంస్కృతిని బీజేపీవారు ధ్వంసం చేస్తున్నారని వాపోయాడు. ఆహార జిహాద్‌ను అమలులోకి తెస్తున్న కొన్ని వర్గాల నుంచి హిందూ మనోభావాలను రక్షించుకోవడానికి ఈ చర్యలు తప్పవని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది ముస్లిం మతోన్మాదులకి సిగ్గూ శరం ఉండవు. బక్రీద్‌నాడు గోవధ చేయరాదని అంటే వారికి తీవ్ర ఆగ్రహం వస్తుంది. అది హిందూ ఆధిపత్యం కింద భావిస్తారే తప్ప,వారి మనోభావాలను గౌరవించవలసి ఉంటుందన్న ఇంగిత జ్ఞానం వారు ఎప్పుడూ ప్రదర్శించరు. భక్తి ప్రపత్తులతో మైళ్ల కొద్ది భుజాన కావళ్లతో నడచి గంగకు వెళ్లే ఆ యాత్రికుల మనోభావాలను గౌరవించాలన్న విజ్ఞత ప్రదర్శించడానికి కూడా ఆ ధాబా యజమానులు నిరాకరిస్తున్నరన్నమాట. ఇందులో హిందువులు కూడా ఉన్నారు. వారి ధాబాలను కూడా తనిఖీ చేయవలసి వచ్చింది. కాబట్టి ఇది మనోభావాలను గౌరవించుకునే ప్రక్రియ తప్ప మరొకటి కాదన్నదే అక్కడి హిందూ సంఘాల వాదన.

ఇంత వింత వివాహమా!

ఆయన పేరు పెడ్రో హుమేలులా. మామూలు వాడేమీ కాదు. సెలిబ్రిటీ లెక్క. ఆయన పెళ్లంటే మాటలా? అందుకే మరి, ఆయన పెళ్లికి సంబంధించిన వీడియో కొద్దిరోజుల క్రితం ప్రపంచం ముందుకొచ్చింది. పెళ్లికూతురు మూతిని చిన్న తాడుతో కట్టేశారు. అక్కడ మూడు ముళ్ల సంప్రదాయం ఉండదు కాబట్టి, మెడలో వేయవలసిన తాడు మూతికి వేశారులే అనుకోకండి. ఉల్లిపొరను తలపించే తెల్లటి గౌను పెళ్లికూతురు ధరించింది, కానీ వధూవరులకి వయసు మరీ ఎక్కువ కాబోలు. ఆయన మామూలు మనిషంత ఉంటే, పెళ్లికుమార్తె గజం బద్దంతే ఉంది. పెళ్లికూతురు కొన్నాళ్లాగితే పెద్దదవడం ఖాయం. అయితే ఒక ప్రమాదం ఉంది. అప్పుడు వరుడిని అమాంతం చంపి విందు చేసుకున్నా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఆ వధువు ఓ మొసలి చిన్నారి. ఆడది. ఈ వింత పెళ్లే మెక్సికోలో జరిగింది. వివాహానికి ముందు నగరంలో పెళ్లికూతురుని ఊరేగించారు కూడా. ప్రతి ఇంటి వద్ద ఆపారు. ఆ ఇంట్లో వారు బయటకొచ్చి అభినందన సూచకంగా నృత్యాలు ప్రదర్శించారు. నెక్స్‌టా టీవీ వైరల్ చేసిన ఈ వీడియోను చాలా చానళ్లు అందుకుని విడుదల చేశాయి. ఆ పెళ్లి వార్త భజంత్రీల మాదిరిగా సామాజిక మాధ్యమాలను హోరెత్తించింది. వారి ఆచారం మేరకు పెళ్లికుమార్తెను పెళ్లికుమారుడు ముద్దు పెట్టుకునే తంతు కూడా యథావిధిగా పూర్తి చేశారు. అది (ముద్దుకాదు, పెళ్లి) పెడ్రోగారింట రెండు వందల ఏళ్లుగా వస్తున్న ఆచారమట. మెక్సికో నగర మేయర్ గారు ఈ ఆడ మొసలిని వివాహమాడారని, దీనివల్ల బాగా చేపలు దొరకడమే కాకుండా, సంపద కూడా దక్కుతుందని ఇప్పుడు జనం భరోసాగా ఉన్నారట. పంటలు కూడా పుష్కలంగా పండుతాయట. వీరి కుటుంబం శాన్ పెడ్రో నగరంలో ఉంటోంది. 230 ఏళ్లుగా అమలులో ఉన్న ఈ ఆచారం ఎందుకూ అంటే, వారి తెగలన్నీ ఐకమత్యంగా ఉండడానికేనట. ఈ పెళ్లిలో ఏ మొసలి అయినా పెళ్లిపీటలు ఎక్కవచ్చునని అనుకుంటే పొరపాటు. ఉత్తర అమెరికాలో ప్రధానంగా దొరికే కేమాన్ జాతి మొసలికి మాత్రమే ఆ అర్హత ఉంటుంది. రెండేళ్ల క్రితం ఇలాంటి వివాహ వేడుకే మరొకటి జరిగింది. నాటి మేయర్ విక్టర్ హ్యూగో సోసా మొసలిని వివాహం చేసుకున్నారు. అయితే హ్యూగో గారు మంచి సరసుడల్లే ఉంది. వివాహం చేసుకుంటేనే చాలదు, భార్యాభర్తలకు పరస్పర అనురాగం ఉండాలి. అప్పుడే వివాహం విజయవంతం అయినట్టు. మా ఇద్దరి మధ్య అలాంటి అన్యోన్యత ఉంది సమా! అన్నాడట.

కేరళ పర్యాటక ర
పాక్ గూఢచారి

జ్యోతి మల్హోత్రా–ఈ పేరు గుర్తుండే ఉంటుంది. పాకిస్తాన్‌కు రహస్యాలు చేరేసే భారతీయ మహిళ. అబ్బో! పెద్ద వ్యవహారమే. పెహల్గామ్ దాడికి ముందు ఈవిడ కశ్మీర్‌ను సందర్శించిందట. పూరీలో ఇంకొకామెతో పథక రచన చేసింది. సమాచార హక్కు చట్టం మేరకు బయటపడిన ఒక సమాచారం మేరకు జ్యోతి కేరళ కూడా వెళ్లింది. అది కూడా మార్క్సిస్టు ప్రభుత్వం ఆహ్వానం మేరకు! కేరళ పర్యాటక రంగాన్ని ఎలా ఉద్ధరించాలో మీరే మాకు మార్గ దర్శనం చేయాలని కోరి మరీ మార్క్సిస్టు ప్రభుత్వం ఆవిడని రాష్ట్రానికి రప్పించింది. అదే ఇప్పుడు తాజా వివాదంగా వినుతికెక్కింది. ఆపరేషన్ సిందూర్ తరువాత మే 16న ఈమె ఘనకార్యాలన్నీ ఒక్కొక్కటిగా బహిర్గతమయ్యాయి. కేరళ పర్యాటక శాఖ జనవరి 1, 2024 నుంచి మే 21, 2025 వరకు 41 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లని ఎంపిక చేసింది. అందులో భాగంగానే జ్యోతి కన్నూర్, కొజికోడ్, కొచ్చిన్, అళప్పుజ, మున్నార్ వంటి ప్రదేశాలలో తిరిగింది. ఇందుకు ఆమెకు యావత్తు ఖర్చులు భరించడమే కాదు, కొంత పారితోషికం కూడా ముట్టచెప్పింది ఎర్ర ప్రభుత్వం. వాళ్ల



పాకిస్తాన్, ఉగ్ర

పాలిత ప్రాంతంలో ఘాతుకాలు జరిగిపోతున్నాయని పేలాడు. పనిలో పనిగా గాజా, ఇరాన్‌లలో ఇజ్రాయెల్ సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుంటున్నదని కూడా ఆరోపించాడు. అన్నట్టు అమాయకులను ఎక్కడ ఎవరు చంపినా పాకిస్తాన్ వ్యతిరేకిస్తుందని ప్రపంచం విస్తుపోయే వ్యాఖ్య కూడా చేశాడు.

ఇంకొక విషయం కూడా గమనించాలి. అఫ్ఘానిస్తాన్ నుంచి తమ భూభాగంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన 30 మంది ఉగ్రవాదులను పాకిస్తాన్ సైన్యం కాల్చి చంపిందట. ఆ దేశ సైన్యం జూలై 4న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది. ఉత్తర వజీరిస్తాన్ జిల్లా ఖైబర్ ఫక్తుంక్వా ప్రాంతంలో ఈ ఉగ్రవాదులు తారసపడ్డారు. వీరంతా కూడా పాకిస్తాన్ తాలిబన్. ఈ సంస్థనే తెహ్రీక్ ఈ తాలిబన్ అని పిలుస్తారు. ముప్పయ్ మందిని కాల్చి పారేసి వాళ్ల దగ్గర ఉన్న మందుగుండు కూడా స్వాధీనం చేసుకున్నట్టు సైన్యం తన ప్రకటనలో వెల్లడించింది. ఇంతకు మించి వివరాలు ఏవీ ఆ ప్రకటనలో లేవు. అయితే ఒక ఆరోపణ మాత్రం పాకిస్తాన్ చేస్తోంది. ఈ ఉగ్రవాదులంతా భారత్ మద్దతు ఉన్నవారేనని అంటోంది. అలాగే విదేశీ మద్దతు ఉన్న ఉగ్రవాదులు తమ భూభాగం వినియోగించుకోకుండా అఫ్ఘానిస్తాన్

పాకిస్తాన్ నేతలను చూసి పాములు కూడా విస్తుపోవలసిందే. నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించడం అంటే ఏమిటో కూడా ఆ దేశం నుంచి తెలుసుకోవలసిందే. ఇటీవల అజర్‌బైజాన్‌లో జరిగిన ఆర్థిక సహకార సంస్థ సమావేశంలో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట చూడండి! పెహల్గామ్ వద్ద జరిగిన కాల్పులు దురదృష్టకరమే. కానీ దానిని అడ్డం పెట్టుకుని భారత్ ఆసియా ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించాలని చూస్తోంది అన్నాడు. బైసారన్‌లో ఉగ్రవాదుల దాడి నెపంతో వైషమ్యాలను రెచ్చగొడుతున్నదని తేల్చి పారేశాడు. కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికల మీద ప్రస్తావించరాదన్న సూత్రాన్ని షరీఫ్ పూర్తిగా విస్మరించాడు. ఆ కేంద్ర

ంగం,

సంగతి ఏమైనా మేం మాత్రం మా రాష్ట్ర పర్యాటక రంగాన్ని ఉద్ధరించడానికే వాళ్లందరినీ పిలిచాం అంటున్నాడు ఆ శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్. ఇప్పుడు జ్యోతి మీద ఈ ఆరోపణలు వచ్చినంత మాత్రాన పాకిస్తాన్‌కు ఆమె చేసిన గూఢచర్యానికి రాష్ట్ర ప్రభుత్వం సౌకర్యాలు కల్పించిందంటారా ఏమిటి? అంటూ ఎదురు వాదిస్తున్నాడాయన. అంత మాత్రాన మేమేమీ వెనక్కి తగ్గం, యథాప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి మా కృషి మేం చేస్తాం అంటున్నాడు కూడా.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త రూపునిచ్చిన యోగి గోరక్షణ

ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని అద్భుతాలు సృష్టించింది. భారతీయ సంప్రదాయ జీవనంలో మనం మరచిన కొన్ని అంశాలను గుర్తు చేసి, గ్రామీణ వ్యవస్థకు, ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించడం అందులో ఒకటి. గోవు హిందువులకు పవిత్ర జీవి. జాతీయ జంతువు. అంతేకాదు, అదొక గొప్ప ఆర్థిక వనరు. ఈ రెండింటిని ఉపయోగించుకుని పల్లె జీవితానికి కొత్త వెలుగును తెచ్చుకుంది ఆ రాష్ట్రం. దేశంలోని పశుసంపదలో 16 శాతం ఆ రాష్ట్రంలోనే ఉంది. ఈ సంపదను పరిరక్షించుకుంటూ మరింత వృద్ధి చేసుకుంటున్న రాష్ట్రం కూడా అదే. యోగి ప్రభుత్వం పశు సంపద రక్షణ చేస్తూ, ఆ పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజానికి బాటలు వేసుకుంటున్నది. కేవలం గోమూత్రం, గోమయాలీంతో వివిధ ఉత్పత్తులు చేయిస్తూ దాని ద్వారా యువతకు, మహిళలకు గణనీయమైన స్థాయిలో జీవనోపాధికి మార్గాలు చూపుతున్నది.

ఐదారు సంవత్సరాల క్రితం వరకు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉండేది. ఎవరికీ చెందని ఆవులకు రక్షణ ఉండేది కాదు. వాటి రక్షణకు ఎలాంటి పథకాలు లేక ఎక్కువ కసాయి కేంద్రాలకు తరలిపోతూ ఉండేవి. 2019లో 20వ పశుసంపద గణన జరిపారు. దాని ప్రకారం ఉత్తర్‌ప్రదేశ్ పశు సంపద 19 మిలియన్‌లు. అంటే పదిలక్షలు తక్కువగా రెండుకోట్లు. ఇందులో దాదాపు లక్షా 18వేల ఆవులు ఎవరికీ చెందనివిగా తిరగాడుతూ ఉండేవి. 2017 ప్రకారం ఇలాంటి గోవుల సంఖ్య దాదాపు లక్ష. వంద మాత్రమే గోరక్షణ కేంద్రాలు ఉండేవి. వ్యాక్సినేషన్ కూడా పరిమితమే. గోపాలుర సంక్షేమానికి కూడా సరైన పథకాలు లేవు. డెయిరీ నిర్వహణ పథకాలు కూడా లేవు. అందుకే ఎవరికీ చెందని ఆవులను ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కబేళాలకు అమ్మేసేవారు. దీనితో కొన్ని సందర్భాలలో సామాజిక ఉద్రిక్తతలు కూడా చెలరేగేవి.గోరక్‌నాథ్ పీఠం అధిపతిగా యోగి 2017లో గోరక్షణకు నడుం కట్టారు. పశు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం మొదలయింది. జనవరి 2,2019న ఎవరికీ చెందని ఆవుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక పథకం ప్రవేశపెట్టింది. ఇలాంటి ఒక దేశంలో మొదటిసారి అమలులోకి వచ్చింది. అది యోగి ప్రభుత్వ ఘనత. ఫలితంగా ఈ రోజు రాష్ట్రంలో 7,717 గోరక్షణ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో లక్షా పాతికవేల ఆవులు ఉన్నాయి. వీటి కోసం రోజుకు రూ 7.5 కోట్లు వెచ్చిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. అంటే ఒక్క ఆవుకు రూ. 50 వంతున కేటాయించింది. గోరక్షణ కేంద్రాల మౌలిక వ్యవస్థ విస్తరణకు మరొక రూ. 1.6 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో రోజుకు 5,500 టన్నుల గోమయం ఉత్పత్తి అవుతుంది. దీనినే కంపోస్ట్ ఎరువుగా, మొక్కలకు కుండీలుగా, అగరబత్తీలుగా, పిడకలుగా, సహజ క్రిమి సంహారకంగా రూపొందిస్తున్నారు. వీటి తయారీ ప్రధానంగా మహిళలే ఉండే సెల్ఫ్‌హెల్ప్ బృందాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు యూపీ పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది.

వాదులు, నీతులు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నదే ఆ గొప్ప సలహా. పాకిస్తాన్‌లో బలోచ్ లిబరేషన్ ఆర్మీ, పాకిస్తాన్ తాలిబన్ సంస్థలు ఏదైనా హింసాకాండకు పాల్పడితే, ఆ రెండు సంస్థలు భారత్ ప్రోద్బలంతోనే పాకిస్తాన్‌లో అల్లర్లు సృష్టిస్తున్నాయని ఆరోపించడం పాకిస్తాన్‌కు మామూలే. ఏప్రిల్ నుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరువాత ఈ ఆరోపణను పాకిస్తాన్ తీవ్రం చేసింది. తాజాగా 30 మంది ఉగ్రవాదులను చంపినందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ సైనికులను అభినందిం చారు. గమనించవలసిన మరొక అంశం– ఒక్క ఈ ఏప్రిల్ మాసంలోనే పాకిస్తాన్ సేనలు 54 మంది ఉగ్రవాదులను కాల్చి చంపాయి. మరొక పక్క పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల హింస పెరిగిపోతోంది. ఇందుకు ప్రధాన కారణం పాకిస్తాన్ తాలిబన్ అని ఆరోపణ ఉంది. ఉగ్రవాదులను చంపరాదని, వారితో చర్చలు జరపాలని, నచ్చ చెప్పాలని పదే పదే ఉచిత సలహాలు ఇచ్చే నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా, పీడీపీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ ఉగ్రవాదులను అదే పనిగా కాల్చి పారేస్తున్న పాకిస్తాన్ చర్యను ఏ విధంగా చూస్తారు? దేశంలో చొరబడుతున్న ఉగ్రవాదులతో చర్చలు జరపాలని పాకిస్తాన్ కూడా అంటుందా?

బలోచ్ తిరుగుబాటుదారులు కూడా ఇంకొక అడుగు ముందుకు వేశారు. అసలు పాకిస్తాన్ ఏర్పాటుచేసిన కౌంటర్ టెర్రరిజం డిపార్టుమెంటునే మేం గుర్తించడం లేదని ప్రకటించారు. ఇటీవల బెలూచిస్తాన్‌లో జరిగిన రెండు పెద్ద దాడులు తమ పనేనని తిరుగుబాటుదారులు వెల్లడించారు. మస్తుంగ్ పట్టణం ఆక్రమణ, అమ్చ్ ప్రాంతం స్వాధీనం పూర్తయిందని కూడా తిరుగుబాటుదారులు తెలియ చేశారు. అమ్చ్ ప్రాంతంలో బలోచ్ వీరులు సాధారణ కాల్పులతో పాటు ఐఈడీ పేలుళ్లు కూడా జరిపి, కనీసం ఏడుగురు పాకిస్తాన్ సైనికులను చంపారు. మస్తుంగ్ కోసం జరిగిన దాడిలో మరొక ఐదుగురు పాకిస్తాన్ సైనికులు చనిపోయారు. అయితే పాకిస్తాన్ చనిపోయిన ఈ సైనికులందరికీ మరణానంతర పురస్కారం పాకిస్తాన్ కోసం బెలూచిస్తాన్‌లో ప్రాణాలు విడిచిన వీరులుగా కీర్తించింది. ★

కథ

పెళ్లయిన ఆర్నెల్లకే సుష్మ జీవితం ఇంత తలకిందులవుతుందని ఎవరూ ఊహించలేదు. భర్త కిశోర్ జైల్లోకి వెళతాడని, తాను పుట్టింటికి తిరిగి వస్తానని కలలో కూడా అనుకోలేదామె. చేసుకున్నోడే జైలుపాలయ్యాక ఈ ముసలాళ్లకు సేవ చేస్తూ బానిసగా ఇక్కడ బతుకుతావా? దాని వల్ల నీకు వచ్చే ఫలమేమిటి? అని అన్నలు సుష్మను ఇంటికి తీసుకెళ్లారు.

తోబుట్టువులే తనకు దిక్కు అనుకొని అన్నల వెంట వచ్చిన సుష్మకు కొన్నాళ్లకే మార్పు కనబడింది. ఇప్పుడు ఆమె వారికి ముద్దుల చెల్లెలు కాదు. పుట్టింటి మమకారంలోంచి 'మమ' లుప్తమవుతున్నట్లు గ్రహించింది. అయ్యో చెల్లెలి బతుకు ఇట్లయిందే అన్న బెంగ ఆ ఇంటి నుంచి ఆవిరై పోయింది. అంతా మరిచినట్టు సుష్మ కళ్ల ముందే ఎవరి భార్య పిల్లలతో వాళ్లు హాయిగా ఉంటున్నారు. ఈ మాత్రం దానికి తనను మెట్టినింటి నుంచి బలవంతంగా ఎందుకు తెచ్చినట్లు అని ఎన్నోసార్లు అనుకుంది. ఇక్కడ ఎంతకాలమున్నా తాను పరాయిదాన్నే. కన్నవారు పోయాక పుట్టింటి బంధం చిరిగిన బట్టను కుట్టిన్నట్లే ఉంటుంది. పెళ్లి కాక ముందు 'మా చెల్లెలికి ఈ పని ఎందుకు చెప్పావ్!' అని వదినల్ని కసురుకొనే అన్నలు ఇప్పుడు చూసీచూడనట్లు ఉంటున్నారు. ఇక్కడ చాకిరీ చేసేకన్నా అత్తమామలకు సేవ చేసినా పుణ్యమైనా వస్తుంది కదా అని సుష్మలో కొత్త ఆలోచన మొగ్గ తొడిగింది. మొత్తానికి ఏడాది గడిచాకనైనా అసలు వాళ్లే తనవాళ్లు, అక్కడే తన ఇల్లు అని అనిపించిందామెకు.

ఓసారి అత్తమామలను చూసొస్తానని అన్నలకు చెప్పింది.

'ఎందుకే ఆ ముసలాళ్ల సంత, ఇక్కడేం తక్కువైంది నీకు!' అన్నారు.

'గుర్తొస్తున్నారు, నిన్న కలలోకి వచ్చారు. ఓసారి వెళ్ళొస్తా!' అని నిజమో అబద్దమో చెప్పి బయలుదేరింది. కొడుకే లేనపుడు నీవెందుకు మాకు అన్నట్లు వారుంటే మళ్లీ వెనక్కి రావడమేనా నా బతుకు అని తలుచుకుంటూ అత్తవారింటి తలుపు తట్టింది.

అయితే కోడలిని చూడగానే ఆ వృద్ధ దంపతులు చేజారిన వజ్రం దొరికినంత ఆనందపడిపోయారు. ఆ ఊహించని ఘటనకు వారిలో దుఃఖం ఒక్కసారిగా తన్నుకొచ్చింది. ఒకరి దుఃఖానికి మరొకరు ఓదార్పు అయినట్లు ముగ్గురు దగ్గరగా కూచున్నారు.

విప్పారిన ముఖంతో సుశీలమ్మ కోడలు చేయి నిమురుతూ 'నీవు మళ్లీ పెళ్లి చేసుకొని ఉంటావనుకున్నాం!' అంది.

లేదన్నట్లు తల దించుకుంటూ అడ్డంగా ఊపింది సుష్మ.

'ఎందుకు చేసుకోలేదు. మీవాళ్లు అడగలేదా! చేసుకోవాల్సింది. మా వాడు ఎన్నాళ్లకు బయటికొస్తాడో ఎవరికీ తెలియదు. నీ జీవితం ఎందుకు నాశనం చేసుకుంటావు? నీవు ఒప్పుకుంటే మేమైనా ఓ సంబంధం చూస్తాం!' అన్నాడు మామ బాలయ్య.

'నాకు మీ కొడుకుతో పెళ్లయింది. మరో పెళ్లి, ఇంకొకరిని చేసుకోవడం నాకిష్టం లేదు. మీరు చేసుకోమన్నా నేను చేసుకోను. నాకు భర్త ఉన్నాడు. మీ బిడ్డ ఎక్కడున్నా నాకు భర్తనే కదా! మీరు ఆయన్ని కన్నవారు. ఈ ఇంటి మర్యాదను నేను. మీకు సేవ చేయవలసిన బాధ్యత నాది' అని కొంత మొండిగా, కొంత గౌరవంగా చెప్పింది సుష్మ.

కాలం గడుస్తోంది. పెద్దవాళ్ల ఆదరణ సుష్మకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. చెల్లెలు ఎలా ఉంది అని చూడ్డానికైనా అన్నలెవరు రాలేదు. అంతా సవ్యంగా గడుస్తున్నా బాలయ్య మాత్రం కోడలి పరిస్థితి పట్ల లోలోపల బాధని అనుభవిస్తున్నాడు. ఆ బాధకు అర్థం వేరు.

జైలు పాలైన కిశోర్ వారికి సొంత కొడుకు కాదు. బాలయ్య, సుశీలమ్మలకు ఇద్దరికి నలభయ్ ఏళ్లు దాటినా పిల్లలు పుట్టకపోవడంతో అనాథాశ్రమం నుంచి కిశోర్‌ను



వసంతం

బి. నర్సన్

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

చిన్నప్పుడే తెచ్చి పెంచుకున్నారు. బాలయ్యది బట్టల వ్యాపారం. ఆదాయం బాగున్నా, అలా అంగళ్లు తిరగడం తనతో కాని పని అని కిశోర్ ఒక్కమాటగా చెప్పాడు. అతనికి డ్రైవింగ్ అన్నా, కార్లలో తిరగడమన్నా ఇష్టం. ఓ కారు కొని టాక్సీగా తిప్పుతున్నాడు. అంతా సజావుగా సాగుతున్నదని పెళ్లి చేశారు.

పెళ్లయిన ఆర్నెల్లకే కిశోర్ చేయరాని తప్పు చేశాడు. తెలిసిన వారింట్లో ఏదో ఇంటి పండుగకు వెళ్లి రాత్రి దాకా మద్యం సేవించి ఇంటికొస్తూ ఓ వాకిట్లో నల్ల దుప్పటి కప్పుకొని పడుకొన్న ఐదారేళ్ల ముగ్గురు పిల్లలను గమనించక వారి పైనుండి కారు పోనిచ్చాడు. పిల్లలు బిగ్గరగా అరుస్తూ అక్కడే ప్రాణాలు విడిచారు. ఇది అనుకోని ప్రమాదం కాకుండా పూర్తిగా నిర్లక్ష్యపు హత్య అని భావించిన కోర్టు అతనికి ఐ.పి.సి. సెక్షన్ 304 ఏ ప్రకారం యావజ్జీవ కారాగార శిక్షను వేసింది.

ఓ రోజు కిశోర్‌ను కలిసేందుకు ముగ్గురు జైలుకెళ్లారు. ఇనుప జాలికి అటు అతను. ఇటు సుష్మ, వృద్ధ దంపతులు. సుష్మాను చూసిన కిశోర్‌లో ఆశ్చర్యం, ఆనందం, పొరలు పొరలుగా గుండెను పిండే దుఃఖం కలిసి పొంగాయి. సుష్మ అతడిని చూస్తూ రాయిలా ఉండిపోయింది. ముసలాళ్లూ కన్నులు తుడుచుకుంటూ గుండెలు జారిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. తీరం చేరని అలలా ములాఖత్ ముగిసింది.

రాత్రి పడక గదిలో మెల్లగా బాలయ్య భార్యతో 'మనమీద.. కొడుకాడ. కోడలు బతుకు ఇట్లా. మనకు పిల్లలు పుట్టలేదని పిల్లగాన్ని తెచ్చి సాదుకున్నా చెట్టు ఇగురించక కూలిపోతున్నట్లే ఆయె. కొడుకు, కోడలు ఉన్నా వాళ్ల పిల్లల్ని ఎత్తుకొనే యోగం లేకపాయె. మన తర్వాత కోడలుకు దిక్కెవలు? ఆమెకు సంతానం కలిగితే మన వంశానికి ఒక కాత కాసినట్లు. ఆమెకు ఓ ఆసరా ఉన్నట్లు. కని బయటవడే దారే కనబడ్తలేదు.' అన్నాడు తడిసిన కళ్లను చాటుగా తుడుచుకుంటూ.

ఈ వేదనలోంచి బయటపడే మార్గం ఏదైనా చూయిస్తాడేమోనని ఆశతో ఓ రోజు బాలయ్య తన కొడుకు కేసుని వాదించిన వకీలు అర్జున్ రావు దగ్గరికి వెళ్లాడు.

'మా కొడుకు తప్పే చేసిండు. వాడికి శిక్ష తప్పదు. మరి కోడలి జీవితం ఇంతేనా! ఆమె ఏమి పాపం చేసిందని. మా వంశం మట్టిలో కలిసిపోవుడేనా?' అని చేతులు జోడించాడు..

'ఇంకేముంటుంది, అంతేకదా!' అన్నట్లు పైళ్లు తిరిగేస్తున్న అర్జున్ రావు చిత్రంగా బాలయ్య వైపు చూశాడు.

ఆ చూపు బాలయ్యను రెచ్చగొట్టింది. తన వేదననంతా ఒక్క వాక్యంలో కూర్చినట్లు 'మాకు మనవడో, మనవరాలో కావాలి!' అన్నాడు.

'కొడుకు జైల్లో ఉంటే అదెట్లా కుదురుద్ది. మీ కోడలు మరో పెళ్లి చేసుకుంటే..' అని ఆగాడు అర్జున్‌రావు. అనకూడని మాటేమో అని అయన సగంలోనే ఆగాడు.

ఆ మాటను తప్పు పట్టుకోకుండా 'ఆమెను అడిగి చూసినం, చేసుకోనంటుంది' అని ఆగి... 'మా కొడుకుతోనే ఆమెకు సంతానం కలగాలి' అన్నాడు బాలయ్య.

'మూణ్నెల్లకోసారి ములాఖత్‌కు పిల్లలు పుడతారా?' అని వకీలు నవ్వాడు.

ఆ ఎగతాళిని సహిస్తూ 'ఆలుమగలు కలిస్తేనే పుడతరు' అన్నాడు బాలయ్య బాధగా.

'అదే కుదురదంటున్నాను కదా!' అంటూ ఇక నీవు వెళ్లొచ్చు అన్నట్లు అర్జున్‌రావు లేవబోయాడు.

‘మా వంశం ఆగిపోవద్దని నేను కోర్టులో పిటిషన్ వేస్తా. మా కోడలు భర్తను కలిసే అవకాశం ఈయమని వేడుకుంటా!’ అన్నాడు బాలయ్య కాస్తా అసహనంగా.

బాలయ్య వేదన, మాటలు చట్టాన్ని నిలదీస్తున్నట్లుగా ఉన్నాయి.

దాంతో లేవబోయిన వకీలు ఆగి ‘ఇంతవరకైతే ఇలాంటి కేసు ఎవరూ వేయలేదు’ అని కొద్ది సేపు తల నిమురుకుని ‘అడగడంలో తప్పేమి లేదు. తీర్పు జడ్జిగారికి వదిలేద్దాం!’ అన్నాడు.

బాలయ్య విన్నపం కోర్టు దాకా వెళ్లింది..

కేసు వివరాలు చదివిన న్యాయమూర్తి ఎవరీ పెద్ద మనిషి అన్నట్లు బాలయ్య వంక చూశాడు. బాలయ్య చేతులు జోడిస్తూ బెంచిపై కూచున్న సుశీలమ్మ, సుష్మల వైపు చేయి చూయించాడు. వారి ముఖాల్లో దైన్యాన్ని గమనించి జడ్జి ఆలోచనలో పడ్డాడు. సతీసావిత్రి కథ గుర్తుకొచ్చింది ఆయనకు.

తన భర్త ద్వారా పిల్లలను కోరుకోవడం భార్య కనీస హక్కు. పిల్లలను కనకుండా ఖైదీని కట్టడి చేయడం కూడా వ్యక్తిగత స్వేచ్ఛ భంగకరమే. భర్త శిక్ష అనుభవిస్తున్నా భార్యకు సంతాన భాగ్యం కలిగించి వంశవృక్షానికి నీరు పోయడం అనుబంధాల సాంప్రదాయిక ధర్మం. మానవత్వ కోణంలో ఇన్ని అనుకుంటున్నా న్యాయమూర్తిగా వారికెలాంటి భరోసా ఇయ్యలేని పరిస్థితిలో ఉన్నారాయన.

ఇంట్లో కేసులు, ఫైళ్లు, తీర్పుల రాతలతో బిజీగా ఉన్న జడ్జి మెదడంతా కిశోర్ కుటుంబమే ఆవరించి ఉంది. పని ముందుకు సాగక కుర్చీలో వెనక్కి ఒరిగి కళ్లు మూసుకొని ఆలోచనలో

తన భర్త ద్వారా పిల్లలను కోరుకోవడం భార్య కనీస హక్కు. పిల్లలను కనకుండా ఖైదీని కట్టడి చేయడం కూడా వ్యక్తిగత స్వేచ్ఛ భంగకరమే. భర్త శిక్ష అనుభవిస్తున్నా భార్యకు సంతాన భాగ్యం కలిగించి వంశవృక్షానికి నీరు పోయడం అనుబంధాల సాంప్రదాయిక ధర్మం. మానవత్వ కోణంలో ఇన్ని అనుకుంటున్నా న్యాయమూర్తిగా వారికెలాంటి భరోసా ఇయ్యలేని పరిస్థితిలో ఉన్నారాయన.

పడ్డాడు. ఉన్నది ఉన్నట్లే ఉండగా వారి ఇంట్లో పసిబిడ్డ కేరింతలు రావాలి. ఇంత దుఃఖంలో వారికి ఓ ఆనందం, జీవితంపై ఆశ, వంశం కొనసాగింపుపై సంతృప్తి దక్కాలి అనుకుంటూ లేచి అన్ని రకాల పుస్తకాలను తిరిగేశారు.

ధర్మ, అర్థ, కామ, మోక్షాలు నాలుగు పురుషార్థాలు. వీటిలో ఒక దానికి దూరం చేసి పురుష జీవన పరిపూర్ణతను ఆపే హక్కు ఎవరికీ లేదు. ఒకరు జైలులో ఒకరు బయట ఉన్న దంపతుల మధ్య శారీరక సంబంధాల సదుపాయాన్ని కెనెడా, జర్మనీ లాంటి దేశాలు అనుమతిస్తున్నాయి.

ఇచ్చిన తేదీ ప్రకారం బాలయ్య పిటిషన్ విచారణ మొదలైంది. ఆలోచనల్లోంచి జడ్జి తల పైకి ఎత్తడంతో అందరూ ఆసక్తిగా ఆయన వైపు చూస్తున్నారు.

అందరి ఆతృతని గమనించిన జడ్జి నోరు విప్పారు. ‘చట్టంలో దీని కోసం ఎలాంటి వెసలుబాటు లేదు. జైలు నియమావళి కూడా దీనిని ఒప్పుకోదు. అయితే సంతానం పొందాలనే ఆమె కోరికలో న్యాయమున్నది. దీని కోసం చట్టాలనే కాకుండా ఎన్నో విషయాలను పరిశీలించాను. నిజానికి కుటుంబ సభ్యుల అనారోగ్యం, మరణం, పెళ్లి లాంటి సందర్భాల్లో మాత్రమే మన చట్టాలు ఖైదీకి బయటకు వెళ్లే అనుమతినిస్తాయి. జైలులో ఆయన ప్రవర్తన బాగుంటేనే అది సాధ్యపడుతుంది.’ అని ఆగారు.

దాంతో ముందుకొచ్చిన బాలయ్య చేతులు జోడించి నోరు విప్పాడు. ‘అయ్యా! మా కొడుకుకు పడ్డ శిక్షనెప్పుడు మేము తప్పు పట్టలేదు. అది వాని కర్మఫలం. అయితే ఆ శిక్షను వాడు జైలులో ఉండి అనుభవిస్తే మేము ఇంట్లో అనుభవిస్తున్నాము. మావోడు ఎన్నడు బయటికస్తడో కాని మా కోడలి కడుపు పండి మా వంశం సాగాలి. అప్పుడే మా శిక్షను తగ్గించినవారయితరు’ అని ఆగాడు .

సావధానంగా విన్న జడ్జి అందరి ముఖాలు చూస్తూ ‘వంశాన్ని కొనసాగించే బాధ్యత ఆడవాళ్లదే. స్త్రీగా సుష్మ తల్లి అయ్యే హక్కును ఏ శక్తి ఆపలేదు. న్యాయాన్ని నిలబెట్టడానికే చట్టాలున్నాయి. పదిహేను రోజులపాటు పెరోల్‌పై బయటికి వెళ్లేందుకు కిశోర్‌కు అనుమతిని ఇస్తున్నాను. పిల్లల కోసం భార్యను కలిసేందుకు ఖైదీకి పెరోల్ మంజూరు నాకు తెలిసి ఇదే మొదటిసారి. ఇది చట్టం కావాలి.’ అన్నారు.

కోర్టు హాలు చప్పట్లతో మారుమోగింది. వరం పొందిన భక్తుడిలా బాలయ్య కొంత ముందుకొచ్చి ‘అయ్యా! తమరు చేసిన మేలు జన్మజన్మలకు మరచిపోలేము. తమరి పేరేమి? ఎవరు పుట్టిన మీ పేరే పెట్టుకుంటాం!’ అన్నాడు .

‘వసంతం’ అన్నారు జడ్జిగారు.



వచ్చేవారం కథ..

వేదాశీర్వచనం

– పాండ్రంకి సుబ్రమణి



క్రీడ

భారత ఇతిహాస క్రీడ చదరంగం కాలాను గుణంగా మారుతూ కొత్తపుంతలు తొక్కు తోంది. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాలకు విస్తరించిన ఈ మేధో క్రీడ ప్రాముఖ్యతను గుర్తించిన యునెస్కో 1969 నుంచి ప్రతి ఏటా జులై 20వ తేదీని 'అంతర్జాతీయ చదరంగ క్రీడా దినోత్సవం'గా పరిగణిస్తోంది.

విశ్వ చదరంగ 'రారాజు' భారత్!

క్రీడలు ఎన్ని ఉన్నా మేధోక్రీడ చదరంగం తరువాతే ఏదైనా. అత్యంత పురాతన క్రీడలలో ఇది ఒకటని భారత ఇతిహాసాలు చెబుతున్నాయి. శతాబ్దాలుగా ఉనికిని కాపాడుకొంటూ, కాలపరీక్షకు తట్టుకొంటూ వచ్చిన 64 గడుల ఆటకు ఆధునిక రూపమే చెస్ లేదా చదరంగం. 1960 దశకం నుంచి చదరంగ క్రీడలో అలనాటి సోవియెట్ యూనియన్, దాని మాజీ రిపబ్లిక్‌లు, చైనా, అమెరికా లాంటి దేశాలు ఆధిపత్యం చలాయిస్తూ వచ్చాయి. రష్యా, ఇతర అగ్రగామి దేశాల ఆధిపత్యాన్ని భారత్ తట్టుకొని నిలబడటమే కాక... ఐదుసార్లు విశ్వవిజేత విశ్వనాథన్ ఆనంద్ లాంటి గొప్ప సూపర్ గ్రాండ్ మాస్టర్‌ను అందించడం ద్వారా భారత్ ఓ మహాశక్తిగా అవతరించింది.

చదరంగ 'విశ్వగురువు' భారత్!

సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌తో మొదలైన భారత ఆధునిక చదరంగ చరిత్ర, గ్రాండ్ మాస్టర్ల పరంపర మహిళా గ్రాండ్ మాస్టర్ వైశాలి వరకూ కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం భారత చదరంగంలో 85 మందికి పైగా గ్రాండ్ మాస్టర్లు ఉంటే.. వీరిలో ముగ్గురు మాత్రమే (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, వైశాలీ రమేశ్ బాబు) మహిళా గ్రాండ్ మాస్టర్లు కావడం విశేషం.

తెలుగు రాష్ట్రాల నుంచి పెంటేల హరికృష్ణ, అర్జున్ ఇరగేసీ, హంపి, హారిక గ్రాండ్ మాస్టర్ హోదా సాధించి భారత జట్లలో కీలక సభ్యులుగా కొనసాగుతున్నారు.

ఒక్కరు కాదు...నలుగురు!

విశ్వచదరంగ విజేత టైటిల్ కోసం గతేడాది నిర్వహించిన 2024 ప్రపంచ క్యాండిడేట్స్ పురుషుల, మహిళల విభాగాలలో నలుగురు భారత గ్రాండ్ మాస్టర్లు తొలిసారిగా అర్హత సాధించడం ఓ అరుదైన ఘనతగా మిగిలిపోతుంది. పురుషుల క్యాండిడేట్స్ టోర్నీలో యువ గ్రాండ్ మాస్టర్లు గుకేశ్, ప్రజ్ఞానంద్, విదిత్ గుజరాతీతో పాటు మహిళల విభాగంలో కోనేరు హంపి, వైశాలీ భారత్‌కు ప్రాతినిథ్యం వహించారు.

గత మూడు దశాబ్దాల కాలంలో భారత్ తరపున టోర్నీకి విశ్వనాథన్ ఒక్కడే అర్హత సాధించగలిగితే.. 2024 క్యాండిడేట్స్ టోర్నీకి ముగ్గురు భారత గ్రాండ్ మాస్టర్లు అర్హత సాధించడం, ప్రపంచ చదరంగ టైటిల్ సమరంలో చైనా సూపర్ గ్రాండ్ మాస్టర్ డింగ్ లి రెన్‌ను మన కుర్ర గ్రాండ్ మాస్టర్ గుకేశ్ కంగు తినిపించడంతో భారత్ విశ్వచదరంగ సరికొత్త శక్తిగా, విశ్వగురువుగా అవతరించగలిగింది.

చదరంగ ఒలింపియాడ్‌లోనూ భారత్ జోరు...

హంగేరీ రాజధాని బుడాపెస్ట్ వేదికగా ముగిసిన 45వ విశ్వచదరంగ ఒలింపియాడ్ పురుషుల, మహిళల విభాగాలలో భారత్ తొలి సారిగా బంగారు పతకాలు గెలుచుకోడం ద్వారా చైనా, రష్యా, అమెరికా, కజకిస్థాన్, ఉక్రెయిన్ జట్ల ఆధిపత్యానికి తెరదించగలిగింది. ఒలింపిక్స్ తరహాలోనే చదరంగంలోనూ ప్రపంచ దేశాల నడుమ ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఒలింపియాడ్‌ను నిర్వహిస్తారు. పురుషుల, మహిళల టీమ్ విభాగాలతో పాటు.. వ్యక్తిగత విభాగాలలో సైతం స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం అంతర్జాతీయ చదరంగ సమాఖ్య పోటీలు నిర్వహిస్తూ వస్తోంది. భారత్ మాత్రం ఇప్పటి వరకూ పురుషుల టీమ్ విభాగంలో రెండంటే రెండు మాత్రమే కాంస్య పతకాలు సాధించగలిగింది.

ట్రోమ్సో వేదికగా జరిగిన 2014 ఒలింపియాడ్, 2022 చెన్నై చదరంగ ఒలింపియాడ్ పోటీలలో భారత పురుషుల జట్టు కంచు పతకాలతో మాత్రమే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే.. 2024 ఒలింపియాడ్‌లో అంచనాలకు మించి రాణించడం ద్వారా భారత్ పురుషుల, మహిళల విభాగాలలో విశ్వవిజేతగా అవతరించింది.

యువ గ్రాండ్ మాస్టర్ల జోరుతో....

భారత చదరంగం అనగానే ఐదుసార్లు విశ్వ విజేత విశ్వనాథన్ ఆనంద్ మాత్రమే గుర్తుకు వస్తాడు. అయితే... 54 ఏళ్ల సూపర్ గ్రాండ్ మాస్టర్ ఆనంద్ వారసులుగా మెరికల్లాంటి నలుగురు కుర్ర గ్రాండ్ మాస్టర్లు దూసుకొచ్చారు.

పెంటేల హరికృష్ణ, అర్జున్ ఇరగేసిలతో పాటు గుకేశ్, ప్రజ్ఞానంద్, విదిత్ గుజరాతీ భారత పురుషుల జట్టులో సభ్యులుగా ఉంటే.. మహిళల జట్టుకు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక, తాన్యా సచ్ దేవ్, వైశాలీ, దివ్య దేశ్‌ముఖ్, వంటికా అగర్వాల్ ప్రాతినిథ్యం వహించారు. టీమ్ స్వర్ణ పతకం కోసం మొత్తం 11 ప్రపంచ మేటి జట్లు తలపడితే భారత్ తిరుగులేని విజేతగా అవతరించింది. 2024 చదరంగ ఒలింపియాడ్ టీమ్, వ్యక్తిగత స్వర్ణాలతో పాటు పురుషుల ప్రపంచ టైటిల్‌ను సైతం భారత్ కైవసం చేసుకోడం ద్వారా ప్రపంచ చదరంగ సరికొత్త 'సూపర్ పవర్' గా సరికొత్త చరిత్ర సృష్టించింది.

భారత చదరంగానికి ప్రధాని ప్రశంసలు...

చదరంగ ఒలింపియాడ్‌లో తొలిసారిగా బంగారు పతకాలు సాధించడం ద్వారా దేశానికే గర్వకారణంగా నిలిచిన భారతజట్ల సభ్యులను ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసానికి పిలిపించుకొని మరీ అభినందించారు. భారత గ్రాండ్‌మాస్టర్లతో గంటపాటు గడపడం ద్వారా వారిలో ప్రధాని స్ఫూర్తిని నింపారు. భారత క్రీడామంత్రిత్వశాఖ ద్వారా చదరంగ విజేతలకు భారీ నగదు పురస్కారాలు అందచేసి సత్కరించారు. పెద్దమనుషుల క్రీడ క్రికెట్లో మాత్రమే కాదు.. మేధో క్రీడ చదరంగంలోనూ భారత్ ఆధిపత్యం చెలాయించడం శతకోటి భారత క్రీడాభిమానులకు గర్వకారణమని చెప్పక తప్పదు.

కృష్ణారావు చాప్పిరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో విద్యా ప్రోత్సాహక పురస్కారాలు

భాగ్యనగర్ : సమాజం సంచార తెగల వారిని చిన్న చూపు చూడరాదని, అనాదిగా హిందూ ధర్మ ప్రచారం చేస్తూ రామాయణ, భాగవత ఇతిహాసాలు ఊరూరా ప్రచారం చేసేవారని, ఆధునిక కాలంలో వీరి ప్రాధాన్యత తగ్గిందని, వీరికి ప్రభుత్వాలు జీవో నోపాధి కల్పించి గౌరవ జీవనం ఇవ్వాలని శ్రీ గురుపీఠం ఆంధ్రప్రదేశ్ ప్రవచనకర్త సుంకర వెంకటేశ్వరులు కోరారు. సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జూలై 6న భాగ్యనగర్‌లోని పెద్ద అంబర్ పేట సమితి కార్యాలయంలో జరిగిన విద్యా ప్రోత్సాహక పురస్కారం –2025 కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వక్తగా సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంచార తెగల సంయోజక్ సిద్ధి రాఘవేంద్ర, సహ సంయోజక్ రేండ్ల శంకర్, సమితి ప్రాంతప్రముఖ్ సువీర్, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెడబూడిగ జంగం, వీరభద్రీయ (వీరముష్ఠి), బుడబుక్కల, వడ్డెర, జంగం, పెద్దమ్మల తెగలనుండి 10వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 65 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, కాలేజీ బ్యాగులు అందజేశారు.

మన పండుగలు ప్రజల ఐక్యతకు మార్గాలు

భాగ్యనగర్ : దేశాన్ని ప్రేమించాలి, ధర్మాన్ని గౌరవించాలి, మన భారతీయతను వదలకుండా, ఆధునిక ప్రపంచాన్ని ఎదుర్కోవాలని గాంధీ స్కూల్ సెక్రటరీ & ప్రిన్సిపల్ లతామోహన్ అన్నారు. రాష్ట్ర సేవికా సమితి ఆధ్వర్యంలో భాగ్యనగర్‌లోని బర్కత్‌పురా భాగ్ మధురానగర్‌లో జూలై 6న జరిగిన మణికర్ణిక శాఖ వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మన పండుగలు ప్రజల ఐక్యతకు మార్గాలని వారు అన్నారు.

సేవికలు చేసిన శారీరిక ప్రదర్శనలు ఆత్మరక్షణకు అద్దం పడతాయని తెలిపారు. ముఖ్యవక్తగా పాల్గొన్న సమితి కార్యాలయ ప్రముఖ్ చారుశీల ప్రసంగిస్తూ మహిళలు జీవితంలో తల్లిగా, భార్యగా, చెల్లిగా, కూతురిగా ఎన్నో పాత్రలు పోషిస్తారని, సేవికగా మారాలంటే శాఖకు రావాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సహ కార్యవాహిక భాస్కరలక్ష్మి, సేవికా సమితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందులో 210 మంది (118 మహిళలు, పురుషులు 61, బాలబాలికలు31) పాల్గొన్నారు.

సామాజిక 'సమ్మోహ'నుడు

ఒక సాధారణ వ్యక్తి అసాధారణ ప్రతిభాశాలిగా ఎదగడం ఒకటైతే, ఆ ఎదుగుదల సమాజ హితవుగా ఉండడం మరో విశేషం. మరీ ముఖ్యంగా ఆత్మన్యూనతాభావానికి లోనైన వ్యక్తే... అనంతర కాలంలో- ఆ భావనతో మగ్గుతూ నిరాశ నిర్లిప్తలతో కొట్టుమిట్టాడే వారిని తన ఇంద్రజాల ప్రదర్శనలతో సమ్మోహితులను చేసి, చైతన్యపరచడం ప్రత్యేకత. ఆ చైతన్యమూర్తే ఇంద్రజాలికుడు పట్టాభిరాం.



భావరాజు వేంకట పట్టాభిరాం... అంటే వెంటనే తట్టకపోవచ్చు కానీ బీవీ పట్టాభిరాం.. మెజిషియన్ పట్టాభిరాం అనగానే సర్వులకు స్ఫురిస్తారు. ఇంద్రజాలికుడి(మెజిషియన్)గా రంగ ప్రవేశం చేసి, హిప్నాటిస్ట్‌గా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, బహుముఖ ప్రతిభాశాలిగా ఎదిగారు. ఆయన ఇంద్రజాలం సమాజహితం. ఆ విద్య ద్వారా మూఢ నమ్మకాలను తోసిపుచ్చి, ఆ కళను ఉపాధిగా కాకుండా సమాజ శ్రేయస్సు కోసం వినియోగించిన నంన్కర్త. బాణామతి, చేతబడి లాంటి మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారు. అందుకోసం దేశవిదేశాల్లో పెద్ద సంఖ్యలో ప్రదర్శనలు ఇచ్చారు. ఆత్మన్యూనతతో బాధపడే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి జీవితాలు కుదుటపడేందుకు సహకరించారు. యువకుడిగా ఉన్నప్పుడు కాలికి కలిగిన వైకల్యానికి కలత చెంది, ఆత్మన్యూనతా భావానికి లోనైన పట్టాభిరాం, ఆత్మస్థయిర్యంతో అడుగేస్తూ, స్వానుభవం నేపథ్యంలో ఎందరికో కౌన్సెలింగ్ ఇచ్చి ఆ భరోసానింపారు. వారి జీవితాల్లో సంతోషాన్ని నింపారు.

మన దేశంతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ దేశాల్లో వ్యక్తిత్వ వికాసంపై అనేక కార్యశాలలు నిర్వహించారు. ప్రపంచశాంతిలాంటి అంశాలపై ప్రసంగాలు చేశారు. అమెరికాలోని టెన్నిసీ రాష్ట్రం నాష్ విల్ నగర మేయర్, న్యూ ఆర్లీన్స్ రాష్ట్రం గౌరవ పౌరసత్వం ప్రకటించాయి. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలు, బహుళ జాతి సంస్థలకు, రామకృష్ణ మఠంలాంటి ఆధ్యాత్మిక సంస్థలకు గౌరవ సలహాదారుగా వ్యవహరించారు. మాతృభాష తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళ, కన్నడ భాషల్లో అనేక రచనలు చేశారు. వ్యక్తిత్వ వికాసంపై సుమారు వంద పుస్తకాలు రాశారు. సుమారు పాతికేళ్లుగా తెలుగులో అత్యధిక పాఠకాదరణ కలిగిన రచయితగా కొనసాగారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సమీపంలోని శీల గ్రామంలో భావరాజు సత్యనారాయణ, వెంకాయమ్మ దంపతులకు ఫిబ్రవరి 20,1950లో పట్టాభిరాం జన్మించారు. ఇంజనీర్‌గా పనిచేస్తున్న తండ్రికి బదిలీలు కావడంతో పట్టాభి చదువు కాకినాడ, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఆయన కాకినాడలో పట్టభద్రులయ్యారు. బాల్యం నుంచి ఇంద్రజాలంపై ఆసక్తి కొద్దీ ఎంబర్ రావు అనే ఆయన వద్ద శిక్షణ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ సైకాలజీ, ఫిలాసఫీ చేశారు. యోగా, హిప్నాటిజంలో పీహెచ్‌డీ (హిప్నాటిజంపై తొలి పరిశోధన) చేశారు. హైదరాబాద్‌లో భారత ఆహార సంస్థలో ఉద్యోగం చేస్తూనే ఇంద్రజాల ప్రదర్శనలను కొనసాగించారు. 'రేడియో అన్నయ్య' న్యాపతి రాఘవరావు సలహా మేరకు తమ 'ఆంధ్ర బాలానందం'లో ఇంద్రజాలం, హిప్నాటిజంపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. తల్లిదండ్రులకు అపగాహన సదస్సులు నిర్వహించారు. దూరదర్శన్‌లో అనేక మేజిక్ షోలు ఇచ్చారు. 1990 దశకంలో పత్రికల్లో 'బాలలకు బంగారుబాట' అనే శీర్షికలో అనేక మంది ప్రపంచ ప్రముఖుల జీవిత చరిత్రలపై వ్యాసాలు రాశారు.

'బాలజ్యోతి'లో 'మాయావిజ్ఞానం' పేరిట వ్యాసాలు రాశారు. 'కష్టపడి కాదు.. ఇష్టపడి చదవండి' అన్నది పట్టాభిరాం నినాదం. చిన్నపాటి ఉదాహరణలు, కొద్దిపాటి శిక్షణతో విద్యార్థులను చైతన్యపరచడం ఆయన ప్రత్యేకతగా చెబుతారు. ఉదాహరణకు, 'దేశభక్తి' అంటే ఏదో సాధించాలన్నది కాదని, బాధ్యతగా వ్యవహరిస్తూ, కళ్లకు కనిపించే లోపాలను సవరించుకుంటూ ఉండడమే అని చెప్పేవారు. రహదారులపై వ్యర్థాలు వేయక పోవడం, వృథాగా పోతున్న నీటిని కొళాయిలు కట్టేయడం ద్వారా ఆదా చేయడం, పని పూర్తయిన తరువాత ఫ్యాన్‌లు, దీపాలను తీయడం ఆ కోవలోకే వస్తాయి. హైదరాబాద్‌లో రద్దీ వేళ రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు కళ్లకు గంతలు కట్టుకొని ద్విచక్ర వాహనం నడిపి ఆశ్చర్యంలో ముంచెత్తారు. హిప్నాటిజంపై పరిశోధనకు అమెరికాలోని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో (1983) సత్కరించింది. రాష్ట్రపతులు, ప్రధాన మంత్రుల నుంచి పురస్కారాలు అందుకున్నారు. మూత్రపిండాల సమస్యతో జూలై ఒకటిన సెలవంటూ వెళ్లిపోయిన పట్టాభిరాంకు నివాళులు.

-స్వామి



భక్తాగ్రేసరులు

తాళ్లపాక తిమ్మక్క

తాళ్లపాక తిమ్మక్క (తిరుమలాంబ) పదకవితా పితామహుడు అన్నమాచార్య పెద్ద భార్య. తాళ్లపాక వారికి ప్రత్యేకమైన దైవభక్తి, సంప్రదాయపు సారెలతో ఆయన సహచరి అయ్యారు. ఆమె తెలుగులో తొలి కవయిత్రిగా ప్రసిద్ధురాలు. నాటి సామాజిక పరిస్థితులను బట్టి స్త్రీ విద్యకు అవకాశం లేకపోయినప్పటికీ తిమ్మక్క కవయిత్రిగా పేరొందడం ఆశ్చర్యం, ఆసక్తికర విషయమని విమర్శకులు విశ్లేషిస్తారు. చదువు కంటే లోకజ్ఞానం మిన్న అని ఆమె రుజువు చేశారు. సమాజంలో మహిళల అసమానతలు, ఒత్తిళ్లు, విధిలేక లొంగిపోయి జీవనం సాగించే తీరును తమ రచనల్లో ప్రస్తావించారు. భర్త శ్రీవేంకటేశ్వరుడి భక్తుడు కాగా, ఆమె శ్రీకృష్ణ భక్తురాలని, ఆమె రాసిన 'సుభద్రా కల్యాణం' బట్టి తెలుస్తుంది. మహాభారతంలోని అర్జునుడి తీర్థయాత్ర ఘట్టం దీనికి ఇతివృత్తమైనా, మొత్తంగా శ్రీకృష్ణుడే దర్శనమిస్తాడు. ప్రతిపాదంలో శ్రీకృష్ణస్తుతి కనిపిస్తుంది. ఇది స్త్రీల కోసం స్త్రీ చేసిన రచనగా గ్రంథంలో ధ్వనిస్తుంది. సున్నితమైన సాంఘిక దురన్యాయాన్ని కవితా పరంగా నిరసిస్తూ నారీలోకాన్ని మేలుకొలుపు పాడిన తొలి వైతాళికురాలుగా పేరుపొందారు.

కథ

నిజమైన స్నేహితుడు

ఇద్దరు స్నేహితులు సెలవురోజు ఊరు వెలుపలకి షికారుకెళ్లారు.

తోవలో మాట్లాడుకుంటూ ఏదో విషయంపై అభిప్రాయం కుదరక ఇద్దరూ వాదించుకున్నారు.

వాదన ఎక్కువై మొదటివాడు రెండో వాడిని చెంపపై కొట్టాడు. దెబ్బతిన్నవాడు అక్కడున్న ఇసుకపై 'ఈ రోజు నా స్నేహితుడు నా చెంపపై కొట్టాడు' అని రాశాడు.

మళ్లీ ఇద్దరూ ముందుకు నడిచారు. మరికొంత దూరం వెళ్లాక ఇద్దరికీ దాహం వేసి ఓ మడుగు దగ్గరకు వెళ్లారు.

చెంప దెబ్బతిన్న మిత్రుడు ముందు నీళ్లలోకి దిగాడు. అక్కడ ఊబి ఉంది. అతడు ఊబిలోకి కూరుకుపోతుండగా వెంటనే ప్యాంటు విప్పి మిత్రుడికి దాన్ని అందించి బయటకు లాగాడు మొదటి మిత్రుడు.

బయటపడ్డాక రెండోవాడు ఓ బండరాయిపై 'ఈరోజు నా మిత్రుడు నన్ను ప్రమాదం నుంచి రక్షించాడు' అని

పద్యము

పాలసునకైన యాపద
జాలింబడి తీర్ప దగదు సర్వజ్ఞునకున్
దేలగ్ని బడగ బట్టిన
మేలె ఱుగునె మీటుగాక మేదిని సుమతీ!

భావం : చెడుస్వభావం కలవాడు ఆపదలలో చిక్కుకున్నప్పుడు, అన్నీ తెలిసిన జ్ఞాని జాలిపడి, దుర్జనుడిని ఆపద నుంచి రక్షించడానికి ప్రయత్నించకూడదు. తేలు మంటలో పడినప్పుడు జాలిపడి, దానిని చేతితో పైకి తీసి పట్టుకుంటే, అది కుడుతుందే కాని, తనను రక్షించాడు కదా! అని కుట్టకుండా ఉండదు.

శ్లోకము

అద్వేష్టా సర్వభూతానాం
మైత్రః కరుణ ఏవ చ
నిర్మమో నిరహంకారః
సమదుఃఖ సుఖ క్షమీ

భావం : సమస్త ప్రాణుల పట్ల ద్వేషం లేకుండా ఉండాలి. స్నేహ, కరుణ భావాలు కలిగి ఉండాలి. మమకార, అహంకారాలకు దూరంగా, సుఖ దుఃఖాల పట్ల సమభావం కలిగి ఉండాలి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

గగన్ నారంగ్	క్రికెట్
విరాట్ కోహ్లి	షూటింగ్
మీరాబాయి చాను	బ్యాడ్మింటన్
పీవీ సింధు	చదరంగం
విశ్వనాథన్ ఆనంద్	వెయిట్ లిఫ్టింగ్

సమాధానాలు : గగన్ నారంగ్-షూటింగ్; విరాట్ కోహ్లి-క్రికెట్; మీరాబాయి చాను-వెయిట్ లిఫ్టింగ్; పీవీ సింధు-బ్యాడ్మింటన్; విశ్వనాథన్ ఆనంద్-చదరంగం.

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

విక్రం సారాభాయ్
(1919-1971)



ఈయనను భారత అంతరిక్షశాస్త్ర పితామహుడిగా పేర్కొంటారు. భారత అంతరిక్ష విజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో అనేక ప్రయోగాలు చేశారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) ఏర్పాటులో ఈయన ముఖ్య పాత్ర పోషించారు. సారాభాయ్ అంతరిక్షరంగంలో కాస్మిక్ కిరణాల గురించి పరిశోధనలు చేశారు. అంతర్జాతీయ నక్షత్ర సమాఖ్య (International Astronomical Union) చంద్రుడిపై ఉన్న ఒక బిలానికి (Crater on the moon) ఈయన పేరు పెట్టింది.

చెక్కాడు.

మొదటి విషయాన్ని ఇసుకపై, రెండోదాన్ని రాయిపై ఎందుకు రాశావని మిత్రుడు అడగ్గా, 'ఇసుక మీద ఏదైనా రాస్తే గాలి వీచి కాసేపటికి చెరిగి పోతుంది. స్నేహితుల పొరపాట్లను మనసులో నిలుపుకోకూడదు కనుక అలా రాశాను. అదే సహాయం చేసినపుడు శాశ్వతంగా గుర్తుంచుకోవాలి. అందుకే రాయిపై రాశాను' అని చెప్పాడు.

స్నేహితులే కాదు, ఎవరు తప్పు చేసినా క్షమించి మరచిపోవాలి. చేసిన సహాయాన్ని మాత్రం కలకాలం గుర్తుంచుకోవాలి. ★

జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో ఎత్తైన సరస్సు ఏది?
2. సెంట్రల్ మెరైన్ రీసెర్చ్ స్టేషన్ ఎక్కడుంది?
3. 'కవి కోకిల' అనే బిరుదు కలిగిన రచయిత ఎవరు?

జవాబులు: 1. వులార్ సరస్సు (శ్రీనగర్) 2. కొచ్చి 3. గోపీచంద్

మెదడుకు మేత

ఆ కొండకు ఈ కొండకు ఇసుప సంకెళ్లు..?

జవాబు : జడ

మంచిమాట

తప్పులు, పొరపాట్లతో ఓటమి రాదు.. ఆ అనుభవాల నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే వస్తుంది

వారఫలాలు

14-20 జూలై 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొన్ని ఇబ్బందులు, సమస్యలు పరిష్కార మవుతాయి. ఆదాయం ఆశాజనకం. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు. విద్యార్థులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. హఠాత్తుగా నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రశాంత వాతావరణం. రాజకీయవేత్తల యత్నాలు కలసివస్తాయి. కళాకారులు, క్రీడాకారులకు శ్రమ ఫలిస్తుంది. 18,19 అనారోగ్యం. కుటుంబసభ్యుల నుంచి ఒత్తిళ్లు. దూరప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కుటుంబంలో చికాకులు తొలగుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. రాజకీయవేత్తలకు ఒక సంతోషకర సమాచారం రాగలదు. కళాకారులు, పరిశోధకులకు నూతనోత్సాహం. 19, 20 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిడులు. శారీరక రుగ్మతలు. ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

గృహ నిర్మాణ యత్నాలలో అవాంతరాలు అధిగమిస్తారు. కాంట్రాక్టులు కొన్ని దక్కుతాయి. పరిచయాలు విస్తృతమవుతాయి. వాహనాలు, భూములు కొనుగోలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు విధుల్లో మరింత అనుకూల పరిస్థితులు. రాజకీయ వేత్తలకు కొత్త ఆశలు. కళాకారులు, రచయితలు సత్తా చాటుకుంటారు. 14, 15 తేదీల్లో అనారోగ్యం. శ్రమాధిక్యం. దుర్గాస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కొన్ని కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఒక సంఘటనకు ఆకర్షితులవుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కొన్ని సమస్యలు సోదరుల సహకారంతో పరిష్కరించుకుంటారు. వ్యాపారులకు పెట్టుబడులు మరింత అందుతాయి. ఉద్యోగులకు కొత్త పోస్టులు దక్కవచ్చు. రాజకీయవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 16, 17 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. అనుకోని ప్రయాణాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పోగొట్టుకున్న వస్తువులు తిరిగి దక్కించుకుంటారు. ఇంటి నిర్మాణయత్నాలు ఫలిస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు లాభసాటి. ఉద్యోగులకు పనిభారం కాస్త తగ్గుతుంది. పారిశ్రామికవేత్తలకు అనుకున్న లక్ష్యాలు నెరవేరతాయి. కళాకారులు, రచయితలకు మరింత అనుకూలం. 18,19 తేదీలలో దూర ప్రయాణాలు. శ్రమపెరుగుతుంది. గణేశాష్టకం పఠించండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

అందరిలోనూ విశేష గౌరవం పొందుతారు. ఆదాయం ఆశాజనకం. వాహనాలు, స్థలాలు కొనుగోలు. పాత విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. వ్యాపారులకు ఉత్సాహంగా ఉండడంతో పాటు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులు బాధ్యతలు సమర్థనీయంగా నిర్వహిస్తారు. 15,16 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులు,స్నేహితులతో విభేదాలు. హనుమాన్ చాలీసా పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

స్నేహితులు, బంధువుల నుంచి శుభవర్తమానాలు వింటారు. విద్యార్థులకు కాస్త ఊరట కలుగుతుంది. వ్యాపారులకు తగినంత లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో అనుకూల పరిస్థితులు. కళాకారులకు ఉత్సాహపతంగా గడిచిపోతుంది. పరిశోధకులు, క్రీడాకారులకు విశేష గుర్తింపు. 14,15 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. ఆదిత్య హృదయం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ధార్మికకార్యక్రమాలలో పాల్గొంటారు. కుటుంబంలో మీదే పైచేయి. సన్నిహితులతో తగాదాలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులనుకున్న లాభాలు. పెట్టు బడులకు లోటురాదు. ఉద్యోగులు ఒడి దుడుకులు, సమస్యల నుంచి గట్టెక్కుతారు.16,17తేదీల్లో స్వల్ప అనారోగ్యం. కుటుంబసమస్యలు కొంత చికాకు పరుస్తాయి. విష్ణుసహస్రనామస్తోత్రం పారాయణ చేయండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. ముఖ్య మైన కార్యక్రమాలలో అవరోధాలు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. వ్యాపారులకు ఒడిదుడుకులు తప్పక పోవచ్చు. ఉద్యోగులకు వ్యిధుల్లో ప్రతిబంధకాలు ఎదురై సవాలుగా మారతాయి. పారిశ్రామికవేత్తలు నిరాశాజనకంగా గడుపుతారు. రచయితలు, క్రీడాకారుల యత్నాలు ముందుకు సాగవు. 17,18 తేదీల్లో శుభవర్తమానాలు. ఆంజనేయ దండకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలలో అవరోధాలు తొలగుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. ఉద్యోగయత్నాలలో మరింత అనుకూలత. వ్యాపారాలలో అభివృద్ధి. ఉద్యోగాలలో అనుకూల మార్పులు. పారిశ్రామిక వేత్తలకు కొన్ని సమస్యలు తీరతాయి. కళాకారులు, క్రీడాకారులకు అంచనాలు నిజమవుతాయి. 19, 20 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో సమస్యలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయంలో చికాకులు తొలగి ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని సమస్యలు పరిష్కరించుకుంటారు. భూములు, ఆభరణాలు కొంటారు. ఉద్యోగ ప్రయత్నాలలో పురోగతి. వ్యాపారులకు పెట్టుబడులు అందిసాఫీగా సాగుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రావచ్చు. కళాకారులు, రచయితలకు నూతనోత్సాహం. 14,15 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో విరోధాలు. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆస్తుల విషయంలో సమస్యలనుంచి గట్టెక్కుతారు. చిన్ననాటి విషయాలు గుర్తుకు వస్తాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. మీ ఆశయాలు నెరవేరే ఊరట. వ్యాపారులకు క్రమేపీ లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. రచయితలు, పరిశోధకులకు విజయ వంతంగా గడుస్తుంది. 15,16 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులతో తగాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

పదరసం - 522



ఆధారాలు

అడ్డం

1. దధి... మజ్జిగకు ముందు రూపం (3)
3. పాతకాలపు కొలమానం.. రెండు తప్పులు (3)
6. మార్జాలం (2)
7. ఆంగ్లంలో పట్టా (2)
8. సేవిక, పనికత్తె (2)
9. విరాళం లాంటిదే (2)
10. ఈనాడు కాదు.. అప్పట్లో (3)
11. ఒడ్డు, తీరం (2)
12. ఏనుగు (2)
13. మత్స్యం (2)
14. రక్షణ (2)
15. స్నేహితురాలు (2)
17. భుజించడమే.. అటు నుంచి (2)
18. అశ్వత్థ వృక్షం (2)
19. కీలెరిగి దీనిని పెట్టాలట (2)
21 అమాత్యుడు (2)
22. కోట లాంటిదే.. చదరంగంలో ఒకటి (2)
23. భస్మం (3)
24. అరిషడ్వర్గాల్లో మొదటిది (2)
26. ఊతం, ఆధారం (3)
28. శూన్యం, సున్న(2)
29. నిలువు 25కు వ్యతిరేకం (3)

నిలువు

1. పేదవాని కోపం దీనికి చేటుట (3)
2. రచయిత చలం ఇంటిపేరు (4)
4. ఇది ప్రధానమట (3)
5. కక్ష, కోపం (2)
6. లోభి... (4)
9. సుమారు (3)
10. క్షుద్బాధ (3)
11. నర్మదతోపాటే మరో నది (3)
13. పొలం (2)
14 కావు కావు పక్షి (2)
15. శ్రవం (2)
16. నాన్న నాన్న (2)
18. రేయి (2)
19. పదునైన, సూటిగ (2)
20. మనస్సు, బుద్ధి (2)
21. నలభయ్ రోజుల కాలం (3)
22. సూచన, పరిశీలన (4)
23. గరుడ మాత (3)
25. అత్యధికం (3)
26. నెయ్యి (2)
27. భక్తుడు, సేవకుడు (2)

పదరసం - 520 సమాధానాలు

1వృ	క్ష	2ము	■	3అ	4కా	లం	■	5క	పి
కం	■	6ది	ట్ట	■	మా	■	7వె	న్న	■
■	8సా	మి	■	9మీ	క్షి	10నా	■	11య్య	12అ
13తీ	రం	■	14కా	రా	■	15గి	రి	■	ర
పి	■	16మే	ను	■	17హా	ని	■	18మే	టి
■	19వి	■	20క	21నీ	సం	■	22పూ	లు	■
23అ	న్న	య్య	■	ర	■	24మా	త	■	25అ
■	పా	■	26పా	దం	■	27మ	న	28సా	ర
29నా	లు	30క	■	■	31రొ	య్య	■	పా	■
తి	■	32ల	క్ష్యం	■	ద	■	33కా	టు	క

పదరసం - 521సమాధానాలు

1సు	2క	వి	■	3రా	4శి	■	5సు	6గ్రీ	వ
7మం	ద	■	■	8జూ	బి	9ల్లి	■	ష్మ	■
■	లు	■	10రా	జీ	■	11ట	12లం	■	13జ
14త్రి	■	15ప	ట్నం	■	16మా	■	17బో	ధ	న
18జ	న	త	■	■	19సం	20ప	ద	■	నం
ట	■	21కం	22చ	23ము	■	24గ	రు	డ	■
■	25ధ	■	26వి	ది	డి	■	డు	■	27కం
28కొ	ర	29వి	■	త	■	30మ	■	31సా	కు
త్త	■	32ప	ట్టు	■	33స	గ	టు	■	భ
■	34ప	క్షం	■	35మా	రే	డు	■	36ఒ	ట్టు

ప్రముఖ నిర్మాత దిల్‌రాజు బ్యానర్ నుంచి ఈ యేడాది వచ్చిన మూడో సినిమా 'తమ్ముడు'. సంక్రాంతి సీజన్‌లో బ్యాక్ టు బ్యాక్ 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలను ఆయన విడుదల చేశారు. అందులో భారీ అంచనాలతో వచ్చిన 'గేమ్ ఛేంజర్' పరాజయం పాలు కాగా, 'సంక్రాంతికి వస్తున్నాం' ఊహించని విధంగా విజయం సాధించింది. రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. అయితే ఇప్పటికీ 'గేమ్ ఛేంజర్' పరాజయం 'దిల్' రాజు బ్రదర్స్‌ను వెంటాడుతూనే ఉంది. ఆ సినిమా హీరో రామ్‌చరణ్‌పై నిర్మాతల్లో ఒకరైన శిరీష్ అనుచిత వ్యాఖ్యలు చేసి ఆ పైన క్షమాపణలు చెప్పారు. సరిగ్గా ఈ నేపథ్యంలోనే వారి 'తమ్ముడు' సినిమా జనం ముందుకు వచ్చింది.

చుక్కలు చూపించే తమ్ముడు

హీరో నితిన్‌తో నిర్మాత రాజుది ప్రత్యేక బంధం. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి కూడా రాజులానే పంపిణీదారుడు. నితిన్ రెండో సినిమా 'దిల్'ను నిర్మించే అవకాశం 2003లో రాజుకు ఇచ్చాడు. ఆ సినిమా మంచి విజయం సాధించడంతో అది కాస్త ఆయన ఇంటి పేరుగా మారిపోయింది. చిత్రం ఏమంటే 'దిల్' విడుదలైన 15 సంవత్సరాలకు గానీ మళ్లీ నితిన్‌తో 'దిల్' రాజు సినిమా చేయలేదు. అదే 'శ్రీనివాస కళ్యాణం'. కానీ ఈ సినిమా పరాజయం పాలైంది. మళ్లీ ఏడేళ్ల తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా 'తమ్ముడు'. ఈ సినిమా దర్శకుడు శ్రీరామ్ వేణుకు 'దిల్' రాజుకు కూడా గాఢానుబంధమే ఉంది.

శ్రీరామ్ ఇంతవరకూ 'ఓ మై ఫ్రెండ్, మిడిల్ క్లాస్ అబ్బాయి (ఎంసీఎ), వకీల్ సాబ్, తమ్ముడు' సినిమాలను డైరెక్ట్ చేశాడు. ఈ నాలుగు సినిమాలూ దిల్ రాజు నిర్మించినవే. సో... ఇంత అనుబంధం ఉన్న ఈ ముగ్గురి కలయికలో 'తమ్ముడు' సినిమా వస్తుండే సరికీ అందరికీ ఏదేదో సమ్ థింగ్ స్పెషల్ మూవీ అనే భావన కలిగింది. కానీ థియేటర్‌కువ వెళ్లిన ప్రేక్షకులకు 'తమ్ముడు' చుక్కలు చూపించాడు.

కథగా చెప్పుకోవాలంటే సరళమైందే. ప్రముఖ పారిశ్రామిక వేత్త అజర్వాల్ (సౌరభ్ సచిదేవ) ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు కారణం వందలాది మంది చనిపోతారు. ప్రభుత్వం ఓ నిజనిర్ధారణ కమిటీని వేస్తుంది. ఆ కమిటీ రిపోర్ట్ మీద వేలాది మంది జీవితాలు ఆధారపడి ఉంటాయి. దానిపై సంతకం చేయాల్సిన ఝాన్సీ (లయ) తన కుటుంబ సభ్యులతో కలిసి అంబర గొడుగు అనే అటవీ ప్రాంతానికి జాతరకు వెళుతుంది. తమకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వడానికి అంగీకరించక పోవడంతో అక్కడ ఆమెను అంతం చేయాలని అజర్వాల్ మనుషులు ప్రయత్నిస్తారు. ఆమె విలు విద్యకారుడైన జై (నితిన్)కు అక్కయ్య. ఇష్టం లేని పెళ్లి చేసిన కారణంగా ఆమె తండ్రిని, తమ్ముడిని కాదనుకుని దూరంగా వెళ్లిపోతుంది. కొన్నేళ్ల తర్వాత అక్కను వెతుక్కుంటూ బయలుదేరిన జై ఆమెను, ఆమె కుటుంబాన్ని ఎలా కాపాడాడు? అనేది మిగతా సినిమా.

ఈ చిత్రంలో ప్రతి పాత్రను చాలా చక్కగా డిజైన్ చేశాడు దర్శకుడు శ్రీరామ్ వేణు. ముఖ్యంగా విలన్ పాత్రధారికి యాక్సిడెంట్‌లో వినికిడి లోపం కలగడం, దాన్ని అధిగమించలేక తనకు అనుకూలమైన ఓ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం కొత్తగా ఉంది. విలు విద్యకారుడిగా హీరోను, నికార్సైన ప్రభుత్వ అధికారిణిగా అతని అక్కయ్యను, యువ పారిశ్రామిక వేత్తగా హీరోయిన్‌ను, దట్టమైన అడవిలో జనాలకు ఎఫ్.ఎమ్. ద్వారా సాయం చేసే రత్న పాత్రను, డబ్బుల కోసం ఏమైనా చేసే గుత్తేదారుడు... ఇలా ఏ పాత్రకు ఆ పాత్రకు ప్రత్యేకమైన క్యారెక్టరైజేషన్స్ రాసుకున్నారు. కానీ వీటిని కలుపుకుంటూ కథను నడిపిన తీరే ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టేవిధంగా ఉంది. ఓ చిన్న పాయింట్‌ను తీసుకుని, దట్టమైన అడవి ప్రాంతంలో కథనంతా నడిపి ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇవ్వాలని దర్శకుడు శ్రీరామ్ వేణు అనుకుని ఉండొచ్చు. కానీ అది కాస్త అభాసుపాలైంది. నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంత కష్టపడ్డా ఇది బూడిదలో పోసిన పన్నీరే అయ్యింది. అర్థంపర్థం లేని పోరాట సన్నివేశాలు, అనుచితమైన పాత్రల తీరుతెన్నులు, లాజిక్ కు చిక్కని సన్నివేశాలు... ప్రేక్షకులను చికాకుకు గురిచేస్తాయి.

నటి లయ తన రీ-ఎంట్రీపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉండొచ్చు, ఈ సినిమాతోనే తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన 'కాంతార' ఫేమ్ సప్తమి గౌడ నిరాశకు గురై ఉండొచ్చు. 'తమ్ముడు'తో హిట్ ట్రాక్ ఎక్కుతానని భావించిన నితిన్ డీలా పడి ఉండొచ్చు. భిన్నమైన పాత్రలు చేసిన స్వాపిక విజయ్, సౌరభ్ సచిదేవ, యాక్షన్ పార్ట్‌లో ఇరగదీసిన వర్ష బొల్లమ్మ వీరందరికి ఈ సినిమా చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే... 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత మరో సక్సెస్ సాధించాలనుకున్న దిల్‌రాజు అండ్ బ్రదర్స్ కు ఇది తీవ్ర నిరాశను కలిగించే అంశం. పైగా దిల్‌రాజు ఇప్పుడు కేవలం నిర్మాత కాదు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్. దీనితో పాటు దిల్ రాజు ప్రొడక్షన్స్ అనేది మరొకటి ఉంది. కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు ఇంకో సంస్థనూ ఏర్పాటు చేశారు. ఇలాంటి సమయంలో ఎదురైన ఈ పరాజయం 'దిల్' రాజును ఓ రకంగా కుంగదీసే ఆస్కారం ఉంది. ఆయన జడ్జిమెంట్‌ను అందరూ అనుమానించే పరిస్థితీ ఉంది. నిజానికి 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' చిత్రాలతో పోల్చుకోవడం వల్ల 'సంక్రాంతికి వస్తున్నాం' హిట్ అయిపోయింది కానీ అదీ ఏమంత గొప్ప సినిమా కాదు. వాస్తవాలను గ్రహించి, దిల్‌రాజు ఇకపై తాను తీసే సినిమాల మీద, వాటి కథల ఎంపిక మీద, చిత్రీకరణ మీద దృష్టి పెడితే మంచిది. అప్పుడే ఆయన బ్యానర్ నుండి వచ్చే సినిమాలను జనాలు మళ్ళీ ఆదరించడం మొదలు పెడతారు.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.499/-



వెల : ₹.200/-



వెల : ₹.250/-

వెల : ₹.300/-

వెల : ₹.525/-



వెల : ₹.499/-



వెల: PB ₹.549/-



వెల :₹.450/-



వెల : ₹.399/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 38



Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01